నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

మంచిమాట
గొంతు పెంచడం కాదు
నీ మాట విలువ పెంచుకో. వాన
చినుకులకే తప్ప ఉరుములకు
పంటలు పండవు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 25 సంచిక : 43 శనివారం, నవంబర్ 08, 2025 , పేజీలు - 12 వెల : 2/-

## తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డి, కేటీఆర్
# అండ్ కో అడ్డుకుంటున్నారు
### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, నవంబరు7:** జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విన్నవించారు. పదేళ్లలో జూబ్లీహిల్స్‌కు బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు ఏం చేశాయని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధి పథంలో సాగిందని ఉద్ఘాటించారు. ఎవరి హయాంలో హైదరాబాద్ అభివృద్ధి జరిగిందో జూబ్లీహిల్స్ ఓటర్లు ఆలోచించాలని కోరారు. 2014 నుంచి హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని ఆరోపించారు. ఈ ఎన్నికలో ప్రజలు ఆలోచనతో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. తమ పాలన, బీఆర్ఎస్ పాలన చూసి బేరీజు వేసుకొని ఓటు వేయాలని విన్నవించారు సీఎం రేవంత్‌రెడ్డి.కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి.హైదరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పాలనలో చేసిందేనని ఉద్ఘాటించారు. (శుక్రవారం)గాంధీభవన్ వేదికగా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సచివాలయంలో ఉన్న గుడి, మసీదులను కూలగొడితే మిగతా 2లో...

## వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు
# ఎలా అవుతారు
### - క్రికెటర్లపై సజ్జనార్ ఫైర్



**హైదరాబాద్ :** క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఘాటు వ్యాఖ్యలతో విమర్శించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తాజాగా ఒక పోస్ట్ చేశారు. అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు అని సజ్జనార్ ప్రశ్నించారు.బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారని, యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. బెట్టింగ్‌ల వల్ల వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, బెట్టింగ్ భూతాన్ని ప్రచారం మిగతా 2లో...

## వందేమాతరం గీతానికి 150 ఏళ్లు
# దేశవ్యాప్తంగా ఘన వేడుకలు



**న్యూఢిల్లీ :** స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా దిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన పలు కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పెద్ద సంఖ్యలో ప్రజలు వందేమాతర గీతాలపన చేశారు. అనంతరం మోదీ స్మారక స్టాంపు, నాణేన్ని విడు దల చేశారు. పోర్టల్‌తో ప్రత్యేక వీడియోను ప్రధాని మోదీ రిలీజ్ చేశారు.వందేమాతరం గేయా నికి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇవాళ్టి నుంచి ఈనెల 26 వరకూ దేశవ్యాప్తంగా కవిత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించనున్నారు. వందేమాతరం గేయాన్ని 1875 నవంబరు 7న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం తొలిసారి ఛటర్జీ రాసిన ఆనంద్ మఠ్ నవలలో ప్రచురితమైంది.'వందే మాతరం' దేశ సమైక్యతకు చిహ్నం: రాష్ట్రపతి'వందే మాతరం' 150వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశ జాతీయ గీతం 'వందే మాతరం' దేశ ప్రజల భావోద్వేగ చైతన్యానికి, సమైక్యతకు ప్రతీకగా నిలుస్తూనే ఉందని అన్నారు. 'ఈ పాట స్ఫూర్తికి అనుగుణంగా అందరం మాతృభూమిని 'సుజల' (మంచి నీరు), 'సుఫల' (ఫలప్రదం ), 'సుఖద' ( సంతోషం )గా ఉంచడానికి గట్టి సంకల్పం తీసు కుందాం. వందే మాతరం" అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా 19వ శతాబ్దంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు నేపథ్యంతో బంకించంద్ర ఛటర్జీ ఈ గీతాన్ని ఎలా రచించారో గుర్తు చేసుకున్నారు. అలాగే, 1905 నాటి స్వదేశీ ఉద్యమానికి ఈ పాట స్ఫూర్తి దాయకంగా మారిందని ఆమె తెలిపారు. నాటి నుంచి ఈ పాట మన దేశవాసుల భావోద్వేగ చైతన్యాన్ని, సమైక్యతను ప్రతిబింబంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా అలాగే ఉంటుందని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేసారు.

## మాగంటి గోపీనాథ్ మృతిపై అనుమానాలు
### కేంద్రమంత్రి బండి సంజయ్
వివరాలు 2లో

## బీఆర్ఎస్ నేతల ఇళ్లల్లో సోదాలపై
# మంత్రి రియాక్షన్



**హైదరాబాద్, నవంబర్ 7:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల వేళ బీఆర్ఎస్ నేతల నివాసాల్లో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు కలకలం రేపుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఇళ్లల్లో అధికారులు సోదాలు జరుపుతున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతల నివాసాల్లో జరుగుతున్న సోదాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. శుక్రవారం మాట్లాడుతూ. సోదాలు చేస్తున్న విషయ మే తమకు తెలియదని చెప్పుకొచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పోల్ మిగతా 2లో...

## రోడ్ల తవ్వకాలపై జీహెచ్ఎంసీ సీరియస్ ఇకపై తవ్విన వారే
# తిరిగి వేయాలి




వివరాలు 2లో


## పోలీసుల సహకారంతో ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న కాంగ్రెస్?
### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు
వివరాలు 2లో

# బ్లాక్ మెయిలర్‌కు బుద్ధి చెప్పండి
### మాజీ మంత్రి హరీష్ రావు




**హైదరాబాద్, నవంబర్ 7:** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని రేవంత్ చూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత మిగతా 2లో...

## రైతు వ్యతిరేక చట్టాలపై ఎన్జీ రంగా
# పోరాటం చేశారు
### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




**అమరావతి, నవంబరు7 :** ఆచార్య ఎన్జీ రంగా కేవలం 33 ఏళ్ల వయసులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. రైతులకు శిక్షణా పాఠశాల పెట్టి శిక్షణ అందించారని ఉద్ఘాటించారు. ఓవైపు దేశం కోసం మరో వైపు రైతుల కోసం ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని నొక్కిచెప్పారు. ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యత సాధించిన రంగా.. మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని నొక్కిచెప్పారు. సైమన్ కమిషన్ గో బ్యాక్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆచార్య ఎన్జీ రంగా పాల్గొన్నారని కీర్తించారు సీఎం చంద్రబాబు. మిగతా 2లో...

## 55 మంది సైబర్ నేరగాళ్లు అరెస్ట్
# రూ.107 కోట్లు రికవరీ



**హైదరాబాద్, నవంబర్ 7:** సైబర్ నేరగాళ్ల వలలో అనేక మంది చిక్కుతున్నారు. మాయ మాటలతో అమాయకులను ఈజీగా మోసం చేసి వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో సైబ ర్ నేరగాళ్లు డబ్బులు కాజేస్తు న్నారు. రోజుకో రకంగా కొత్త ఎత్తుగడలతో ప్రజలను మోసం చేస్తూ నగదును దోచుకుం టున్నారు. సోషల్ మీడియా లో పెట్టుబడుల పేరుతో, ఫోన్ కాల్స్, ఫేక్ యాప్‌లు, మెసేజ్ లింక్‌ల ద్వారా ప్రజల బ్యాంక్ వివరాలను సేకరించి డబ్బులు దోచుకుంటున్నారు. రోజు మిగతా 2లో...

## ప్రచారం చేయడానికి జూబ్లీహిల్స్‌కే రావాలా ఏంటి
### నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అర్వింద్
2లో

## జూబ్లీహిల్స్ బై పోల్ మర్రి జనార్దన్ ఇంట్లో సోదాలు
2లో

(మొదటి పేజీ తరువాయి)

## తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డి, కేటీఆర్




కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే అనేక విద్యాసంస్థలను నెలకొల్పిందని నొక్కిచెప్పారు. కాంగ్రెస్ నిర్ణయాలతోనే హైదరాబాద్ అంతర్జా తీయ నగరంగా మారిం దని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ అభివృద్ధి గ్రోత్ ఇంజన్‌గా ఉందని చెప్పుకొచ్చారు. మిగులు బడ్జెట్‌తో మాజీ సీఎం కేసీఆర్‌కి అధికా రం అప్పగిస్తే రూ. 8 .11 లక్షల కోట్ల అప్పును తమకు అప్పగించారని ఫైర్ అయ్యారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలోనే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2024లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కలిసి హైదరాబాద్ అభివృద్ధి చెందడానికి ఏం చేశారని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ సేద తీరడానికి ప్రగతి భవన్ ఉపయోగపడిందని ఎద్దేవా చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

## వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు



చేసిన సెలబ్రిటీలు బాధ్యులు కారా అని ఆవేదన వ్యక్తం చేశారు. వీళ్లైతే సమాజం మేలు కోసం అభిమానులకు నాలుగు మంచి మాటలు చెప్పండి కానీ, తప్పుదోవ పట్టించి వారి ప్రాణాలను తీయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.వీళ్లేం సెలబ్రిటీలుఅభిమానాన్ని కూడా సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శనీయమైన ఆటగాళ్లు ఎలా అవుతారు బెట్టింగ్ మహమ్మారికి వ్యసనపరులై ఎంతో మంది యువకులు తమ చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. వేలాది మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు, వీటన్నింటికీ బాధ్యులు కారా సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతేకానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి వారి ప్రాణాలను తీయకండి.

## బీఆర్ఎస్ నేతల ఇళ్లల్లో సోదాలపై మంత్రి రియాక్షన్




మేనేజ్మెంట్ చేసి గెలుపొందారన్నారు. సెంటిమెంట్ మేనేజ్మెంట్ చేయడంలో బీఆర్ఎస్ నేతలకు అనుభవం ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్సే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు మద్దతు తెలుపుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.కాగా.. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈరోజు ఉదయం 6 గంటల నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. అయితే ఎలాంటి పత్రాలు చూపించకుండా అనధికారికంగా సోదాలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసుల పహారా మధ్య తనిఖీలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తమను టార్గెట్ చేసుకుని సోదాలను నిర్వహిస్తోందని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు.మర్రి జనార్దన్ ఫైర్.అనధికారికంగా ఎలాంటి పత్రాలు చూపించకుండా తన ఇంట్లో సోదాలు చేస్తున్నారని మర్రి జనార్దన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి ఇంట్లోకి వెళ్లనివ్వడం లేదని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగానే బీఆర్ఎస్ నేతలను ఎన్నికల అధికారులు టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులందరినీ తమ ఇంటికి తీసుకువచ్చి జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు డబ్బులు పంచుతున్నారంటూ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలను ఇబ్బందులకు గురి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతల ఇళ్లల్లో కూడా ఎన్నికల అధికారులు సోదాలు నిర్వహించాలని మర్రి జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## 55 మంది సైబర్ నేరగాళ్లు అరెస్ట్




రోజుకు సైబర్ నేరాలు ఎక్కువవడంతో పోలీసులు వాటిపై ఫోకస్ పెట్టారు. అక్టోబర్‌లో సైబర్ నేరాలకు సంబంధించి భారీగా కేసులు నమోదు అయ్యాయి. వివిధ రాష్ట్రాల్లో గాలించి మరీ సైబర్ కేటుగాళ్లను అరెస్ట్ చేశారు.సైబర్ నేరాలకు పాల్పడుతున్న 55 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 107 కోట్లను రికవరీ చేశారు. అక్టోబర్ నెలలో సైబర్ నేరాలకు సంబంధించి 196 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా 55 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి నగదు కోల్పోయిన బాధితులకు వారి సొమ్మును తిరిగి అప్పజెప్పారు. దాదాపు 66 లక్షల రూపాయలను బాధితులకు అందజేశా రు.అరెస్ట్ అయిన 55 నిందితులపై దేశవ్యాప్తంగా 136 కేసులు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు.

## బ్లాక్ మెయిలర్‌కు



కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు.

## రైతు వ్యతిరేక చట్టాలపై ఎన్జీ రంగా



ఆచార్య ఎన్జీ రంగా పార్ల మెంట్‌లో ఉన్నంత కాలం రైతులు సుభిక్షంగా ఉంటారని జవహర్ లాల్ నెహ్రూ వంటి వారు చెప్పారని ఉద్ఘాటించారు. ఆచార్య ఎన్జీ రంగా చేసిన పోరాటాలకు పద్మ విభూషణ్‌తో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయని కీర్తించారు. తాను మొదటిసారి సీఎం కాగానే వ్యవసాయ విశ్వవి ద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టానని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత యూనివర్సిటీ పేరు మార్చారని తెలిపారు. దీంతో ఏపీలో రంగా పేరిట వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.తాను మొదటిసారి అయిన సమయంలో ఎన్జీ రంగా కూడా మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు.

# జూబ్లీహిల్స్ బై పోల్ మర్రి జనార్దన్ ఇంట్లో సోదాలు




హైదరాబాద్, నవంబర్ 7: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో హైదరాబాద్‌లో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఈ క్రమంలో ఎలక్షన్ ఫ్లయింగ్, స్టాటిక్ టీమ్స్ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇంట్లో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ సోదాలు చేపట్టిం ది. (శుక్రవారం) ఉదయం మోతీనగర్‌లోని జనార్దన్ ఇంట్లో తనిఖీలు నిర్వహించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో భారీగా డబ్బును నిలువ ఉంచినట్లు ఫిర్యాదు అందడంతో కేంద్ర బలగాలతో కలిసి ఎన్నికల అధికారులు తనిఖీలు నిర్వహిస్తు న్నారు.అలాగే ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఉంటున్న నివాసంపై కూడా పోలీసులు రైడ్ చేశారు. బీఆర్ఎస్ రెహ మత్‌నగర్ ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ వ్యవహరిస్తున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బీఎస్పీ కాలనీలో ఆయన నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఎలక్షన్ కోడ్ అమలులో లేని ప్రాంత ంలో పోలీసులు ఇంట్లోకి ఎలా వస్తారంటూ ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులకు ఎమ్మెల్సీ రవీందర్ రావుకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్సీ నివాసానికి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకుంటున్నారు.కాగా.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక జరిగే తేదీ దగ్గర పడింది. ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహిస్తు న్నాయి. గల్లీ గల్లీ తిరుగుతూ తమకే ఓటు వేయాలంటూ ప్రధాన పార్టీ నేతలు ఓటర్లను కోరుతున్నారు. ఇదిలా ఉండగా.. ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఎన్నికల అధికారులు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. బైపోల్ సందర్భంగా నియోజ కవర్గంలో ఎలక్షన్ ఫ్లయింగ్, స్టాటిక్ టీమ్స్ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా చెక్ చేస్తున్నారు. వాహన తనిఖీల్లో ఇప్పటికే భారీగా నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నిబంధన ప్రకారం పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఎన్నికల అధికారులు చెబుతున్నారు.

# పోలీసుల సహకారంతో ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న కాంగ్రెస్



హైదరాబాద్: పోలీసుల సహకారంతో ఎలాగైనా ఎన్నికల్లో గెలవాని కాంగ్రెస్ చూస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు విమర్శించారు. తమ పార్టీకి చెందిన ముఖ్య కార్య కర్తలను పిలిచి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో జరిగివి ఉపఎన్నికలు కాదని, సీఎం రేవంత్ రెడ్డి కుట్రలని ఫైర్ అయ్యారు. ఉపఎన్నికలో రిగ్గిం గ్ చేసుకోవడానికి అధికారపార్టీ బహిరంగంగా బరితెగి స్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి బీఎస్పీ కాలనీలోని ఎమ్మెల్సీ రవీందర్ రావు నివాసంలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికా రులు దాడులు నిర్వహించారు. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతి లేకుండానే పోలీసులు పెద్ద ఎత్తున సోదాలకు వచ్చారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి ఖాయ మని జీర్ణించుకోలేని రేవంత్‌రెడ్డి చేస్తున్న కుట్ర ఇద న్నారు. నియోజకవర్గ పరిధిలో లేని ఇండ్లలోనూ సోదాలు చేస్తు న్నారని చెప్పారు.ఇలాంటి దాడులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాల న్నారు. ఈ అరాచకాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎన్నికల పరిధిలో లేని ఇండ్లలోనూ దాడు లు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యం అనిపించు కోదన్నారు. తమ పార్టీ ముఖ్య కార్యకర్తలను పోలీస్ స్టేషన్లకు పిలిపించి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. డబ్బులు పెడదామని పోలీసులు వచ్చారని, తాము రాకుండా ఉంటే పెట్టేవారేనని చెప్పారు. తమ ఇండ్లలో డబ్బులు పెట్టి ఇరికించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారని ధ్వజమెత్తారు. కూకట్‌పల్లిలో కిరాయికి తీసు కుని ఉంటున్నానని చెప్పారు. ఎన్నికలు జరుగుతున్న జూబ్లీహిల్స్ పరిధిలో లేకున్నా సోదాలు చేస్తున్నారని విమర్శించారు. ఎవరూ లేనప్పుడు వచ్చి ఇండ్లలో డబ్బులు పెడితే ఎవరు బాధ్యులన్నారు. తమ ఇంట్లో సోదాలకు ఏ అనుమతితో వచ్చారని పోలీసులను ప్రశ్నిం చినట్లు చెప్పారు. బోరబండ, మధురానగర్ పోలీస్‌స్టేషన్లకు పిలిచి బెదిరిస్తున్నారని ఆరోపిం చారు. జూబ్లీహి ల్స్‌లో జరిగివి ఉపఎన్నికలు కాదని, సీఎం రేవంత్ రెడ్డి కుట్రలని ఫైర్ అ య్యారు. ప్రజాస్వామ్య దేశంలో పోలీసులు ఇలా బెదిరించడం దుర్మార్గ మన్నారు. ఉపఎన్నికలో రిగ్గింగ్ చేసుకోవడానికి అధికారపార్టీ బహిరంగంగా బరితెగిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దౌర్జన్యంపై రాష్ట్ర ఎన్నికల సంఘం వెంటనే స్పందిం చాలని, తక్షణం సంబంధిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పాలనతో రౌడీయిజం, అరాచకాలు పెరిగిపోయాయని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి విమర్శించారు. తన సొంత ఇంటికి వెళ్లనీయకుండా పోలీసులు ఎలా అడ్డుకుంటారని ప్రశ్నించారు. అలవిగాని హామీలిచ్చి అమలు చేయడం చేతకాకనే ఇలాంటి చర్యలకుపాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు కాంగ్రెస్ గుండాయిజం అర్థమైపోయిందని చెప్పారు.

# ప్రచారం చేయడానికి జూబ్లీహిల్స్‌కే రావాలా ఏంటి



హైదరాబాద్: తెలంగాణలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతలు ప్రత్యర్థులపై తీవ్ర విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అర్వింద్ ఈ ఉపఎన్నిక ప్రచారంపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించారు. ఎంపీ అర్వింద్ జూబ్లీహిల్స్‌లో ప్రత్యక్ష ప్రచారానికి రాకపోయినా. తనదైన సోషల్ మీడియా వ్యూహాన్ని అనుసరిస్తున్న తీరు చర్చనీయాంశమైంది. ఎంపీ అర్వింద్ ఏమన్నారంటే. తాను జూబ్లీహిల్స్ నియోజ కవర్గంలో పర్యటించకపోయినా.. తన మాటలు, విమర్శలు సోషల్ మీడియా ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి బలంగా వెళుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. 'జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తేనే చేసినట్లు కాదు.. ఎక్కడి నుంచి చేసినా చేసినట్లే' అని ఆయన అన్నారు. అనవసరంగా ప్రచారానికి రాలేదని తనపై ఫిర్యాదులు చేయవద్దని పార్టీ శ్రేణులకు అర్వింద్ స్వీట్ వార్నింగ్ ఇవ్వడం గమనార్హం. ఈ ఉప ఎన్నికలో బీజేపీ తరఫున లంకల దీపక్ రెడ్డి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.ఇక నిజామాబాద్‌లో పార్టీ బలంగా ఉందని.. ఆ విషయాన్ని అందరూ గమనించాలని సూచించారు. ఎంపీ అర్వింద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ఒక అసమర్థ ముఖ్యమంత్రి అని ఆరోపించిన అర్వింద్.. ఆయన కేసీఆర్‌తో ములాఖత్ అయ్యారని సంచలన ఆరోపణ చేశారు. రెండు పార్టీలు కూడా ఒక్కటే అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో లెక్కలేనన్ని పాపాలు చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి లక్ష కోట్ల రూపాయలు ముంచేసి.. తెలంగాణను అప్పులపాలు చేశారని దుమ్మెత్తిపోశారు.ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు, రియల్ ఎస్టేట్ స్కామ్ వంటి ఎన్నో కీలక కేసుల్లో రేవంత్ సర్కారు ముందుకు వెళ్లలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. నిజామాబాద్ మార్కెట్ యార్డు ఆదాయాన్ని సైతం కేసీఆర్ తన హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకే తరలించారని ఆరోపిం చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి విజయం సాధిస్తే. ఈ కేసులపై దర్యాప్తు వేగవంతం అవుతుందని.. రాష్ట్ర రాజకీయాల్లోసమీకరణాలుఏర్పడతాయనిబీజేపీ శ్రేణులు ఆశిస్తున్నాయి.

# రోడ్ల తవ్వకాలపై జీహెచ్ఎంసీ సీరియస్ ఇకపై తవ్విన వారే తిరిగి వేయాలి




హైదరాబాద్: హైదరాబాద్‌నగరంలో నిత్యం ఏదో ఒక చోట రోడ్లకు సంబంధించిన పనులు సాగుతునే ఉంటాయి. నగరంలో వివిధ అభివృద్ధి పనుల కోసం అనగా.. పైప్ లైన్, డ్రైనేజ్, కేబుల్స్, ఎలక్ట్రిసిటీ వంటి పనుల నిమిత్తం రోడ్లను తవ్వుతుంటారు. అది బాగానే ఉంది. పని పూర్తయ్యాక రోడ్లను తిరిగి వేస్తారా అంటే లేదు. దీంతో నగరంలో చాలా వరకు మెయిన్ రోడ్ల నుంచి కాలనీ రహదారుల వరకు గుంతలు పడి ఉంటాయి. దీని వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతుం టారు. జీహెచ్ఎంసీ యంత్రాంగం మీద విమర్శలు చేస్తారు. ఈక్రమంలో నగరంలో రోడ్ల తవ్వకాల మీద జీహెచ్ఎంసీ దృష్టి సారించింది. రోడ్ల తవ్వకాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది.ఇకపై రోడ్లు తవ్వితే వాటిని తిరిగి వేయాల్సిన బాధ్యత పూర్తిగా ఆయా శాఖల మీదనే ఉందని జీహెచ్ఎంసీ స్పష్టం చేసింది. అలానే రోడ్లు తవ్వి.. వాటిని తిరిగి వేయకపోవడంపై వాటర్ బోర్డుకు.. జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను వాటర్ బోర్డు నుంచి బల్దియా రూ.58 కోట్లునుంచి వసూలు చేసింది.ప్రజలను ఇబ్బందికి గురి చేసేలా రోడ్లను తవ్వి వదిలివేయడంపై బల్దియా ఆగ్రహం వ్యక్తం చేసింది. వీటిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇకపై, నగరంలో ఎక్కడైనా రోడ్లు తవ్వాలంటే తప్పనిసరిగా.. జీహెచ్ఎంసీ నుంచి ఎన్వోసీ తీసుకోవాలని ఆదేశించింది. అంతేకాకుండా, రోడ్లు తవ్వే కాంట్రాక్టర్‌తోనే.. తిరిగి రోడ్డు వేయించాలని సూచించింది. లేదంటే అందుకు అయ్యే ఖర్చును వారి వద్ద నుంచే వసూలు చేస్తామని హెచ్చరించింది. తాజాగా వాటర్ బోర్డు ఇలానే రోడ్ల తవ్వకం అంశంలో నిర్లక్ష్యం వహించడంతో జీహెచ్ఎంసీ.. జలమండలికి చెల్లించే బిల్లుల్లో రూ.58 కోట్ల కోతలు విధించింది. ఈ నిధులతో వాటర్ బోర్డ్ పనుల కోసం రోడ్లు తవ్విన ప్రాంతాల్లో.. బల్దియా తిరిగి రోడ్లను వేయబోతుంది.గ్రేటర్లో 9,013 కి.మీ మేర రోడ్లు విస్తరించి ఉన్నాయి. వీటిల్లో 2,846 కి.మీ మేర బీటీ రహదారులు కాగా మిగతా.. 6,167 కి.మీ మేర అంతర్గత సీసీ రోడ్లు ఉన్నాయి. నగరంలోని రోడ్లపై ఎలాంటి పనులు చేపట్టాలన్నా సంబంధిత శాఖల నుంచి ముందుగానే ఎన్‌వోసీలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆ పనులు పూర్తయిన తర్వాత.. తవ్వని రోడ్లను తిరిగి వేసే బాధ్యత సదరు కాంట్రాక్టర్ మీదనే ఉంటుంది. ఒకవేళ కాంట్రాక్టర్ రోడ్లు వేయకపోతే.. ఆ పనికి సంబంధించిన బిల్లలను అధికారులు ఆపవచ్చు. వారికి ఆ అధికారం ఉంది. అయినా సరే అధికారులు దీన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. దీన్ని అలుసుగా తీసుకుని కాంట్రాక్టర్లు రోడ్లు బాగు చేయకుండానే చేతులు దులుపుకుంటున్నారు. పైగా చాలా వరకు కాంట్రాక్టర్లు .. ఎన్‌వోసీలు తీసుకోకుండానే రాత్రికి రాత్రే రోడ్లు తవ్వి అలానే వదిలేస్తున్నారు.దీనిపై నగరవాసులు జీహెచ్ఎంసీని విమర్శిస్తున్నారు. అందుకే ఇక మీదట అనుమతి లేకుండా రోడ్లు తవ్వే వారు.. ఆపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై నిఘా పెట్టేందుకు బల్దియా రెడీ అవుతోంది. అలాంటి వారికి జరిమానాలు సైతం విధించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది.

# మాగంటి గోపీనాథ్ మృతిపై అనుమానాలు



హైదరాబాద్, నవంబరు7: దివంగత బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. గోపీనాథ్ తల్లిని కొంతమంది మానసిక క్షోభకు గురి చేశారని ధ్వజమెత్తారు. గోపీనాథ్ కన్న కొడుకు కూడా ఆయన ముఖం చూడనీయకుండా చేయడంపై అనేక అను మానాలు ఉన్నాయని షాకింగ్ కామెంట్స్ చేశారు. గోపీనాథ్ మరణం ఒక మిస్టరీ అని స్వయానా ఆయన తల్లే చెబుతోందని పేర్కొన్నారు. అసలు గోపీనాథ్ చనిపోయింది ఎప్పుడు..? ముందే మృతిచెందారని ఆయ న తల్లి చెబుతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై (శుక్రవారం) హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ శ్రేణులకి బండి సంజయ్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, బీజేవైఎం ఉప నాయకుడు పాయల్ శంకర్, గంగిడి మనోహర్ రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వేముల అశోక్, బీజేపీ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్.కుమార్, అధికార ప్రతినిధులు జె.సంగప్ప, సోలంకి శ్రీనివాస్, రితేష్ రాథోడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించారు బండి సంజయ్.గోపీనాథ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి.మాగంటి గోపీనాథ్ ఎవరి కోసమో చనిపోయిన విషయాన్ని తనకు తెలియకుండా ఆపారని ఆయన తల్లి చెబుతున్నారని గుర్తుచేశారు. గోపీనాథ్ మరణంపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వంసమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గోపీనాథ్ కుటుంబ సభ్యులు, ఆస్పత్రి యాజమాన్యం స్టేట్‌మెంట్లను ప్రభుత్వం వెంటనే రికార్డు చేయాలని కోరారు. తన తండ్రిని చూడటానికి రావొద్దంటూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తనను బెదిరించారని గోపీనాథ్ కొడుకు ఆరోపించారని గుర్తుచేశారు. అయినా సీఎం రేవంత్‌రెడ్డి గుండె మాత్రం కరగడం లేదు... ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గోపీనాథ్ మృతిపై అనేక కారణాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. గోపీనాథ్ ఆస్తిపాస్తులపై సీఎం రేవంత్ రెడ్డిమాజీ మంత్రి కేటీఆర్ మధ్య చర్చలు జరిగాయని. ఈ పంపకాల వ్యవహారం వారిద్దరి మధ్య ఉందని షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకే మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై ఉన్న కేసులపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపించడం లేదని విమర్శించారు బండి సంజయ్ కుమార్.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
శనివారం,
నవంబర్ 08, 2025



## కలెక్టరేట్ లో “వందేమాతరం” గేయాలాపన




**చర్చ :- కరీంనగర్ :**స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కరీంనగర్ కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## “వందేమాతరమే” దేశభక్తికి స్ఫూర్తి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

- “వందేమాతరం” ఆలపించిన పోలీసులు



**చర్చ, జగిత్యాల, నవంబర్ 7:**అఖండ భారతావనికి స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన జాతీయ గీతం వందేమాతరమని ఆనాటి ప్రజల్లో రగిలించిన దేశ భక్తి తోనే నేడు భరతావని స్వేచ్ఛ యుత దేశ మైందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. నేటితో వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సామూహిక గేయా ఆలాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ “వందేమాతరం” మన జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన శక్తివంతమైన గేయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ద్వారా ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని కలిగించారని, ప్రతి భారతీయుడు ఈ గీతం చరిత్రను తెలుసుకొని గౌరవంతో గానం చేయాలి అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వందేమాతర గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా

- హెడ్ సిస్టర్ రూబికు మొక్కను అందజేసిన విద్యార్థిని నైనికరజువా



**భద్రాద్రి కొత్తగూడెం:**వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. వందేమాతర గీతాలాపన అనంతరం 6వ తరగతి విద్యార్థిని, ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల హెడ్ సిస్టర్ రూబికు జెడ్ ప్లాంట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ సిస్టర్ రూబి మాట్లాడుతూ “నైనిక రజువా చిన్న వయసులోనే ప్రకృతిహిత దృక్పథంతో మొక్కలు నాటడం, వాటిని ఇతరులకు బహుమతిగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ చైతన్యం ప్రతి విద్యార్థిలో పెరగాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటావు, ఎన్ని పంపిణీ చేశావని నైనికను సిస్టర్ రుబీ అడిగి తెలుసుకున్నారు.

## స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతర నినాదం కీలకపాత్ర

- ప్రిన్సిపాల్ ఎల్. నవీన జ్యోతి



**చర్చ, వైరా:** భారత స్వతంత్ర ఉద్యమంలో వందేమాతరం నినాదం కీలకపాత్ర పోషించిందని, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేయడంలో, ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నవీన జ్యోతి ఉద్ఘాటించారు. వందేమాతరం



గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వందేమాతర గేయాన్ని టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని, విద్యార్థులు ఆలపించారు. ఈ సందర్భంగా కళాశాల చరిత్ర అధ్యాపకురాలు రజియా సుల్తానా, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమంలో ప్రజలందరిని ఐక్యం చేయడంలో వందేమాతరం నినాదం చాలా ప్రేరణగా నిలిచిందని తెలిపారు. బ్రిటిష్ వారు భారతీయులు ఐక్యతను దెబ్బతీయటానికి కుట్రపూర్తిగా బెంగాల్ విభజన చేస్తున్న సందర్భంలో హిందూ, ముస్లింలు అందరూ కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వందేమాతరం నినాదంతో దేశవ్యాప్త ఉద్యమం చేశారని గుర్తుచేశారు. 1950లో భారత రాజ్యాంగ సభ వందేమాతరాన్ని జనగణమన గీతంతోపాటు, సమాన గుర్తింపు ఇచ్చిందని తెలిపారు. భారతదేశ పౌరులందరూ వందేమాతర గీతాన్ని గౌరవించాలని కోరారు. ఈ గేయం స్ఫూర్తిని విద్యార్థిని విద్యార్థులు అందరూ పాటించాలని అన్నారు. వందేమాతరం నినాదం యొక్క ప్రాధాన్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.

## విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న రేవంత్ సర్కార్

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు




**చర్చ, సత్తుపల్లి :**రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో సాలి శివకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాఘవరావు పాల్గొని మాట్లాడుతూ వేలకోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలకు బకాయిలు పడటం జరిగిందని, గత టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వలేదని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానని విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందని విమర్శించారు. దీనివలన విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాలల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాలేజీ యాజమాన్యాలు అధ్యాపకులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని, దానివల్ల అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థులు టీసీ కోసం కళాశాలలకు ఇవ్వమని వెళ్ళినప్పుడు కళాశాల యాజమాన్యాలు ఫీజులు కట్టాలని అడుగుతున్నాయని, విద్యార్థులు దిక్కులేని పరిస్థితుల్లో ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్వయాన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధులు విడుదల చేస్తానని వాగ్దానం చేశారని, కానీ ఆయన మాట తప్పారన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేయటం జరుగుతుందని అన్నారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు మంజూరు చేసి విద్యావ్యవస్థను కాపాడాలన్నారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యాల తరఫున పోరాడుతుందన్నారు. విద్యార్థుల జీవితాలను ఆగం చేయొద్దని ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్, జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రహమతుల్లా, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు చీకటి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులు వైన్స్ షాపులు బంద్



**హైదరాబాద్, నవంబర్ 07(చర్చ):**జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం ఆసన్నమవు తోంది. ఈనెల 11వ తేదీన జూబ్లీహిల్స్ బైపోల్స్ జరగ నున్నాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఆ నియోజకవ ర్గం మొత్తం మద్యం దుకా ణాలు బంద్ కానున్నాయి. బైపోల్స్ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆంక్షలు విధించారు. నవంబర్ 9వ తేదీ నుంచి నవంబర్ 12వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు జూబ్లీహిల్స్ నియోజ కవర్గం పరిధిలో ఉన్న అన్ని మద్యం దుకాణాలు మూత పడనున్నాయిజూబ్లీ హిల్స్ పరిధిలో ఎన్నికలు11వ తేదీన జరగనుండగా.. 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు మళ్ళీ మద్యం దుకాణాలు ఓపెన్ కానున్నాయి. ఇక ఈనెల 14వ తేదీన జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి జరగనుంది. ఇక ఆ రోజు కూడా నియోజకవర్గం మొత్తం మద్యం దుకాణా లను బంద్ చేయనున్నారు.మరోవైపు.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక చాలా ఖరీదుగా మారిందని వార్తలు వెలువ డుతున్నాయి. ప్రధానంగా
ఇందులో విజయం సాధించాలని అధికార కాంగ్రెస్ పార్టీ ఉవ్విళ్లూరు తుండగా.. సిట్టింగ్ సీటును ఎలాగైనా దక్కించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పావులు కదుపుతోంది.
ఇక హైదరాబాద్‌లో పట్టు ఉందని నిరూపించుకునేం దుకు తాము గెలిచితీరాల నే పట్టుదలతో బీజేపీ కూడా అస్త్రశస్త్రాలు సిద్ధం చేస్తోంది.

## ఆర్టీసీ బస్సుకు తప్పిన మరో ఘోర రోడ్డు ప్రమాదం



**హైదరాబాద్, నవంబర్ 07(చర్చ):**వరస రోడ్డు ప్రమాదాలు ఆందోళనకు గురిచేస్తున్నా యి ఇప్పటికే చేవెళ్ల బస్సు, టిప్పర్, ప్రమాదం మిగిల్చిన విషాదం మరవక ముందే మరికొందరు డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో శుక్రవారం ఉదయం మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ - బెంగుళూరు జాతీయ రహదారి పై ఆరాంఘర్ కూడలి వద్ద ఆర్టీసీ బస్సును అదుపు తప్పి డిసిఎం వ్యాన్ ఢీకొట్టింది. ఒక్కసారిగా జరిగిన ప్రమాదంతో బస్సులోని ప్రయాణీకులు హాహాకా రాలు చేశారు. స్థానికుల కథనం ప్రకారం...షాద్ నగర్ డిపోకు చెందిన టిఎస్07యుఎం-0713 నంబరు గల బస్సు శుక్రవారం ఉదయం ప్రయాణీకులతో ఆరాంఘర్ కు వచ్చింది. ఆరాంఘర్ ఆగిన బస్సు ను ట్రాఫిక్ సిగ్నల్ వద్ద గ్రీన్ పడడంతో డ్రైవర్ ముందుకు నడిపాడు. అదే సమయంలో వెనుక వైపు నుంచి వేగంగా దూసుకువచ్చిన కెఎ29సి- 2138 నంబరు గల డిసిఎం లారీ అదుపు తప్పి బస్సును ఢీకొట్టింది. బస్సు వేగంగా లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఒక్కసారిగా జరిగిన సంఘటనలో ప్రయాణీ కులు హాహాకారాలు చేశారు. అది గమనించిన స్థానికులు ప్రయాణీకులను రక్షితంగా కిందకు దింపారు. గాయపడిన ప్రయాణికు లను ఆస్పత్రికి తరలించారు. ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భరత జాతి బానిసత్వపు విముక్తి

- జనజాగృతి గీతం వందేమాతరం..
- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా..



**చర్చ,రామగుండం( నవంబర్ 07):**భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకించంద్ర చటర్జీ రచించిన ఈ అద్భుతమైన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారంన వందేమాతర గీతాలాపన కార్యక్రమం రామగుండము పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు .ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ ..భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. మన గర్వం, గౌరవం, ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ మనందరికీ ఐక్యం చేస్తున్న జాతీయ గేయాన్ని గౌరవించేందుకు.. దేశభక్తి, కృతజ్ఞతకు సమష్టి ప్రతీకగా ఈ కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐ లు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్,సంధ్య, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు, ఎసఐ లు, ఆర్ ఐ లు శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పౌర సరఫరాల శాఖ అధికారి




**కొమురం భీం జిల్లా,(చర్చ):**ఓ రైస్ మిల్ యజమాని వద్ద జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి 75 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.గురువారం రాత్రి పౌర సరఫరాల శాఖ మేనేజర్ నర్సింగరావు రూ.75వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం.. దహేగాంకు చెందిన సందీప్ వాసవి మోడ్రన్ రైస్ మిల్లుకు ప్రభుత్వం ఇచ్చిన వడ్లను మిల్లులో పీడీఎఫ్ బియ్యం గా మార్చి గోదామ్ కి తరలించేందుకు నాణ్యత లోపం ఎన్వోసీ ఇవ్వాలని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నర్సింగరావును రైస్ మిల్లు యజమాని కోరాడు. అయితే రూ.25వేలు చొప్పున మూడు లారీలకు రూ75వేలు మొత్తం లంచం డిమాండ్ చేశాడు.
దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. గురువారం రెబ్బెన మంచిర్యాల రోడ్డుపై లంచం తీసుకుంటుండగా వెంబడించి నర్సింగరావుతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ మణికంఠలను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.
అదుపులోకి తీసుకొని విచారించగా.. 16 లారీలకు లంచం తీసుకున్నట్టు తెలిపారు.
అధికారులు ఎవ్వరైనా లంచం కోసం సామాన్య జనాన్ని వేధింపులకు గురి చేస్తే 91543-88963 అదిలాబాద్ ఏసీబీ డిఎస్పి ఈ నెంబర్ ఆశ్రయించాలని ఆయన కోరారు.

## “వందేమాతరం” సామూహిక గీతాలాపన

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







**ములుగు జిల్లా :**కలెక్టర్ ఆఫీస్ లో మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ “వందే మాతరం” జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి ఉదయం 10.00 గంటలకు “వందే మాతరం” గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు,
భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, కలెక్టరేట్ ఆవరణం లోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల

- నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం

నైపుణ్యంతో మరింత బలం

- శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యసాధన భయం, అలసటను అధికమించండి
- శాతవాహన యూనివర్సిటీలో రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ







చర్చ :- కరీంనగర్ :నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవుతుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబరిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు.

ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ..క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగశాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. అవకాశం, సమానత్వం సృజనాత్మకతతో ఎదగాలని ఆకాంక్షించారు.విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో , విద్యా ప్రమాణాలునెలకొల్పాలని తెలిపారు.శాతవాహన విశ్వవిద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారువిద్యారంగం బోర్డు, చాక్ పీస్ లకే మాత్రమే పరిమితం కావద్దు అని అన్నారు

ప్రస్తుతం విద్యా రంగం సాంకేతికతతో ముందుకు సాగుతుంది అని అన్నారు. డిజిటల్ లెర్నింగ్ భౌగోళిక అవరోధాలను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు.

ప్రతీ విద్యార్థి నైపుణ్యం, నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచుకోవాలి అని వివరించారు. తెలంగాణ మట్టి పరిమళాన్ని మరువవద్దని పిలుపునిచ్చారు. అందరూ సమానంగా జీవించే సమాజమే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. ప్రతిభ ఎక్కడైనా వికసిస్తుందని,భయాన్ని, అలసటను అధికమించి ముందుకు సాగాలని అన్నారు. కృషి తో ప్రతీ విద్యార్థి అభివృద్ధి సాధ్యమే అని అన్నారు. విద్యార్థి దశ నుండే సేవా మార్గాన్నిఅనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ జె.బి. రావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్ ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి





చర్చ:- కరీంనగర :జూబ్లీ హిల్స్ ఓటర్లకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపుఈనెల 11వ తేదీన జరుగునున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజకవర్గ ఓటర్లకు పిలుపు నిచ్చారు. శుక్రవారం జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలోగల 61,62వ డివిజన్లలో ఆయన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతోపాటు పార్టీ ముస్లిం నేతలు, మానకొండూర్ మండల నాయకులతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతే కాకుండా మసీదుల వద్ద శుక్రవారం నమాజు వెళ్లి వచ్చిన ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో ప్రతులతోపాటు పార్టీ అభ్యర్థి తాలూకూ ఎన్నికల కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ కు ఓటేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.అందుకే గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, అందులో భాగంగా ముస్లిం సామాజికవర్గానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్ కు మంత్రిపదవి కట్టబెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అనాదిగా ముస్లింల పక్షాన ఉంటున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ ఈ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, బి.మహేందర్, సహదేవ్, చిరంజీవి, కనకం కుమార్, రమేశ్, అంకూస్,తాళ్లపల్లి నరేష్ గౌడ్, కోంర్ర సురేష్, ఇర్ఫాన్, మీస సత్యనారాయణ, బోళ్ల మురలీధర్, గుజ్జ రవీందర్,వేగోళం శ్రీనివాస్ గౌడ్, దుడ్డెల కుమారస్వామి, తాళ్ల కుమార్, సంగు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

- రోడ్లకు మరమ్మతులు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్





చర్చ, అశ్వారావుపేట: నియోజకవర్గాన్ని రోల్ మోడల్గా తీర్చిదిద్దుతాం అని చెప్పేవారే తప్ప... నిజంగా ఆచరణలోకి తెచ్చేవారే లేరని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు పిలుపుమేరకు శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు 5 మండలాల బీఆర్ఎస్ నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు నరకానికి మార్గాలుగా మారా యని, ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా కనీసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు, అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధులు ఎక్కడికి వెళ్తున్నాయో అర్థం కావడం లేదని అన్నారు. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం నిలబడేవారు లేరని ఆరోపించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో వేసిన రోడ్లు తప్ప కొత్తగా ఒక్క రోడ్డు కూడా వేయలేదని, కనీసం గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేసే దిక్కు లేదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ కేంద్రంలో రూ.23 కోట్లతో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసి పనులను మొదలు పెడితే రెండేళ్లు దాటినా ఆ పనులను పూర్తి చేయకపోవడంతో ప్రజలు, వ్యాపారస్తులు, పట్టణానికి వచ్చే అనేకమంది నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వాహనాలు వెళ్లే క్రమంలో ఆ వాహనాల వల్ల రాళ్లు ఎగిరి వచ్చి దుకాణాలకు ఉన్న అద్దాలపై పడి అద్దాలు పగులుతున్నాయని అన్నారు. తనను గెలిపించకపోయినా నియోజకవర్గ ప్రజలు పడుతున్న ఇబ్బందులు, బాధలు చూసి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరానని, గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసి ఇంకెవరినో గెలిపించాలని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే హంగామా చేయడం విచిత్రంగా ఉందన్నారు. మణుగూరులో పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి హేయమైన చర్య అని, ఏదైనా ఉంటే కోర్టు ద్వారా చూసుకోవాలి కానీ ఇలాంటి రౌడీ రాజకీయాలు చేయడం ఏమిటని మండపడ్డారు. రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి రావాల్సిన నిధులు వచ్చే వరకు, నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను పూడ్చే వరకు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై మొదలైన పనులను పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, 5 మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ సభ



చర్చ, అశ్వారావుపేట: వ ం డ ల ం లో ని తిరుమలకుంట గ్రామంలో కోర్సా పోతప్ప, కోర్సా వెంకప్ప స్థూపం వద్ద కుంజా అర్జున్ అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మడివి వెంకమ్మ, మడివి నాగమణి, వేట్లా శ్రీదేవిలు అమరవీరుల జెండా ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ యంఎల్ మాస్లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైనదని, జీవితం అత్యున్నతమైనదని, తమ ప్రాణం, జీవితం కంటే ఎందరో కమ్యూనిస్టు విప్లవకారులు సోషలిస్టు ఆశయాన్ని మహోన్నతంగా భావించారన్నారు. వారి కృషి, త్యాగం ఫలించి దేశంలో సోషలిస్టు సమాజ స్వప్నం ఫలించాలని కలగన్నారన్నారు. వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగింపుగా సాగిన శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాలలో ఎంతో మంది ఉన్నతమైన త్యాగాలు చేసి ప్రజలకు భూమి, హక్కులు సాధించి పెట్టారని గుర్తుచేశారు. ప్రజలలో సామాజిక విప్లవ చైతన్యం రగిలించారని, సమరశీలతను సమాజానికి అందించారని అన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్, డీవి కృష్ణ, విక్రమ్, సత్యనారాయణ సింగ్, కానూ సన్యాల్, రాలయ చంద్రశేఖర్, రామనర్సయ్య, పైలావాసు దేవరావు, మాదాల నారాయణస్వామి, ధర్మన్న, దొరన్న, మాధవన్న, ఎల్లన్న, కాచనపల్లి అమరవీరులు, ముస్మి అమరవీరులు మురళి, పగడాల వెంకన్న, బాటన్న, లింగన్న, మేముపల్లి కిరణ్, పిట్ల ఎల్లన్న, కుమారస్వామి, కట్టా నర్సింహారెడ్డి, యానాల మల్లారెడ్డి, ఏనుగు అప్పయ్య ఇలా ఎందరెందరో ఈ విప్లవోద్యమంలో తమ జీవితాలను ధారపోశారన్నారు. అశ్వారావుపేట ప్రాంతంలో కోర్సా పోతప్ప, కోర్సా వెంకప్ప, పెనుబల్లి బజార్, చింతాల ముత్తయ్య తదితరులు అమరులు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, గ్రామ నాయకులు మడకం రామకృష్ణ,

జెడ్డి అజితా, సున్నం మున్నేష్, కురం రాజులు, పాయం పోతురాజు, సున్నం రామారావు, చిద్దుల చిన్నా, కాటూరి పెద్ద వెంకటేష్, మడకం వీరభద్రం, పొట్టా మోహన్,

మడివి వెంకమ్మ, మడివి నాగమణి, వేట్లా శ్రీదేవి, కుర్సం పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం

- సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్








చర్చ,రామగుండం :స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతర గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ఆధ్వర్యంలో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వందేమాతర గీతం మన ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. సాధించలేని సంకల్పం ఏదీ లేదని ఆయన అన్నారు. వందేమాతరం అనేది సరస్వతి దేవికి చేసే ప్రార్థనగా కొనియాడారు. భవిష్యత్తుకు ధైర్యాన్ని కూడా ఇస్తుందని అన్నారు. 'వందేమాతరం' ఈ పదాలు ఒక మంత్రం, ఒక శక్తి, ఒక కల ఒక సంకల్పం అన్నారు. ఈ పదాలు భారతమాత పట్ల ,దేశభక్తి పట్ల భారతీయులకు ధైర్యాన్ని నింపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనిట్ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతర గీతాలాపన





చర్చ, అశ్వారావుపేట: వందేమాతర గీతం రచించి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిందని వక్తలు కొనియాడారు. వందేమాతరం పుట్టి 150 సంవత్సరాలు గడచిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా వందేమాతర గీతలాపన చేయాలని సూచించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో విద్యార్థులతో సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. 1875లో బకించంద్ర చటర్జీ రచించిన ఆనందమఠం అనే నాటకంలో ఆలపించిన వందేమాతర గేయం స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో నూతనోత్సాహం నింపడంతో ఈ గేయాన్నే జాతీయ గీతంగా పరిగణించారని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. స్వాతంత్రోద్యమంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ వందేమాతర గీతాన్ని స్థానిక వికేడీవి జూనియర్, డిగ్రీ కళాశాల, గౌతమి పబ్లిక్ స్కూల్, మున్సిపల్ కార్యాలయాల వద్ద అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక బీజేపీ నాయకులు కలిసి సామూహికంగా గీతాలాపన చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆయుర్వేద వైద్యుడు ఆత్మహత్య





చర్చ, అశ్వారావుపేట: నలుగురికి వైద్యం చేసే వైద్యుడు తన ఆసుపత్రి లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన అశ్వారావుపేటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కలకత్తాకు చెందిన సర్కార్ న్యూటన్ కుమార్ (43) అనే ఆయుర్వేద వైద్యుడు 10 సంవత్సరాల క్రితం అశ్వారావుపేటకు వచ్చి ఆయుర్వేదం, మొలల సమస్యలకు వైద్యం చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం న్యూటన్ కుమార్ తన క్లినిక్లో టవల్తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ మద్యానికి బానిసయ్యాడని, వారంరోజులుగా ఆహారం కూడా తీసుకోకుండా తీవ్ర మనోవేదనతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా ఇద్దరు పిల్లలను, తనని అనాథలను చేసి వెళ్ళిపోయావా అంటూ భార్య విలపించిన తీరు అక్కడ ఉన్నవారికి కంటతడి పెట్టించింది. సమాచారం తెలుసుకున్న అదనపు సబ్ ఇన్స్పెక్టర్ అఖిల సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి బంధువుల వద్ద వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఫర్నీచర్ ప్రొడక్షన్ శిక్షణకు 19 మంది ఎంపిక

- రాజమండ్రిలోనూ ఫర్నిచర్ శిక్షణ అవకాశం: జిల్లా కలెక్టర్




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా కలెక్టరేట్లో ఎన్ఎస్టీఐ, ఎఫ్ఎఫ్ఎస్సి, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఒరియంటేషన్, డ్రాయింగ్, ఆప్టిట్యూడ్, ప్రాక్టికల్, ఇంట ర్వ్యూ పరీక్షలలో 19 మంది అభ్యర్థులు మల్టీపర్పస్ అసిస్టెంట్ ఫర్ ఫర్నిచర్ ప్రొడక్షన్, ఇన్స్టాలేషన్ శిక్షణకు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థుల కోసం ఒక్కొక్కరికి రూ.5 వేలు రిజిస్ట్రేషన్ ఫీజును జిల్లా యంత్రాంగం భరిస్తుందని, శిక్షణ కాలమంతా ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. హైదరాబాద్తోపాటు రాజమండ్రిలోనూ శిక్షణ అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇందుకోసం శనివారం ఎంపిక ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. రాజమండ్రిలో ఫర్నిచర్ అసిస్టెంట్ రెసిడెన్షియల్ శిక్షణ కోసం 11 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని జిల్లా యువత తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. సీట్ల భర్తీ కోసం శనివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్లో రూమ్ నెంబర్ ఎస్%-%20 నందు ఓరియంటేషన్, ఎంపిక పరీక్ష నిర్వహించనున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# బెట్టింగ్ భూతానికి మరో యువకుడు బలి



చర్చ, సత్తుపల్లి:క్రికెట్ బెట్టింగ్ భూతంతో ఇటీవల కాలంలో అప్పులపాలై ఎంతో మంది యువకులు ఒత్తిడి తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడుతున్న సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని మసీదు రోడ్డులో నివాసం ఉండే షేక్ దస్తగిరి కుమారుడు షేక్ గౌసుద్దీన్ (34) క్రికెట్ బెట్టింగుల కోసం అప్పులు చేశాడు. ఆటో నడిపించే గౌసుద్దీన్ వచ్చే అరకొర ఆదాయంతో అప్పులు తీర్చలేక ఒత్తిడికి గురై గురువారం సత్తుపల్లి మండలం సత్తెంపేటలోని తన నివాసంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. అప్పుడే సత్తుపల్లి నుంచి వచ్చిన గౌసుద్దీన్ తల్లిదండ్రులు... కొడుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గమనించి కొన ఊపిరితో ఫ్యాన్‌కు వేలాడుతుండగా కిందికి దించి ఆటోలో ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి మృతుడి తండ్రి షేక్ దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య షేక్ రేష్మా, ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. గౌసుద్దీన్ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి

- డయల్ 100కు ఫోన్ రాగానే తక్షణమే స్పందించాలి: ఎస్పీ రోహిత్ రాజు
- లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:పెట్రోలింగ్, బ్లూ కోర్ట్స్ వాహనాలతో సంచరిస్తూ పోలీస్ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శుక్రవారం ఎస్పీ రోహిత్ రాజు లక్ష్మీదేవిపల్లి మండల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తిపరమైన, వ్యక్తిగత సమస్యలు ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎస్పీ వెంట కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమణారెడ్డి, చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

# కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌లో 'వందేమాతరం' 150వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ







కరీంనగర్ :భారత జాతీయ గేయం అయిన "వందేమాతరం" గీతాన్ని మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించి నేటితో (నవంబర్ 7, 2025 నాటికి) 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కమీషనరేట్ కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొని, వందేమాతర గేయాన్ని ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ గారు మాట్లాడుతూ, వందే మాతర గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తినిచ్చిందని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే గొప్ప శక్తి ఈ గీతంలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్య్ర కమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ ఐ కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గేయాన్ని ఆలపించారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం

- దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గ్యాంగును అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్







చర్చ , పాల్వంచ :గురువారం నాడు అర్ధరాత్రి 2గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దవ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది.కత్తులు,మాస్కులు మరియు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఈ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో భాద్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తూ,వారి రక్షణ కొరకు పాటుపడే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీఐ సతీష్,ఎస్సై సుమన్ మరియు కానిస్టేబుళ్ళు హుస్సేన్,అబ్బురాములు పాల్గొన్నారు

# సింగరేణి ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారం కొరకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ను మరియు డైరెక్టర్ పా ను కలిసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి అగ్రనాయకులు

చర్చ, సింగరేణి కొత్తగూడెం :శుక్రవారం రోజున సింగరేణి భవన్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ను మరియు డైరెక్టర్ (పా) గారిని గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు కలిసి సింగరేణిలో నెలకొని ఉన్న పలు సమస్యల పరిష్కారం కొరకు చర్చించడం జరిగింది. అందులోభాగంగా చైర్మన్ గారిని మరియు డైరెక్టర్(పా)ను కలిసి పలు సమస్యలు తెలపడం జరిగింది సానుకూలంగా స్పందిస్తూ మెడికల్ బోర్డును ఈ నెల ఆఖరిలోపు పెట్టుటకు ఒప్పుకున్నారు, అదేవిధంగా
ఇన్వాల్యుడేషన్ అయిన ఉద్యోగుల వారసులు మెడికల్ ఫిట్ అయి పోస్టింగ్ కొరకు ఎదురుచూస్తున్న 473 మంది నవ యువకులకు ఈనెల 16 తారీకున కొత్తగూడెం యందు పోస్టింగ్ ఆర్డర్స్ అందచేస్తారు. మరియు,చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సమావేశం తేదీ 10.11.25 సోమవారం రోజున మరియు జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ (%జీజజ%) సమావేశం తేదీ: 11.11.25 మంగళవారం రోజున జరుపుటకు అంగీకరించారు.
మరియు అన్ని కార్మికుల పెండింగ్ సమస్యలు స్ట్రక్చరల్ కమిటీ



సమావేశంలో చర్చించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి లిఅధ్యక్ష, కార్యదర్శులు శ్రీ వాసిరెడ్డి



సీతారామయ్య, కొరిమి రాజకుమార్, మున్కె సమ్మయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు,తాతిదారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో వందేమాతర గీతాలాపన







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట ఆఫీస్ కాంప్లెక్స్ నందు శుక్రవారం జాతీయ గీతాలాపన చేశారు. భారత జాతీయ గీతం "వందేమాతరం" రచయిత బంకించంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది. దీనిలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదన కలెక్టర్ విద్యా చందన, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు,



కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.

### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్, జిల్లా పోలీస్ కార్యాలయంతోపాటు అన్ని పోలీస్ స్టేషన్లలో వందేమాతర గేయాన్ని అధికారులు, సిబ్బంది ఆలపించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలలో భాగంగా సామూహికంగా ఆలపించడం జరిగింది.

# నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ పై విచారణ

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

నల్గొండ జిల్లా చర్చ ప్రతినిధి : నల్గొండ ప్రభుత్వ వైద కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అయినప్పటికీ ఈ విషయంపై జిల్లా యంత్రాంగం విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమ చర్చల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకమైన వాతావరణంలోనే మెలిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ , నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి లతో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ , హెచ్ ఓ డి లు,అధ్యాపక బృందం, విద్యార్థి సంఘాల నాయకులు, మెంటర్లు, విద్యార్థులతో ఆమె విడివిడిగా చర్చించారు. మీడియాలో వచ్చిన వార్తల దృష్ట్యా నిజంగా వైద్య కళాశాలలో జరిగిన సంఘటనలను వివరించాలని ఆమె విద్యార్థులను అడిగారు. తమను ఎవరు ర్యాగింగ్ చేయ లేదని, స్నేహపూర్వక వాతావరణంలోనే తాము ఉన్నామని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటున్నదని, ఎవరైతే ర్యాగింగ్ కు పాల్పడతారో వారు చట్టరీత్యా తప్పు చేసిన వారవుతారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని





తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా ప్రతి వైద్య కళాశాలకు మెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఎక్కడైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎలాంటి రికమండేషన్లు పనిచేయవని, విలువైన జీవితాన్ని విద్యార్థులు కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏవైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు .తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తారని, ఒక డాక్టర్ గా రాణించేందుకు ఎంతో కష్టపడి నీట్ రాయడంతో పాటు, 5 సంవత్సరాలు ఎంబిబిఎస్ విద్యను అభ్యసించాల్సి ఉంటుందని, సమాజంలో ఒక మంచి డాక్టర్ గా సేవలందించే విషయంపై వైద్య విద్యార్థులు దృష్టి సారించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను బాధపెట్టకుండా వారి గురించి ఆలోచించాలని ఆమె వారికి హితబోధ చేశారు. ర్యాగింగ్ వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణకు గురి కావడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితమే నాశనం అయిపోతుందని తెలిపారు. నల్గొండ వైద్య కళాశాలపై వచ్చిన ర్యాగింగ్ అంశం తీవ్రంగా పరిగణించి సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. ఇకపై వైద్య కళాశాలలో ఆకస్మికంగా విద్యార్థుల గదులను తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదే సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ లేదా నల్గొండ ఆర్డిఓ కు తెలియజేయాలని సూచిస్తూ వారి ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారుస్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపక బృందం ఉన్నారు.

# విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం


- పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కె. గణేష్

చర్చ, కొత్తగూడెం :విద్యా వ్యవస్థలో సమూల మార్పుల కోసం అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కె. గణేష్ అన్నారు. విద్యార్థి అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర కార్యవర్గ పిలుపులో మేరకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యా సంస్థల్లో శుక్రవారం విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. జిల్లా నాయకులు అరుణ్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి జె గణేష్ పాల్గొని మాట్లాడుతూ శాస్త్రీయ విద్యాసాధన, సమ సమాజ స్థాపన కోసం నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాల ప్రేరణతో ఉస్మానియా అరుణతార, జార్జిరెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ కొదమసింహం జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి, స్నేహలత మధుసూదన్, వీరన్న లాంటి ఎందరో విద్యార్థి వీరులు పోరాడాన్నారు. సమాజ మార్పు కోసం, దోపిడి, పీడన లేని వ్యవస్థ కోసం, ప్రతి ఒక్కరికి సమాన, ఉచిత, నాణ్యమైన విద్య అందాలని విద్యారంగ మౌలిక సమస్యలపై ఉద్యమిస్తున్న కాలంలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో, శత్రుదాడుల్లో విద్యార్థి వీరులు ఎంతోమంది అమరులయ్యారని అన్నారు. ఆశయ సాధన కోసం మనం ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. నేటికీ సమాజంలో దోపిడీ, పీడనా, వివక్షత లు కొనసాగుతునే ఉన్నాయని పేర్కొ న్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న మేధావులను, ప్రజలను,





విప్లవ కారులను, తీవ్ర నిర్భందాలకు గురిచేస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను పెంచి పోషించి విద్యను వ్యాపారీకరణ చేసి పేదవానికి విద్యను అందరిని ద్రాక్షగా మార్చారని విమర్శించారు. అందరికీ ఉచిత, సమాన, నాణ్యమైన విద్య కొరకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అసమానతలు లేని సమాజ నిర్మాణం కొరకు శాస్త్రీయ విద్య సాధన ధ్యేయంగా, సమ సమాజ లక్ష్యంతో ముం దుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవళిక, పల్లవి, చరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తంగా మిషన్ భగీరథ పైపులైన్ల పనులు

- తవ్విన రోడ్లను అలాగే వదిలేసిన వైనం..
- చిన్నపిల్లలకు పొంచి ఉన్న ప్రమాదం
- కూలీలను అడ్డుకున్న రామవరం ప్రజలు...







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైపులైన్ల పనులు అస్తవ్యస్తంగా సాగుతుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ల ఏర్పాటు కోసం గుంతలు తవ్వి, వాటిని తాత్కాలికంగా పూడ్చి వదిలేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. చిన్న చిన్న గల్లీల్లోనూ గుంతలు తవ్వి, తీసిన మట్టితోనే తిరిగి పూడ్చడంతో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ముఖ్యంగా సిమెంటు రోడ్లను అడ్డగోలుగా తవ్వి తిరిగి ఆ సిమెంటు రోడ్ల కటింగ్‌లను గుట్టలుగా పెట్టడంతో వాహనదారులు గల్లీలు, ఇరుకు సందుల్లో వాహనాలు నడపలేకపోతున్నారు. కొన్ని చోట్ల నెలల తరబడి గుంతలను పూడ్చకపోవడంతో వాటిల్లో చెత్త, మురుగు, వ్యర్థాలు పేరుకుపోతున్న పరిస్థితి నెలకొంది. పిల్లలు రోడ్లపై ఆడుకుంటూ ఆ గుంతల్లో పడితే గాయాలపాలయ్యే అవకాశం ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు. సిసి రోడ్ల వెంబడి ఉన్న కాల్వల వెంబడి, రోడ్ల అంచుల్లో భగీరథ పైపులైన్ల కోసం రోడ్లు తవ్వడం వల్ల రోడ్లు మరింత చిన్నగా అయిపోయాయి. ఇదిలా ఉండగా, ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడం కారణంగానే కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.

## కూలీలను అడ్డుకున్న ప్రజలు

రామవరంలోని శివాలయం వీధిలో మిషన్ భగీరథ పైపులైన్ల పనులు చేయడానికి వచ్చిన కూలీలను స్థానికులు శుక్రవారం అడ్డుకున్నారు. వ్యర్థాలను తొలగించే వరకు పనులు చేయవద్దని హెచ్చరించారు. నెలల తరబడి భగీరథ పనులు చేపట్టకుండా రోడ్లను కట్‌చేసి వదిలేయడం వల్ల చిన్న పిల్లలు ఆడుకోలేకపోతున్నారని, ఒకవేళ అడుకునేంధుకు బయటకు వచ్చినా రోడ్లపై ఉన్న సిమెంటు రోడ్ల ముక్కల వల్ల కిందపడి గాయపడుతున్నారని ఆరోపించరాఉ. పక్కనే కాలువలు ఉండటంతో పిల్లలకు ఏదైనా జరగకూడనిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అయితే కూలీలు "అది మా పని కాదు" అని చెప్పడంతో స్థానికులు కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. దీనిపై కాంట్రాక్టర్ "పనులు పూర్తయిన తర్వాత రోడ్డుపై ఉన్న వ్యర్థాలను తొలగిస్తాం" అని తెలిపారు. అయితే ప్రజలు వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన "వందేమాతరం

- స్వాతంత్ర సమరయోధుల రణ నినాదం వందేమాతరం
- నాటి నుంచి నేటి వరకు ప్రజల్లో దేశభక్తిని కలిగించే గేయం వందేమాతరం...
- నేటి నుంచి నవంబరు 26 వరకు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...






చర్చ :- కరీంనగర్ :స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తికానున్నాయని , ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందే మాతరం 150 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని తెచ్చిందన్నారు. వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు. 150వ వార్షిక వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు . అందులో భాగంగా నేటి నుండి నవంబర్ 26 వరకు జిల్లా లోని అన్ని మండల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి బిజెపి శ్రేణులు తగిన విధంగా కార్యాచరణ చేపట్టి ప్రోగ్రాం ను సక్సెస్ చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా చేపడుతున్న వందేమాతర కార్యక్రమాలలో బిజెపి సైతం పాలుపంచుకుంటుందని , అదే విధంగా బిజెపి ఆధ్వర్యంలో ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# రోడ్డు ప్రమాదాల దృష్ట్యా

- 'గూడెం'లో ఆర్టీఏ తనిఖీలు
- జిల్లా జాతీయ రహదారులపై స్పీడ్‌గన్‌ల ఊసేది








చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రోడ్ రవాణా శాఖ అధికారులు శుక్రవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. కొత్తగూడెం పట్టణంలోని వారపు సంత వద్ద ప్రత్యేకంగా సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు, డ్రైవింగ్ లైసెన్సులు మొదలైన వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. కొత్తగూడెం పరిసరాల్లో సింగరేణి గనులు ఉండటం, జాతీయ రహదారి మీదుగా పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు వంటి ప్రాంతాలకు భారీ వాహనాలు రోజూ రాకపోకలు సాగిస్తుంటాయి. ఇప్పటికే బొగ్గు టిప్పర్ల కారణంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకున్న విషయం విధితమే. రోడ్లపై డ్రైవర్ల నిర్లక్ష్యం, అతివేగం ప్రమాదాలు పెరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఇటీవల రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద యాష్ ట్యాంకర్ బోల్తాపడిన ఘటనలో ప్రాణనష్టం తప్పినప్పటికీ, ప్రమాదాలు తరచూ సంభవిస్తున్నాయన్నారు.

## జాతీయ రహదారిపై స్పీడ్ గన్‌ల ఊసేదీ

జాతీయ రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్‌గన్‌లు ఏర్పాటు చేస్తారు. ఫలితంగా వాహనాలు వేగాన్ని తగ్గించి ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. విజయవాడ భద్రాచలం వరకు జాతీయ రహదారి విస్తరించి ఉన్నప్పటికీ ఎక్కడ కూడా స్పీడ్‌గన్‌లు కన్పించవు. దీంతో వాహనాలు అతివేగంగా వెళ్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు ఇసుక లారీలు, సింగరేణి, కేటీపీఎస్, బీడీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, సారపాక ఐటీసీ పరిశ్రమలకు భారీ వాహనాల రాకపోకలు కొనసాగుతున్నప్పటికీ కొత్తగూడెం ఆర్టీఏ అధికారులు ఇప్పటికీ స్పీడ్‌గన్ వ్యవస్థలు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారనే విమర్శలున్నాయి. ఈ విషయమై రవాణా శాఖాధికారులను వివరణ కోరగా, స్పీడ్ గన్‌ల ఏర్పాటుపై ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.

# రోజూ ఈ పండ్లను తినండి.. మీ శరీరంలో కావల్సినంత ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది




ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వివిధ రకాల పండ్లను తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తుంటారు. కానీ చాలా మంది రోజూ పండ్లను తినరు. కేవలం జ్వరం వచ్చినప్పుడు లేదా ఇతర అనారోగ్యాల బారిన పడినప్పుడు మాత్రమే చాలా మంది పండ్లను తింటుం టారు. అయితే ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ పండ్లను తినాల్సి ఉంటుంది. అయితే ఏ పండ్లను తినాలి, వాటి వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయి..? అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారంటే.. సీజన్ల వారిగా లభించే పండ్లను తప్పనిసరిగా తినాలి. అంతేకాకుండా రోగ నిరోధక శక్తిని పెంచే పండ్లను రోజూ తినాలి. వీటి వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయని అంటున్నారు.

నారింజ, యాపిల్ పండ్లు..నారింజ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. అయితే మనం రోజూ తినదగిన పండ్లలో నారింజ పండ్లు కూడా ఒకటి. ఈ పండ్లను ప్రతి సీజన్‌లోనూ, ప్రతి రోజూ తప్పనిసరిగా తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. రోజూ ఒక నారింజ పండును తింటే శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా విటమిన్ సితోపాటు అనేక యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చు. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఎంతో దోహదం చేస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేసి రోగ నిరోధక శక్తిని పెరిగేలా చేస్తాయి. దీని వల్ల మనకు ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే రోజూ తినాల్సిన పండ్లలో యాపిల్ కూడా ఒకటి. యాపిల్ పండ్లను సూపర్ ఫ్రూట్‌గా చెబుతారు. ఈ పండ్లలో ఫైబర్, విటమిన్ సి, అనేక బి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి.దానిమ్మ, కివి పండ్లు..దానిమ్మ పండ్లను కూడా రోజూ తింటుండాలి.

# సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- టీబీ, డ్రగ్స్ రహిత కరీంనగర్ గా తీర్చిదిద్దడానికి మిషన్ మోడ్ లో పనిచేయాలి..
- కరీంనగర్లో కవులు, కళాకారులు, విద్యావేత్తలకు కొదవలేదు..
- సామాజిక రుగ్మతలపై నివారణకు
- సమర శంఖం పూరించాలి..
- మేధావులు విద్యావంతులు సమాజానికి జ్ఞానాన్ని పంచాలి..
- ఇంటికే పరిమితం కావద్దు..
- మనదేశంలోనే అత్యధికంగా యువత ఉన్నారు..
- భవిష్యత్తు భావితరానిదే..
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో గవర్నర్ ముఖాముఖి
- జిల్లా సమగ్ర స్వరూపంతో పాటు జిల్లా విశేషాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..
- గవర్నర్ ను ఆకట్టుకున్న
- పవర్ ప్రజెంటేషన్..
- కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపిన గవర్నర్..











కరీంనగర్ జిల్లా :కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. కరీంనగర్ ను టీబి, మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా పర్యటన పర్యటనలో భాగంగా గవర్నర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన రెండవ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో లతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ జిల్లా సమగ్ర స్వరూపంతో పాటు జిల్లా విశేషాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు.జిల్లాలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, జిల్లాలో నీటిపారుదల, వైద్య ఆరోగ్య, విద్య , జల్ జీవన్, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం, సమగ్ర శిక్ష అభియాన్, భవిత కేంద్రాలు గ్రామ సడక్ యోజన, టిబి ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ , గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, గృహ నిర్మాణం మహాలక్ష్మి పథకం అమలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆది కర్మయోగి అభియాన్, తదితర పథకాలపై లెక్కలతో సహా వివరి ంచారు. జిల్లాలో 777 అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం సభ నిర్వహిస్తూ మహిళలు పిల్లల పోషణ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. మహిళా సమస్యల పరిష్కారానికి శుక్రవారం సభ ఒక వేదికగా నిలుస్తోందని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేందుకు అధికారులకు ప్రభుత్వ సిబ్బందికి సైన్ లాంగ్వేజి లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. దీంతో గవర్నర్ మంత్రముగ్ధులై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతినీ గవర్నర్ అభినందించారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ, టి బి వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలనీ, టిబి రాకుండా జాగ్రత్త పడాలనీ, టిబి వ్యాధి నివారణ కోసము చాల రకాల మందులు వచ్చాయన్నారు. కవులు, రచయితలు, ప్రజా ప్రతినిధులు అం దరిని టీబీ నియంత్రణలో భాగస్వామ్యం చేయాలన్నారు. సబ్ కా వికాస్– సబ్ కా ప్రయాస్, టి బి నిర్మూలనలో అందరు కష్ట పడితేనే అందరు ఆరోగ్యంగా ఉంటారనీ, జిల్లాను రోల్ మాడల్ గా తీర్చిదిద్దాలని , అందరికి టిబి లక్షణాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దీంతో త్వరగా టిబిని నిర్మూలించవచ్చాన్నారు. టి బి ముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. టిబి నిర్మూలనలో జిల్లాను ఆదర్శంగా నిలపాలని తెలిపారు.జిల్లాలో కవులు, కళాకారులు , రచయితలు వివిధ రంగాలలోని ప్రముఖులను టీబి ముక్త్ భారత్ లో భాగస్వాములను చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి టీబిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.కరీంనగర్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా అధికారులు ప్రజలు కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారుఈ రెండు అంశాలపై తో పాటు, మహిళా సాధికారతకు కృషి కృషి చేయాలన్నారు.

## మేధావులు విద్యావంతులు జ్ఞానాన్ని సమాజానికి పంచాలి..

జిల్లాలో ఉన్న మేధావులు విద్యావంతులు ఇంటికి పరిమితం కాకుండా జ్ఞానాన్ని సమాజానికి పంచాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. ప్రపంచంలోనే అత్యధికంగా మనదేశంలోనే యువత ఉందని రాబోయే రోజుల్లో భవిష్యత్తు భావితరానిదేనని స్పష్టం చేశారు. దీంతోపాటు సమాజంలో నాటుకున్న సామాజిక రుగ్మతలను రూపుమాపాలని పిలుపునిచ్చారు. ఇందులో ప్రధానంగా వరకట్న సమస్యలు, బాల కార్మిక వ్యవస్థ, శ్రమ దోపిడిని పూర్తిగా నిరోధించాలన్నారు. సామాజిక రుగ్మతలు రూపుమాపితినే భారత్ కు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. దృఢమైన భారత్ ను నిర్మించడానికి అందరూ కలిసికట్టుగా నడుంబించాలని పిలుపునిచ్చారు.

## సమాజ అభివృద్ధికి అందరు పాటుపడాలి..

సమాజ అభివృద్ధికి అందరు పాటుపడాలని కేవలం అధికారుల తోనే కాకుండా ప్రజలందరి సమిష్టి కృషితో సమాజం అభివృద్ధి చెందుతుందని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. కరీంనగర్లో కవులు, కళాకారులకు విద్యావేత్తలకు కొదవ లేదన్నారు. వారి సేవలను జిల్లా అధికారులు ఉపయోగించుకోవాలన్నారు. సమాజంలో సమస్యల పరిష్కారానికి సమర శంఖం పూరించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐ. టి లే కాకుండా మనవీయా కోణంతో పని చేయాలి అని అన్నారు. వందేమాతరం గీతం జాతిని ఉగ్రూతలు ఊగించిందని తెలిపారు. నేటితో వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తవడం దేశం గర్వించదగ్గ విషయం అన్నారు. బకిం చంద్ర చటోపాధ్యాయ రాసిన ఈ వందేమాతరం గీతం ప్రజలకు ఎప్పుడు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో తాను విస్తృతంగా పర్యటిస్తు న్నానని తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన రాష్ట్రంగా వెలుగొందుతుందని తెలిపారు. తెలంగాణ ఘనమైన వారసత్వ సంపదతో సంస్కృతికి సంప్రదాయాలతో వెలసిల్లుతున్నదని పేర్కొన్నారు. భారత్ ను అజయ శక్తిగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ప్రముఖ వ్యక్తులు పరిచయం చేసుకున్నారు. ప్రముఖులు వారు చేస్తున్న సామాజిక సేవలు వివిధ కార్యక్రమాలను గవర్నర్ కు వివరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణలో కరీంనగర్ జిల్లాకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని ఆ గుర్తింపును జిల్లా కలెక్టర్ యంత్రాంగం మరింత ముందుకు తీసుకుపోవడం అభినందనీయమని గవర్నర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# అక్టోబర్‌లో శ్రీవారి హుండీ ఆదాయం



**తిరుమల, నవంబర్ 7:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిదర్శనం కోసం భారీగా భక్తులు తరలివస్తుంటారు. సెలవులు, వీకెండ్‌లలో అయితే ఆ సంఖ్య మరింత పెరుగుతుంది. గోవిందుడి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంటారు. గంటల పాటు నిరీక్షణ అనంతరం శ్రీనివాసుడిని కనులారా వీక్షించి భక్తులు పునీతులవుతారు. అలాగే స్వామికి వెండి, బంగారు, నగదు రూపాల్లో కానుకలు సమర్పిస్తుంటారు. తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఇదిలా ఉండగా.. అక్టోబర్ మాసంలో శ్రీవారిని ఎంత మంది భక్తులు దర్శించుకున్నారనే వివరాలను టీటీడీ ప్రకటించింది. అలాగే లడ్డూల విక్రయం, హుండీ ఆదాయం వివరాలను కూడా టీటీడీ ఈవో అనిల్ కుమార్ సంఘాల్ వెల్లడించారు.తిరుమల శ్రీవారిని అక్టోబర్ నెలలో 22.77 లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఈవో తెలిపారు. అలాగే శ్రీవారికి హుండీ ద్వారా రూ.119.35 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. అక్టోబర్ మాసంలో 1.23 కోట్ల లడ్డూల విక్రయం జరిగిందని.. 34.20 లక్షల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారని తెలిపారు. దాదాపు 8.31 లక్షల మంది భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్లు టీటీడీ ఈవో తెలిపారు.గత పాలక మండలిలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని ఆయన అన్నారు. ఆళ్వార్ ట్యాంక్ నుంచి గోగర్భం వరకు టాయిలెట్లు ఇతర ఖర్చుల కోసం రూ.25 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అమరావతిలో శ్రీవారి ఆలయం పనులు పునః ప్రారంభించినట్లు చెప్పారు. టీటీడీ పరిధిలో ఉన్న అన్ని ఆలయాల్లో అన్నప్రసాద వితరణ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కు వచ్చే విరాళంలో ఆలయ నిర్మాణాల కోసం రూ.750 కోట్లు కేటాయించామని తెలిపారు. ఈనెల (నవంబర్) 17 నుంచి 25 వరకు తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలు సజావుగా సాగేలా అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీవారి భక్తులకు 10వ రోజున వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని అన్నారు. టికెట్లు ఎలా ఇవ్వాలి అనే అంశం గురించి పరిశీలిస్తున్నామన్నారు. వైకుంఠ ద్వారా దర్శనం టోకెన్లు ఎప్పుడు అందిస్తామనే విషయాన్ని మీడియా ద్వారా వెల్లడిస్తామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పేర్కొన్నారు.

## పరకామణి కేసులో దోషులు జైలుకెళ్లక తప్పదు



**విజయవాడ, నవంబరు7 :** పరకామణి కేసు పై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పరకామణి విషయంలో దోషులు జైలుకెళ్లక తప్పదని హెచ్చరించారు. దొంగను దాతగా చేశారని. దొంగతనాన్ని కానుకగా మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కరుణాకర్ రెడ్డి అండ్ కో నీతిమంతుల్లాగా మాట్లాడుతున్నారని విమర్శించారు. శుక్రవారం విజయవాడ వేదికగా మీడియాతో మాట్లాడారు భానుప్రకాష్ రెడ్డి.పరకామణి విషయంలో దొంగలను తీసుకెళ్లి లోకాయుక్తాలో కరుణాకర్ రెడ్డి ఎలా రాజీ చేస్తారని ప్రశ్నించారు. శ్రీనివాసుడు ఉగ్ర నరసింహుడు అయ్యారని.. తన ఖజానాను దోచుకున్న కరుణాకర్ రెడ్డి అండ్ కోని శ్రీవారు ఖచ్చితంగా శిక్షిస్తారని వార్నింగ్ ఇచ్చారు భానుప్రకాష్ రెడ్డి.కరుణాకర్ రెడ్డి అండ్ కో పరకామణి కేసు విషయంలో సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దమ్ముంటే కరుణాకర్ రెడ్డి అండ్ కో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఆరోజు పరకామణి విషయంలో తీర్మానాలు చేస్తూ సంతకాలు చేసింది కరుణాకర్ రెడ్డి కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పరకామణి చాలా సున్నితమైన అంశమని.. భక్తులు కరుణాకర్ రెడ్డి చెప్పే అబద్ధాలని నమ్మొద్దని సూచించారు. వడ్డీకాసుల వాడు... వడ్డీతో సహా... కరుణాకర్ రెడ్డి అండ్ కోకు చెల్లించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని భానుప్రకాష్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రజల్ని మోసం చేయడం.. జగన్‌కు లెక్కేకాదు



**ప్రకాశం:** వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని 2026 లోపు పూర్తి చేస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి 1996లో సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారని గుర్తు చేశారు. 30 ఏళ్ళుగా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కొనసాగటంపై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రతి 15 రోజులకోసారి చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణంపై రివ్యూ చేస్తున్నారని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు పగలు, రాత్రి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు.వెలిగొండ నిర్మాణం పూర్తి కాకుండానే గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్ ప్రాజెక్టును ప్రారంభించారని మంత్రి రామానాయుడు ఆరోపించారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన జగన్‌కు ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చెయ్యడం లెక్కకాదని ఆరోపించారు. జగన్ చర్యలు హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. జగన్ మానసిక పరిస్థితి విచిత్రంగా ఉందని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో నిర్వాసితులకు ఒక్కరూ పాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. హంద్రీనివా రాయలసీమకి జీవనాడి అని స్పష్టం చేశారు. 2025లోనే హంద్రీనివా ప్రాజెక్టు పూర్తి చేశామని మంత్రి రామానాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీఐఐసీ బోర్డు డైరెక్టర్లను నియమించిన ఏపీ సర్కార్




**అమరావతి, నవంబర్ 7:**ఏపీలో పెట్టుబడుల కోసం విశాఖ వేదికగా భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ ఇండిస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఐఐసీ)లో బోర్డు డైరెక్టర్లను నియమించింది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి 15 మంది సభ్యులను బోర్డు డైరెక్టర్లుగా నియమించినట్లు ఉత్తర్వుల్లో ఎన్.యువరాజ్ పేర్కొన్నారు. ఈ 15 మంది రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారని తెలిపారు. ఈ మేరకు సంబంధిత కార్యాచరణ చేపట్టాలని ఏపీఐఐసీ ఎండీకి ఆదేశాలు జారీ చేశారు.

# ఆలూరులో వైసీపీకి షాక్ బీజేపీలో భారీగా చేరికలు



**విజయవాడ, నవంబర్ 7:** ఏపీలో వైసీపీ అధికారం కోల్పోయాక ఆ పార్టీకి ఎన్నో ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. 11 సీట్లు మాత్రమే ఇచ్చి వైసీపీకి ప్రజలు పెద్ద షాకే ఇచ్చారు. ఇక వైసీపీ నేతలు కూడా జగన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. సాధారణ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి తర్వాత నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే జగన్‌కు అత్యంత సన్నిహితులు, ముఖ్య నేతలతో పాటు ఎంపీలు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, కిందస్థాయి నేతలు అనేక మంది వైసీపీకి గుడ్‌బై చెప్పేసి వివిధ పార్టీలలో చేరిపోయారు. వైసీపీని వీడే వారి సంఖ్య ఇంకా పెరుగుతూనే ఉంది. తాజాగా ఆలూరులో పలువురు నేతలు వైసీపీకి పెద్ద షాక్ ఇచ్చారు. ఆలూరు నియోజకవర్గంలో జడ్పీటీసీ, పలువురు సర్పంచ్‌లు.. వైసీపీకి రాజీనామా చేసి బీజేపీ పార్టీ కండువా కప్పుకున్నారు. (శుక్రవారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్.. వారందరికీ కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆలూరు నియోజకవర్గం నుంచి కమలమ్మ నేతృత్వంలో జడ్పీటీసీ సభ్యులు శేఖర్, పలువురు సర్పంచ్‌లు, వైసీపీ సీనియర్ నేతలు బీజేపీలో చేరారు. విజయవాడకు చెందిన బీసీ సంఘాల నాయకులు లాకా వెంగళరావు యాదవ్, నాగుల్ మీరా, యలమందలరావు బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. ఆలూరు నియోజకవర్గం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ, సభ్యులు, పలువురు సర్పంచ్‌లు, వైసీపీ సీనియర్ నాయకులు బీజేపీలో చేరడం శుభపరిణా మమన్నారు. భారత్ మాతాకి జై అనే నినాదంతో పని చేసే పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. ఏపీలో అమలవుతున్న అన్ని పథకాలకు ప్రధాని మోడీ సహకారం ఉందన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని వెల్లడించారు. మనమంతా మన దేశం కోసం, మన రాష్ట్రం కోసం , మన ప్రజల కోసం పని చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పేర్కొన్నారు.

# శ్రీచరణికి ప్రభుత్వ నజరానా పై క్రీడాశాఖ మంత్రి స్పందన




**అమరావతి, నవంబర్ 7:** వరల్డ్ కప్ గెలిచిన మహిళా క్రికెట్ జట్టు సభ్యురాలు శ్రీచరణికిరాష్ట్ర ప్రభుత్వం ఘనంగా వరాలు ఇవ్వండపై రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ క్రీడా ప్రతిభకు గుర్తింపుగా శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు పురస్కారం, కడప జిల్లా స్వగ్రామంలో ఇంటి స్థలం కేటాయించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. శ్రీచరణికి గ్రూప్-1 ఉద్యోగం ప్రకటిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయమని అన్నారు. క్రీడాకారుల ప్రతిభను గౌరవించే సీఎంకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.క్రీడా రంగం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమైనవి అని అన్నారు. యువ క్రీడాకారులకు ప్రోత్సాహకంగా తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని తెలిపారు. శ్రీచరణి విజయంతో ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో కొత్త చరిత్ర మొదలైందన్నారు. క్రీడాకారుల కలలను సాకారం చేస్తున్న సీఎం, మంత్రి లోకేష్ దూరదృష్టి ప్రశంసనీయమైందని కొనియాడారు. శ్రీచరణి విజయంతో ఆంధ్రప్రదేశ్ పేరు అంతర్జాతీయ వేదికపై మార్మోగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.కాగా.. ఈరోజు ఉదయం ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. సీఎం క్యాంపు ఆఫీసుకు వచ్చిన ఇరువురిని మంత్రి లోకేష్ స్వాగతించారు. ఆపై ముఖ్యమంత్రిని కలిసిన శ్రీచరణి.. వరల్డ్ కప్ విజయంపై మాట్లాడారు. అంతకు ముందు గన్నవరం ఎయిర్‌పోర్టులో శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఘన స్వాగతం పలికారు.

# నవంబర్ 14 లోగా వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలన్న కోర్టు



**అమరావతి, నవంబర్ 7:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల లండన్ పర్యటనకు వెళ్లి వచ్చిన సంగతి తెలిసిందే. అక్రమాస్తుల కేసులో బెయిల్ మీద ఉన్న వైఎస్ జగన్.. లండన్ పర్యటన కోసం నాంపల్లి సీబీఐ కోర్టు నుంచి అనుమతి తీసుకుని ఈ పర్యటనకు వెళ్లి వచ్చారు. లండన్‌లో ఉన్న పెద్ద కుమార్తెను చూడటం కోసం వైఎస్ జగన్ లండన్ పర్యటనకు వెళ్లగా.. సీబీఐ కోర్టు కొన్ని షరతులతో అనుమతి ఇచ్చింది. ఇందులో భాగంగానే లండన్ పర్యటన పూర్తి చేసుకుని వచ్చిన వెంటనే కోర్టు ఎదుట హాజరు కావాలంటూ సీబీఐ కోర్టు వైఎస్ జగన్‌కు సూచించింది. నవంబర్ 14వ తేదీలోపు తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ సీబీఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలనే ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని అందులో కోరారు.వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ కోర్టు విధించిన గడువు పూర్తి కావస్తున్న నేపథ్యంలో.. వైఎస్ జగన్ కోర్టులో ఈ మెమో దాఖలు చేశారు. వ్యక్తిగత హాజరును మినహాయించాలని మెమోలో కోరారు. ఈ కేసులో తన తరుపున న్యాయవాది హాజరయ్యేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే తాను కోర్టు ముందు హాజరు కావాలంటే రాష్ట్ర యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్న జగన్.. ఇది యంత్రాంగానికి భారమని అభిప్రాయపడ్డారు.ఈ విషయాలను పరిశీలించాలని మెమోలో కోరారు. ఒకవేళ తప్పనిసరిగా కోర్టులో హాజరుకావాలంటే తాను వచ్చేందుకు సిద్ధమేనని తెలిపారు. కోర్టు అనుమతితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యేందుకు తనకు ఇబ్బంది లేదని మెమోలో వైఎస్ జగన్ పేర్కొన్నారు. వ్యక్తిగత హాజరు మినహాయింపు కోరుతూ వైఎస్ జగన్ దాఖలు చేసిన మెమో సీబీఐ కోర్టు పరిశీలనలో ఉంది. కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందనేదీ తెలియాల్సి ఉంది.తండ్రేమో లండన్.. కొడుకేమో క్రికెట్ చూడ్డానికి.. జగన్ సెటైర్లుమరోవైపు వైఎస్ జగన్ లండన్ పర్యటన కోసం కోర్టు కొన్ని షరతులు విధించింది. పర్యటన వివరాలు తెలియజేయటంతో పాటుగా , ఫోన్ నంబరు, ఈ-మెయిల్ వివరాలు సమర్పించాలని ఆదేశించింది. అయితే జగన్ లండన్ పర్యటన సమయంలో సొంత ఫోన్ నంబర్ ఇవ్వలేదంటూ సీబీఐ ఇటీవల పిటిషన్ వేసింది. జగన్ ఇచ్చిన ఫోన్ నంబర్ పనిచేయలేదని.. మూడుసార్లు ఫోన్ చేసినా పనిచేయలేదని పిటిషన్ వేసింది. ఉద్దేశపూర్వకంగా పని చేయని ఫోన్ నంబర్ ఇచ్చి.. బెయిల్ నిబంధనలు ఉల్లంఘించిన వైఎస్ జగన్‌కు, మరోసారి విదేశీ పర్యటనలకు అనుమతి ఇవ్వొద్దంటూ సీబీఐ పిటిషన్ వేసింది.అయితే వైఎస్ జగన్ అసలు ఫోన్ వాడరని ఈ పిటిషన్ విచారణ సందర్భంగా ఆయన తరుపు న్యాయవాదులు వాదించారు. జగన్ తన సిబ్బంది ఫోన్ నంబర్లు ఇస్తారని.. గతంలోనూ ఇలాగే ఇచ్చారని కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలను విన్న సీబీఐ కోర్టు.. సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేస్తూ ఇటీవల నిర్ణయం తీసుకుంది.

# జగన్‌కు ఇచ్చి పడేసిన మంత్రి పార్థసారథి



**అమరావతి, నవంబర్ 7:** వైఎస్ జగన్‌పై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ప్రభుత్వ హయాంలో క్రెడిట్ చోరీ తప్ప ఆయన చేసిందేమీ లేదంటూ ఎద్దేవా చేశారు. ఆయన పాలనంతా దోపిడీ, విధ్వంసమే ధ్యేయంగా సాగిందన్నారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి పార్థసారథి.. జగన్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు.మొంథా తుపాను వేగం కంటే చంద్రబాబు ప్రభుత్వం వేగంగా స్పందించి.. క్షేత్ర స్థాయిలో యంత్రాంగాన్ని నడిపించిందన్నారు మంత్రి. కానీ, ఇవేవీ కనిపించని జగన్.. అబద్ధాలు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. గత ఐదేళ్లలో జగన్ చేసిందంతా క్రెడిట్ చోరీనే అని విమర్శించారు. ప్రభుత్వంలోకి రావడమే ఆలస్యం.. విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డాడని. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు మంత్రి పార్థసారథి. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడానికి జగన్ చేసిన మోసాలు, విధ్వంసమే కారణమన్నారు.జగన్ ప్రభుత్వం హయాంలో అమ్మఒడి ద్వారా ప్రతి పిల్లవాడిని చదివిస్తానని చెప్పి.. ఇంటికి ఒకరికే ఇచ్చి మోసం చేశారన్నారు. కానీ, టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నట్లు మంత్రి చెప్పారు. 67 లక్షల మంది విద్యార్థులకు ఇంటర్ వరకు రూ. 10,090 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారాయన. జగన్ ప్రభుత్వంలో చిక్కి, కోడిగుడ్ల పంపిణీలో రూ. 200 కోట్ల అవినీతి జరిగిందని, దీనిపై వారు సిగ్గుపడాలన్నారు. రైతు భరోసా రూ. 14 వేలు ఇస్తామని చెప్పిన జగన్.. కేవలం రూ. 7,500 మాత్రమే ఇచ్చారని విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు రెండు విడతలుగా రైతులకు ఇస్తున్నామని చెప్పారు మంత్రి పార్థసారథి.ఇక పెట్టుబడులు రాబట్టే విషయంలోనూ కూటమి సర్కార్ అద్భుతంగా పని చేస్తోందన్నారు మంత్రి. ఇప్పటికే రూ. 7.68 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని చెప్పారు. 2027-28 నాటికి 7.20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. జగన్ హాయంలో పెట్టుబడులు రాలేదన్న మంత్రి పార్థసారథి.. 'మీ క్రెడిట్ మాకు వద్దు.. మీరే జాగ్రత్తగా ఉంచుకోండి. కానీ, అబద్ధాలు మానండి' అంటూ హితవు చెప్పారు.

# ఉనికి కోల్పోతానన్న భయంతోనే అసత్యాలు



**ప్రకాశం, నవంబర్ 7:** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌కు రైతుల మీద ప్రత్యేకమైన ప్రేమ పుట్టుకొచ్చిందంటూ ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఏ ఒక్క రైతును కూడా పరామర్శించ లేదని గుర్తుచేశారు. మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు పని చేశారని తెలిపారు. తుఫాను సమయంలో ప్రభుత్వం బాగా పని చేసిందని ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారనన్నారు.ఉనికి కోల్పోతానన్న భయంతో జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ప్రతిపక్ష నేత అర్హత కూడా జగన్ సంపాదించుకోలేక పోయారంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం పని చేయకపోతే జగన్ అసెంబ్లీకి వచ్చి చర్చించాలని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఏం చేశారో... కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో అసెంబ్లీలో చర్చిస్తే ప్రజలకు తెలుస్తుందని మంత్రి చెప్పుకొచ్చారు.జగన్ పార్టీలో గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను ప్రజలు కూడా మర్చిపోయారని అన్నారు. కొత్త జిల్లాలు, కొత్త రెవిన్యూ డివిజన్‌లు ఏర్పాటుపై మంత్రి వర్గ ఉప సంఘం పని చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిల్లాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకుంటారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**ఢిల్లీ:** వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రహదారులపైకి కుక్కలు, పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని పేర్కొంది. డ్రైవ్ అమలుపై 8 వారాల్లో స్టేటస్ రిపోర్టు అందజేయాలని ఆదేశించింది. స్కూల్స్, బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆస్పత్రుల్లోకి.. కుక్కలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. వీధి కుక్కల నిర్వహణపై అమికస్ క్యూరీ నివేదికను అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. నివేదిక అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ దాఖలు చేయకుంటే చర్యలు తప్పవని సుప్రీంకోర్టు హెచ్చరించింది.గత విచారణలో ప్రభుత్వ భవనాల పరిసరాల్లో కుక్కలకు ఆహారం పెట్టే వ్యవహారాన్ని నియంత్రించేందుకు మార్గదర్శకాలు జారీ చేస్తామని కోర్టు సూచించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం వీధి కుక్కల కేసులో జస్టిస్ విక్రం నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియా ఆదేశాలు వెలువరించారు. ఈ విచారణలో పశువుల సంక్షేమ ఇంప్లీడ్ చేయడంతో పాటు, కుక్కల దాడులకు గురైన బాధితుల దరఖాస్తులకు అనుమతి ఇచ్చిందిఅమికస్ క్యూరీ నివేదికలో పేర్కొన్న విషయాలు కోర్టు ఆదేశాల్లో భాగంగా పరిగణించబడతాయని సుప్రీం పేర్కొంది. అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు నివేదికలో గుర్తించిన లోపాలను సరిచేయడానికి తీసుకున్న చర్యల వివరాలతో సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. అలాగే.. రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీం కోర్టు పునరుద్ఘాటించింది. అన్ని రాష్ట్రాల నోడల్ అధికారులకు జాతీయ రహదారులు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు మీద కనిపించే నిరాశ్రయ జంతువులను తొలగించాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఈ కార్యక్రమం కోసం జాయింట్ కోఆర్డినేటెడ్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించింది. రహదారుల నుంచి తరలించిన పశువులు, కుక్కలకు అవసరమైన సంరక్షణాన్ని అందించాలని తెలిపింది. రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు ఆదేశాల అమలుపై కచ్చితమైన బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైతే సంబంధిత అధికారులపై వ్యక్తిగత చర్యలు తీసుకోబడుతాయని సుప్రీంకోర్టు హెచ్చరించింది. 8 వారాల్లోగా అమలు విధానం, చర్యలపై స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించింది.

# ట్రంప్ వ్యాఖ్యలపై 'హౌడీ మోదీ' స్పందనేది



**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీపై కాంగ్రెస్ పార్టీ మరోసారి విమర్శలు గుప్పించింది. భారత్ - పాక్ యుద్ధాన్ని తానే ఆపానని, రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ చాలా వరకు తగ్గించిందని ట్రంప్ తాజాగా మరోసారి చేసిన వ్యాఖ్యలపై హస్తం పార్టీ మండిపడింది. ఈ కామెంట్స్‌పై 'హౌడీ మోదీ' స్పందన ఏమిటని ప్రశ్నించింది. శుక్రవారం రోజు ఈమేరకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ చెప్పుకోవడం ఇది 59వసారి"భారత సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపానని మళ్లీమళ్లీ ట్రంప్ చెప్పుకుంటున్నారు. వాణిజ్యం, సుంకాల అంశాన్ని ప్రస్తావించి 24 గంటల్లోగా ఈ సైనిక ఘర్షణను ఆపానని ట్రంప్ అంటున్నారు. ఈ విషయాన్ని మీడియా ఎదుట ట్రంప్ చెప్పుకోవడం ఇది 59వసారి. ప్రధాని మోదీతో మాట్లాడానని ట్రంప్ అంటుంటే, ట్రంప్‌ను భారత పర్యటనకు రమ్మని మోదీ కోరుతున్నారు. వచ్చే సంవత్సరం ఆరంభంలోనే భారత పర్యటనకు ట్రంప్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ మొత్తం వ్యవహారం గురించి హౌడీ మోదీ ఏం చెప్పదలిచారు ? " అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.సుంకాల అస్త్రంతో భారత్-పాక్ యుద్ధం ఆపాను : ట్రంప్‌తాజాగా వాషింగ్టన్‌లోని ఓవల్ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఆపిన 8 యుద్ధాల్లో, ఐదు నుంచి ఆరు యుద్ధాలు కేవలం సుంకాల వల్లే ఆగాయన్నారు. ఉదాహరణకు అణ్వస్త్ర దేశాలైన భారత్-పాక్ సైనిక ఘర్షణకు దిగి 8 యుద్ధ విమానా లను కూల్చుకున్నాయని తెలిపారు. తన మాట విని యుద్ధాన్ని ఆపకుంటే సుంకాలను విధిస్తానని ఆ రెండు దేశాలను హెచ్చరి ంచినట్లు ట్రంప్ చెప్పారు. దీంతో భారత్-పాక్‌లు కలిసి యుద్ధాన్ని ఆపాయన్నారు.ఒకవేళ సుంకాల అస్త్రమే తన చేతిలో లేకు ంటే, ఆ యుద్ధాన్ని 24 గంటల్లోగా ఆపగలిగే వాడిని కాదన్నారు. సుంకాలను గొప్ప జాతీయ రక్షణ కవచంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. భారత్‌తో సంప్రదింపులు సవ్యం గానే ముందుకు సాగుతున్నాయని, వచ్చే సంవత్సరం తాను భారత్‌లో పర్యటిస్తానని ఆయన వెల్లడించారు. తాను చెప్పింది విని, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ప్రధాని మోదీ చాలావరకు తగ్గించారని తెలిపారు. భారత్ – అమెరికా వాణిజ్య ఒప్పందం దిశగానూ పురోగతి కనిపిస్తోందన్నారు. మోదీ తన స్నేహితుడని, తనను భారత్‌కు రావాలని కోరుతున్నారని ట్రంప్ చెప్పారు. మోదీ గొప్ప వ్యక్తి అని, తప్పకుండా భారత్‌కు వెళ్తానని ఆయన పేర్కొన్నారు.2026లో 'క్వాడ్' సదస్సుకు ట్రంప్ అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లతో కూడిన 'క్వాడ్' కూటమి సదస్సు 2026 సంవత్సరంలో భారత్‌లోని న్యూఢిల్లీ వేదికగా జరగనుంది. దీని నిర్వహణ తేదీలు ఖరారు కావాల్సి ఉంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ట్రంప్ భారత్‌కు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తడాఖాఈ సంవత్సరం ఏప్రిల్ 22న జమ్మూకశ్మీరులోని పహల్గాంలో పాక్ ఉగ్రవాదుల దాడిలో 22 మంది భారతీయులు చనిపోయారు. దీనికి ప్రతిగా మే 7న భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లలోని ఉగ్రవాద స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో ఎంతోమంది పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు.భారత విమానాలు పాకిస్థాన్‌లోకి చొరబడి విరుచుకుపడ్డాయి. భారత క్షిపణులు పాకిస్థాన్‌లోని వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయి. ఈనేపథ్యంలో మే 10న భారత్ - పాక్‌లు యుద్ధాన్ని ఆపేయాలని నిర్ణయించాయి. పాక్ విన్నపం మేరకే యుద్ధాన్ని ఆపామని భారత్ అంటోంది. తాను వార్నింగ్ ఇచ్చినందు వల్లే భారత్-పాక్‌లు యుద్ధాన్ని ఆపాయని ట్రంప్ చెప్పుకుంటున్నారు.

# పట్టాలెక్కనున్న నాలుగు వందే భారత్ రైళ్లు



**న్యూ ఢిల్లీ :** భారతీయ రైల్వే ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చి వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో దూసుకెళున్నాయి. రేపటి నుంచి మరో నాలుగు రైళ్లు పట్టాలెక్కబోతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. ప్రధాని శుక్రవారం వారణాసిలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఉదయం 8.15 గంటలకు నాలుగు వందే భారత్ రైళ్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. ఈ రైళ్లు వారణాసి-ఖజురహో, లక్నో-సహరాన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, ఎర్నాకులం-బెంగళూరు మార్గాల్లో రాకపో కలు సాగిస్తాయి. వేగవంతమైన ప్రయాణం, మెరుగైన కనెక్టవిటీని ఈ రైళ్లు పెంచుతాయని రైల్వేశాఖ తెలిపింది. గోరఖ్‌పూర్‌లోని నార్త్ ఈస్టర్న్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ పంకజ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఆయా నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు పర్యాటకం, వాణిజ్యాన్ని పెంచుతాయన్నారు. బనారస్ ఖజురహో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ భారత్ రైలు.. ప్రస్తుతం నడుస్తున్న ప్రత్యేక రైళ్లతో పోలిస్తే సుమారు 2.40 గంటల సమయం ఆదా అవుతుంది. ప్రయాణ సమయం తగ్గించడంతో పాటు మతపరమైన, సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ఖజురహోకు ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా చేస్తుందని రైల్వే అధికారులు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ దాదాపు 7 గంటల 45 నిమిషాల్లో తన ప్రయాణాన్ని పూర్తి చేస్తుంది. ప్రయాణ సమయాన్ని దాదాపు గంట పాటు తగ్గిస్తుంది. ఈ రైలు లక్నో, సీతాపూర్, షాజహాన్‌పూర్, బరేలీ, మొరాదాబాద్, బిజ్నోర్, సహరన్‌పూర్ ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుంది.ఫిరోజ్‌పూర్ నుంచి ఢిల్లీకి వందే భారత్ కేవలం 6.40 గంటల్లోనే చేరుకుంటుంది. బటిండా, పాటియాలా మధ్య కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ఈ రైలు వాణిజ్యం, పర్యాటకం, ఉపాధి అవకాశాలను పెంచుతుందని, సరిహద్దు ప్రాంతాల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి సహాయపడుతుంది.

# బీజేపీ, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయి



**ఢిల్లీ:** బీజేపీ, ఈసీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. ఓట్ల చోరీపై ఇప్పటివరకు బీజేపీ, ఈసీ స్పందించలేదని తెలిపారు. ఓట్ల చోరీతోనే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని ఆరోపించారు. ఓట్ల చోరీపై తమ దగ్గర చాలా సమాచారం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. హరియాణాలో హోల్‌సేల్‌గా ఓట్ల చోరీ జరిగిందని పేర్కొన్నారు. బిహార్‌లో కూడా ఇదే ఘటన పునరావృతం కాబోతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, గుజరాత్‌లోనూ ఇదే జరిగిందని వివరించారు. ఓట్ల చోరీపై బీజేపీ ఆత్మరక్షణలో పడిందే తప్ప వ్యతిరేకించట్లేదని చెప్పారు. బీజేపీ, ఈసీ కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ మండిపడ్డారు. అయితే.. బీజేపీ, ఈసీపై గతంలో కూడా రాహుల్ గాంధీ విమర్శలు చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది హరియాణాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని వాటిద్వారా అక్కడి ఎన్నికను చోరీచేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఇది ఆపరేషన్ సర్కార్ చోరీ అని విమర్శించారు. ఒక బ్రెజిల్ మోడల్ ఫొటోతో 22 నకిలీ ఓట్లు సృష్టించినా ఈసీఐ ఎందుకు కనిపెట్టలేకపోయిందని ప్రశ్నించారు. ఒకే ఇంట్లో 501 మంది ఓటర్లు ఉన్నట్లు చూపినా గుర్తించలేకపోయారన్నారు. బిహార్‌లోనూ ఇలా ఓట్ల చోరీ జరిగే ప్రమాదం లేకపోలేదని రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తిప్పికొట్టింది. హరియాణాలో ఎన్నికలకు ముందు ఓటరు జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా, ఇప్పుడు అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని మండిపడింది. అవన్నీ అవాస్తవాలని తిప్పికొట్టింది. రాహుల్ ఆరోపణలను ఈసీ కూడా ఖండించింది. జాబితాలపై ఎలాంటి అభ్యంతరాలు రాలేదని ఈసీ స్పష్టం చేసింది.

# మీరు ప్రశాంతంగా రిటైర్ కాలేరు



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఓవైపు జరుగుతుండగా మరోవైపు రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఓట్ల చోరీ అంశంపై కాంగ్రెస్ ఎడతెరిపి లేకుండా విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ మరింత ఘాటు వ్యాఖ్యలు చేశారు. రీగాలో శుక్రవారం నాడు జరిగిన ర్యాలీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను, ఇద్దరు ఈసీ అధికారులను నేరుగా టార్గెట్ చేశారు. ఎన్నికల అధికారులకు సూటి హెచ్చరికఎన్నికల అధికారులను స్టేజిపై నుంచే ప్రియాంక నేరుగా హెచ్చరిస్తూ.. 'జ్ఞానేశ్ కుమార్.. మీరు ప్రశాంతంగా రిటైర్ అవుతారని అనుకుంటున్నారేమో.. అది జరగదు. జ్ఞానేశ్ కుమార్ పేరును మరిచిపోవద్దని ప్రజలకు చెప్పదలచుకున్నాను' అని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు ఈసీలు ఎస్ఎస్ సంధు, వివేక్ జోషి పేర్లను కూడా గుర్తుపెట్టుకోవాలని ప్రియాంక ఈ సభలో ప్రజలను కోరారు. ఈ సందర్భంగా 'చోర్ చోర్' అంటూ ప్రియాంక మద్దతుదారులు నినాదాలు చేయడం కనిపించింది. హరియాణా ఎన్నికల్లో ఓట్ల అవకతవకలకు పాల్పడ్డారని, ప్రజలు తమకు జరిగిన మోసాన్ని మరిచిపోరని ప్రియాంక అన్నారు. ఇందులో ప్రమేయమున్న జ్ఞానేశ్ కుమార్, ఎస్ఎస్ సంధు, వివేక్ జోషిలు ప్రశాంతంగా రిటైర్ అవుతామని అనుకుంటే పొరపడినట్టేనని పేర్కొన్నారు. దీనికి ముందు రాహుల్ గాంధీ సైతం ఎన్నికల కమిషన్‌ను టార్గెట్ చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో 25 లక్షల నకిలీ ఓట్లతో ఎన్నికల ఫలితాలను తారుమారు చేశారని ఆరోపించారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ మద్దతుదారుల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని, తన మాటలు 100 శాతం నిజమని అన్నారు. కాగా, ప్రియాంక గాంధీ వ్యాఖ్యలపై రాజకీయ ప్రత్యర్థుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ జరుగుతుండగా ఎన్నికల అధికారులను బెదిరించడంలో ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నారు. రాజకీయ ప్రసంగాల పరిధి ఏమేరకు ఉండవచ్చనే దానిపై చర్చ సైతం జరుగుతోంది. రెండు విడతల బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా 121 నియోజకవర్గాల్లో గురువారంనాడు తొలి విడత పోలింగ్ జరుగగా, రెండో విడత పోలింగ్ 122 నియోజకవర్గాల్లో నవంబర్ 11న జరగాల్సి ఉంది. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# సైబర్ మోసానికి బలైన ఎంపీ




**ఢిల్లీ:** దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. సొమ్ము కాజేసేందుకు నేరగాళ్లు కొత్త కొత్త దారులను వెతుక్కుంటున్నారు. సామాన్యులతోపాటూ సెలబ్రిటీలు కూడీ వీరి ఉచ్చులో పడి రూ.లక్షలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఓ ఎంపీ సైబర్ మోసానికి బలయ్యారు. ఆయన బ్యాంక్ అకౌంట్ నుంచి నేరగాళ్లు ఏకంగా రూ.50లక్షలు వరకూ కాజేశారు.తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, నాలుగుసార్లు లోక్‌సభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ సైబర్ మోసానికి బలయ్యారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎంపీ ఖాతాను సైబర్ నేరగాళ్లు నకిలీ పత్రాలను ఉపయోగించి యాక్సెస్ చేశారు. నకిలీ పాన్, ఆధార్ కార్డులను ఉపయోగించి మోసానికి పాల్పడ్డారు. అకౌంట్ నుంచి ఏకంగా రూ.56లక్షలు కాజేశారు. ఈ సొమ్మును వివిధ ఖాతాలకు తరలించడం, ఏటీఎమ్ ద్వారా విత్‌డ్రా చేయడంతోపాటూ ఆభరణాల కొనుగోళ్లకు ఉపయోగించినట్లు తేలింది. ఈ ఘటనపై అత్యవసర దర్యాప్తు కోరుతూ సైబర్ క్రైమ్ పోలీసులకు కోల్‌కతాలోని ఎస్‌బీఐ బ్రాంచ్ ఫిర్యాదు చేసింది. ఈ వ్యవహారం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.

# దిల్లీ ఎయిర్‌పోర్టులో సాంకేతిక సమస్య- 100కు పైగా విమానాల రాకపోకలకు అంతరాయం



**ఢిల్లీ:** దేశ రాజధాని దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం సాంకేతిక సమస్య తలెత్తింది. ఎయిర్‌పోర్టులోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలో సాంకేతికలోపం తలెత్తడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీని కారణంగా దాదాపు 100కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటైన దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోజుకు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాంఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) వ్యవస్థలో సాంకేతిక సమస్య కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు ఆలస్యం అవుతున్నాయి. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు సాంకేతిక సిబ్బంది వారి భాగస్వాములతో కలిసి చురుకుగా పనిచేస్తున్నారు. దీంతో విమాన రాకపోకలు ఆలస్యం అవుతున్నాయి. తాజా అప్డేట్?ల కోసం ప్రయాణికులు తమ విమానయాన సంస్థలతో టచ్?లో ఉండాలి. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి మేము హృదయపూర్వకంగా చింతిస్తున్నాము."అని దిల్లీ విమానాశ్రయం ఎక్స్ పోస్టులో పేర్కొంది.

# భారాన్ని మోయకండి ఆ ప్రమాదం మీ కుమారుడి తప్పు కాదు



**అహ్మదాబాద్ :** ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై కూలిపోయింది. ఈ ఘటనలో కెప్టెన్ సుమీత్, కో-పైలట్ క్లైవ్ కుందర్ సహా విమానంలో ఉన్న దాదాపు 260 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై న్యాయస్థానం పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తును జరపాలంటూ ప్రమాదంలో మృతి చెందిన కెప్టెన్ సుమీత్ సభర్వాల్ తండ్రి పుష్కర్ రాజ్ సభర్వాల్ (91) సుప్రీం కోర్టు )ను ఆశ్రయించిన విషయం తెలిసిందే.దీనిపై జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ మేరకు సానుభూతి వ్యక్తం చేస్తూ.. ఈ విషాదానికి మీ కొడుకుని నిందించడం లేదని తెలిపింది. 'ఈ ప్రమాదం పైలట్ తప్పు అని దేశంలో ఎవరూ నమ్మడం లేదు. మీ కుమారుడిని నిందిస్తున్న భారాన్ని మీరు మోయకూడదు' అని వ్యాఖ్యానించింది. 'ఈ ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం. మీ కుమారుడిని నిందిస్తున్న భారాన్ని మీరు మోయకూడదు. అతడిని ఎవరూ నిందించలేరు. పైలట్ తప్పు అని దేశంలో ఎవరూ నమ్మడం లేదు. ఇప్పటి వరకూ పైలట్‌పై ఎలాంటి ఆరోపణలూ లేవు. దర్యాప్తులో ఇద్దరు పైలట్ల మధ్య సంభాషణ మాత్రమే బయటకు వచ్చింది' అని పేర్కొంది.


# తుపానుతో ఫిలిప్పీన్స్ అతలాకుతల140 మంది మృతి



**మనీలా:** కల్మెగి తుపాన్ ధాటికి ఫిలిప్పీన్స్ అతలాకుతలమైంది. తుపా ను తర్వాత సంభవించిన ఆకస్మిక వరదల కారణాంగా 140 మంది చనిపోయారు. 217 మంది గల్లంతు కాగా, 82 మంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆ దేశ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ గురువారం అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మీడియా కథనాల ప్రకారం తుపాను కారణంగా సుమారు 20 లక్షల మంది ప్రభావితమయ్యారు. 5.6 లక్షల మంది గ్రామస్థులు నిరాశ్రయులయ్యారు.

# రక్తప్రసరణ సాఫీగా సాగాలంటే..!

నడవటం,పరిగెత్తటం లాంటివి రోజూ చేయటం మంచిదే.వ్యాయామాలు చేస్తే శారీరక ఆరోగ్యం కలుగుతుంది. అయితే
యోగాసనాలు వేయటం వల్ల శరీరం స్ట్రెచ్ అయినట్లు అనిపిస్తుంది. ప్రతిరోజూ యోగాసనాలు వేయటం అలవాటు చేసుకుంటే శరీరంలో ఫ్లెక్సిబిలిటీ వస్తుంది. రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. తద్వారా గుండెకు మంచిది.
శరీరం యాక్టివ్‌గా ఉంటుంది.రోజంతా చురుగ్గా ఉంటారు.ముఖ్యంగా ఫేస్‌లో కాంతి కనిపిస్తుంది.
శరీరానికి మంచి ఫిట్‌నెసను ఇస్తుంది యోగా. శరీరం బ్యాలన్స్ అవ్వటం వల్ల కండరాలు



మరింతగా గట్టిపడతాయి.
యోగాసనాలు వేయటం వల్ల ఏకాగ్రత కలుగుతుంది.తలనొప్పులు,వెన్నెముకలాంటి సమస్యలు తగ్గిపోతాయి. నిద్రలేమి లాంటి సమస్యలతో బాధపడేవాళ్లకు యోగా అద్భుతమైన ఔషధంలా పని చేస్తుంది. సాఫీగా నిద్ర కలుగుతుంది. ముఖ్యంగా మానసిక ఒత్తిడి తగ్గిపోతుంది.

డిప్రెషన్ మూడ్ పోతుంది.మెంటల్‌గా స్ట్రాంగ్ కావటం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
యోగా చేసేవారి వయసు కూడా కనపడదు. యంగ్ లుక్‌లో ఉంటారు.దీని వల్ల మరింత ఆనందం కలుగుతుంది. జీవనకాలం పెరుగుతుంది.
యోగాసనాలు వేయటం వల్ల ఎముకల్లో గటదనం వస్తుంది. జీవక్రియ సాఫీగా జరుగుతుంది.ముఖ్యంగా మహిళ శారీరక,మానసిక సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. వ్యాధినిరోధక శక్తి కూడా కలుగుతుంది.
నిపుణుల పర్యవేక్షణలో యోగా చేయటం ఉత్తమం. అప్పుడే మంచి ఫలితాలొస్తాయి.

# శివాలయంలో నంది ఎందుకంత స్పెషల్?
## నందీశ్వరుని విశిష్టత ఏంటో మీకు తెలుసా!

శివాలయంలోకి ప్రవేశించగానే పరమేశ్వరుని కంటే ముందుగా నందిని దర్శించుకుంటారు. నంది రెండు కొమ్ముల మధ్య నుంచి పరమేశ్వరుని దర్శించడం, నందీశ్వరుని చెవిలో తమ అభీష్టాలని చెప్పుకోవడం సర్వసాధారణంగా అందరూ చేస్తూ ఉంటారు.అసలు నందీశ్వరునికి ఎందుకంత ప్రత్యేకత నంది పరమేశ్వరునికి ద్వారపాలకుడు కాబట్టే ఆయనకి అంత ప్రాముఖ్యతా? ఈ సందర్భంగా ఈ కథనంలో నందీశ్వరుని ప్రాముఖ్యతను తెలుసుకుందాం.



**శిలాదుని వృత్తాంతం**
పూర్వం శిలాదుడనే ఋషి ఉండేవారు. ఆయన ఎంత జ్ఞానాన్ని సాధించినా, ఎంతటి గౌరవాన్ని సంపాదించినా, పిల్లలు లేకపోవడం ఆయనకు పెద్ద లోటుగా ఉండేది. ఎలాగైనా సరే తనకు సంతాన భాగ్యం కలిగేందుకు పరమశివుని కోసం తపస్సు చేయసాగాడు శిలాదుడు.

**శిలాదుని కఠోర తపస్సుకు మెచ్చి ప్రత్యక్షమైన శివుడు**
ఎన్నో ఏళ్ళు గడిచిపోయాయి. ఋతువులు మారుతున్నాయి కానీ శిలాదుని తపస్సు మాత్రం ఆగలేదు. ఒంటినిండా చెదలు పట్టినా సరే ఆయన నిష్ఠ తగ్గలేదు. ఎట్టకేలకు శిలాదుని తపస్సుకు మెచ్చి అతని ఎదుట ప్రత్యక్షం అయ్యాడు పరమశివుడు.

**అసాధ్యమైన వరం కోరిన శిలాదుడు**
తన ఎదుట ప్రత్యక్షమైన పరమశివుని చూసి శిలాదుడు తనకు అయోనిజుడయిన కుమారుడు కలగాలని కోరుకోగా, అతని భక్తికి పరవశించిన పరమేశ్వరుడు 'తథాస్తు' అంటూ వరాన్ని అనుగ్రహించాడు.

**హోమాగ్ని నుంచి ఉద్భవించిన బాలుడు**
శివానుగ్రహంతో వరాన్ని పొందిన శిలాదుడు ఒకనాడు యజ్ఞాన్ని నిర్వహిస్తుండగా, ఆ అగ్ని నుంచి ఒక బాలుడు ఉద్భవించాడు. శిలాదుడు ఆ బాలుడికి 'నందిట అని పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచుకోసాగాడు.'నంది' అంటే సంతోషాన్ని కలిగించేవాడని అర్థమట! అయోనిజుడుగా జన్మించిన ఆ బాలుని మేధ కూడా అసాధారణంగా ఉండేది. పసిప్రాయంలోనే సకలవేదాలన్నీ ఔపోసన పట్టేశాడు.

**నంది అల్పాయుష్కుడా?**
ఒకరోజు శిలాదుని ఆశ్రమానికి మిత్రావరుణులు అనే దేవతలు వచ్చారు. ఆశ్రమంలో తిరుగుతున్న పిల్లవాడిని చూసి మురిసిపోయారు. అతను తమకి చేసిన అతిథి సత్కారాలకు పరవశించిపోయారు.వెళ్తూ వెళ్తూ 'దీర్ఘాయుష్మాన్ భవ' అని అశీర్వదించబోయి ఒక్క నిమిషం ఆగిపోయారు.

**హతాశుడైన శిలాదుడు**
నంది వంక దీక్షగా చూసి మిత్రావరుణులు ఎందుకలా బాధలో మునిగిపోయారో శిలాదునికి అర్థం కాలేదు. ఎంతగానో ప్రాధేయపడిన తరువాత నంది ఆయుష్షు త్వరలోనే తీరిపోనుందని తెలుసుకున్నాడు శిలాదుడు. భవిష్యత్తు గురించి తెలుసుకున్న శిలాదుడు విచారంలో మునిగిపోయాడు.

**పరమశివుని కోసం నందీశ్వరుని తపస్సు**
నంది అల్పాయుష్కుడని తెలిసి శిలాదుడు బెంగపడ్డా, నంది మాత్రం తొణకలేదు, బెణకలేదు. శివుని అనుగ్రహంతో పుట్టినవాడిని కాబట్టి, దీనికి మార్గం కూడా ఆయనే చూపిస్తాడని అంటూ శివుని కోసం తపస్సు చేయడం మొదలుపెట్టాడు నంది.

**నందికి శివదర్శనం**
నంది తపస్సుకి మెచ్చిన శివుడు అచిరకాలంలోనే అతనికి ప్రత్యక్షమయ్యాడు. శివయ్యని చూసిన నందికి నోట మాట రాలేదు. ఆయన పాదాల చెంత ఉండే అదృష్టం లభిస్తే ఎంత బాగుండో కదా అనుకున్నాడు. అందుకే తన ఆయుష్షు గురించో, ఐశ్వర్యం గురించో వరం కోరుకోకుండా 'ఎల్లప్పుడూ నీ చెంతనే ఉండే భాగ్యాన్ని ప్రసాదించు స్వామీ' అని శివుని వేడుకున్నాడు నంది. అలాంటి భక్తుడు తన చెంతనుంటే శివునికి కూడా సంతోషమే కదా! అందుకే నందిని వృషభరూపంలో తన వాహనంగా ఉండిపొమ్మంటూ అనుగ్రహించాడు.

**శివుని ద్వారపాలకునిగా**
ఆనాటి నుంచి శివుని ద్వారపాలకునిగా ఆయనను కాచుకుని ఉంటూ, ఆయన ప్రమథగణాలలో ముఖ్యునిగా కైలాసానికి రక్షణను అందిస్తూ,తన జీవితాన్ని ధన్యం చేసుకున్నాడు నంది.

**శివ గాథలలో నంది ప్రస్తావన**
శివునికి సంబంధించిన చాలా గాథలలో నంది ప్రసక్తి ఉంటుంది. వాటిలో శివుని పట్ల నందికి ఉన్న స్వామి భక్తి, దీక్ష కనిపిస్తూ ఉంటాయి. క్షీరసాగర మథనంలో హాలాహలం వెలువడినప్పుడు, దాని నుంచి లోకాలను కాపాడేందుకు శివుడు ఆ విషాన్ని మింగి గరళకంఠునిగా మారాడు. ఆ సమయంలో కొద్దిపాటి విషం కిందకి ఒలికిందట. అప్పుడు శివుని చెంతనే ఉన్న నంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ కాస్త విషాన్నీ ఆరగించేశాడు. మహామహా దేవతలే హాలాహలానికి భయపడి పారిపోతుండగా, నంది మాత్రం కేవలం శివుని మీద ఉన్న నమ్మకంతో దాన్ని చప్పరించేసి నిశ్చింతగా కూర్చున్నాడు.

**అష్టసిద్ధులు సొంతం**
నంది వెనుక ఇంత చరిత్ర ఉంది కాబట్టే, ఆయనను శివునికి సేవకునిగానే కాకుండా ముఖ్య భక్తునిగా కూడా భావిస్తారు పెద్దలు. తమిళనాట ఆయనను అష్టసిద్ధులు కలిగినవానిగా,జ్ఞానిగా,ప్రథమగురువులో ఒకనిగా భావిస్తారు.శైవమత ప్రభావం అధికంగా ఉన్న కర్ణాటకలోని బసవనగుడి, మైసూర్ వంటి ప్రదేశాలలో నందికి ప్రత్యేకించిన ఆలయాలు ఉన్నాయి. ఇక తెలుగునాట కూడా లేపాక్షి, మహానంది వంటి క్షేత్రాల్లో నందీశ్వరునికి ఉన్న ప్రాధాన్యతను చూడవచ్చు. శివుడు ఉన్నంత కాలం ఆయన భక్తుడైన బసవన్నకి కూడా ఏ లోటూ ఉండదు. అందుకే శివాలయాల్లో నందికి ఇంతటి ప్రాముఖ్యత! – ఓం నమఃశివాయ!

# ఫారిన్ స్టడీస్ కోసం ఇన్‌స్టంట్ లోన్ కావాలా?
## ఇలా చేస్తే రుణాలు పొందటం ఈజీ!

స్టూడెంట్స్ ఇన్‌స్టంట్ లోన్ పొందటం అంత ఈజీ కాదు. ఎందుకంటే వారికి ఇన్‌కమ్ కానీ, ఇన్‌కమ్ సోర్స్‌లు కానీ ఉండవు. సాధారణంగా విద్యార్థులు తమ ఉన్నత విద్య, విదేశీ విద్య కోసం రుణాలకు దరఖాస్తు చేస్తుంటారు. అయితే కొన్నిసార్లు ఆదాయం లేకపోవడం అనేది వారికి పెద్ద ఆటంకంగా మారుతుంది. స్టూడెంట్ లోన్ ఈజీగానే మంజూరయ్యే అవకాశాలు ఉన్నప్పటికీ, అది అన్ని రకాల ఖర్చులను కవర్ చేయదు. దీనివల్ల విద్యార్థులు ఇన్‌స్టంట్ రుణం కోసం ప్రయత్నించాల్సి వస్తుంటుంది. పలు బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ తరహా ఇన్‌స్టంట్ లోన్స్ ఇస్తుంటాయి.అవసరమైనప్పుడే రుణ నిధులను వినియోగించుకునేలా వెసులుబాటును సైతం కల్పిస్తాయి. దీనికితోడు ప్రభుత్వం కూడా పలు పథకాల ద్వారా విద్యార్థులకు ఆర్థిక చేదోడును అందిస్తుంది.

**సులభతర దరఖాస్తు**
విద్యార్థుల ఇన్‌స్టంట్ లోన్స్‌కు సులభంగా దరఖాస్తు చేయొచ్చు.వ్యక్తిగత సమాచారాన్ని అందించి కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలి. ఈఎంఐ రూపంలో రుణాన్ని తిరిగి చెల్లించొచ్చు. ఈ రుణాలకు వార్షిక వడ్డీ రేటు కనిష్ఠంగా 10.5 శాతం వరకు ఉంటుంది.

**విద్యార్థులకు బ్యాంకుల రుణాలు**
యాక్సిస్,హెచ్‌డీఎఫ్‌సీ,ఎస్‌బీఐ,ఐసీఐసీఐ వంటి ప్రధాన బ్యాంకులు విద్యార్థులకు ఇన్‌స్టంట్ రుణాలను ఇస్తుంటాయి.విద్యార్థులకు ఆదాయం



ఉండదు కాబట్టి,వారు ఎవరైనా ఆదాయపరులు లేదా ఆస్తిపరుల పూచీకత్తుతో బ్యాంకుల్లో రుణాన్ని పొందొచ్చు. దీనివల్ల ఈ లోన్ రిస్క్ స్థాయి తగ్గుతుంది. వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల కంటే తక్కువ వడ్డీరేటునే విద్యార్థుల రుణాలపై వసూలు చేస్తారు. కొన్ని బ్యాంకులైతే విద్యార్థులకు రుణం మంజూరు చేశాక గ్రేస్ పీరియడ్ ఇస్తాయి.ఉద్యోగం వచ్చాకే రుణాన్ని తిరిగి చెల్లించే అవకాశాన్ని కల్పిస్తాయి. సగటున ఐదేళ్ల నుంచి 15 ఏళ్ల వరకు రీపేమెంట్ గడువును ఇస్తాయి.

**ఫిన్‌టెక్ యాప్‌లు**
పలు ఫిన్‌టెక్ కంపెనీలు తక్కువ వడ్డీరేట్లు, తక్కువ డాక్యుమెంటేషన్‌తో విద్యార్థులకు ఇన్‌స్టంట్ రుణాలను మంజూరు చేస్తాయి. దరఖాస్తును ఆన్‌లైన్‌లో నేరుగా మొబైల్ యాప్ నుంచే సమర్పించొచ్చు. అవసరాన్ని బట్టి రూ.10వేల నుంచి రూ.5 లక్షల దాకా రుణం పొందొచ్చు. వ్యక్తిగత వివరాలు, ఆధార్, పాన్, ఆదాయ ధ్రువపత్రాలను ఇవ్వాలి. అయితే ఈ రుణాలను స్వల్ప కాల వ్యవధి కోసమే ఇస్తారు. ఆలస్యంగా రుణ ఈఎంఐలు చెల్లిస్తే భారీగా జరిమానాలు వడ్డిస్తారు. ఫలితంగా క్రెడిట్ స్కోర్ కూడా తగ్గుతుంది.

**పీర్ టు పీర్ రుణ సంస్థలు**
దరఖాస్తుదారుడి అవసరం, ఆర్థిక స్థితి ఆధారం గా పీ2పీ రుణ సంస్థలు లోన్లు మంజూరు చేస్తాయి. ప్రత్యేకించి విద్యార్థుల కు ఇచ్చే రుణాలపై ఎక్కువ వడ్డీని వసూలు చేస్తాయి. ఎందుకంటే వారికి నిర్దిష్ట ఆదాయం ఉండదు. రుణ మొత్తం కూడా తక్కువగా ఉంటుంది.

**ప్రభుత్వ రుణ పథకాలు**
విద్యార్థులకు రుణాల మంజూరుకు భారత ప్రభుత్వం పలు ప్రత్యేక పథకాలను అమలు చేస్తుంటుంది. వీటి ద్వారా విద్యార్థుల రుణాలకు కేంద్ర ప్రభుత్వం పూచీకత్తు లభిస్తుంది. తద్వారా మరే షరతులు లేకుండా గరిష్ఠంగా రూ.7.50 లక్షల వరకు ఇన్‌స్టంట్ లోన్‌ను విద్యార్థులు పొందొచ్చు. ప్రతిభావంతులైన విద్యార్థులకు సాయం చేసేందుకు 'పీఎం – విద్యాలక్ష్మి' పథకాన్ని అమలు చేస్తున్నారు. దీని ద్వారా పూర్తిగా డిజిటల్ ప్రాసెస్‌తో విద్యార్థులు రూ.10 లక్షల వరకు రుణం పొందొచ్చు. వార్షిక ఆదాయం రూ.8 లక్షలలోపు ఉన్నవారే దీనికి అర్హులు. వార్షిక వడ్డీ రేటు దాదాపు 8.5 శాతం నుంచి ప్రారంభమవుతుంది.

# టిప్పు సుల్తాన్ మనసు మార్చిన 'మధురంతేశ్వర' గణేశుడు!
## ఒక్కసారి దర్శిస్తే చాలు పెళ్లి పక్కా!

హిందూ సంప్రదాయం ప్రకారం వినాయకుని పూజించకుండా ఏ పనిని మొదలు పెట్టరు. విఘ్నాలను పోగొట్టే వినాయకుని ఆలయాలు దేశవ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి. స్వయంభువుగా గణపతి కొలువైన మధురంతేశ్వర సిద్ధి వినాయకుని ఆలయ విశేషాలను ఈ కథనంలో తెలుసుకుందాం.

**రోజురోజుకు పెరిగే మధురంతేశ్వర సిద్ధి వినాయకుడు**
వినాయకుని విశిష్ట ఆలయాల్లో కేరళ కాసర్‌గోడ్ జిల్లా మద్దూర్‌లోని మధురంతేశ్వర సిద్ధి వినాయక ఆలయం ఒకటి. మధుర వాహిని నదీతీరంలో ప్రకృతి రమణీయత మధ్య కొలువుదీరిన ఈ గణపతి దర్శనానికి దేశం నలుమూలల నుంచి భక్తులు బారులు తీరుతారు.ఈ ఆలయంలో గణపతి రోజురోజుకు పెరుగుతాడని అంటారు. ఒకానొక సమయంలో ఆలయంలోని గర్భగుడి దక్షిణ గోడపై ఒక బాలుడు గణపతి చిత్రాన్ని గీశాడు. రోజురోజుకూ ఆ చిత్రం పెరుగుతూ ఉండడం వల్ల ఈ గణపతిని "బొడ్డజ్జ" లేదా "బొడ్డ గణేశుడు" అని వ్యవహరిస్తారు.

**పరమశివుడు ప్రధాన దైవం**
మధురు ఆలయంలో ప్రధాన దైవం పరమశివుడు.ఈ ఆలయంలో కొలువైన వినాయకుడు మధురంతేశ్వర స్వామిగా పూజలందుకుంటాడు గర్భగుడిలో గజముఖుని ప్రక్కనే జగన్మాత పార్వతీదేవి కూడా కొలువై కుమారుడితో సమానంగా నిత్య పూజలు అభిషేకాలు అందుకుంటుంది.

**మిగిలిన వాటికంటే భిన్నంగా**
మద్దూరు మహాగణపతి ఆలయం మిగతా ఆలయాలు కంటే భిన్నంగా కనిపిస్తుంది మూడు చుట్టులుగా ఉన్న ప్రాకారం రూపంలో నెలకొన్న



ఈ ఆలయం ఏనుగు వెనక భాగం వలే ఉంటుంది.

**ఆలయ స్థల పురాణం**
ఒక్క నొక్కప్పుడు మధురవాహిని నదీతీరంలో మధురు అనే మహిళ నీటి కోసం వెళ్లినప్పుడు గణపతి ఆమె ఎదుట సాక్షాత్కరించి అక్కడే విగ్రహంగా మారిపోతాడు. వెంటనే ఆ మహిళ ఆ విషయాన్ని గ్రామస్థులకు తెలియజేసి వారి సహాయంతో స్వామి మూర్తిని నది ఒడ్డునే ఉన్న శివాలయం లోకి చేర్చి అక్కడే ప్రతిష్ఠింపజేస్తుంది. గణపతి మధురుకు దర్శనమిచ్చి ఆమె సహాయంతోనే అక్కడ వెలసిన కారణంగా ఆమె పేరు మీద ఈ ఆలయం మద్దూరు ఆలయంగా ప్రసిద్ధి చెందింది.

**బావినీళ్లు తాగి మనసు మార్చుకున్న టిప్పు సుల్తాన్**
ఒకసారి టిప్పు సుల్తాన్ ఈ ఆలయాన్ని ధ్వంసం చేయాలని దండెత్తి వస్తాడు. ఆ సమయంలో టిప్పు సుల్తాన్‌కు దాహం వేసి ఆలయ ప్రాంగణంలోని బావి నీళ్లను తాగుతాడు. గణపతి మహాత్యంతో బావి నీళ్లను తాగిన తర్వాత టిప్పు సుల్తాన్ మనసు మార్చుకొని దాడిని విరమించుకొని స్వామిని భక్తితో కొలిచి అక్కడ నుంచి వెళ్లిపోయినట్టు స్థల పురాణం ద్వారా మనకు తెలుస్తోంది.

**అప్పాల ప్రీతి గణపతి**
ఈ ఆలయంలో మహాగణపతికి కేరళ సాంప్రదాయ వంటకమైన అప్పాన్నే నైవేద్యంగా పెడతారు.అదే భక్తులకు ప్రసాదంగా పంచి పెడతారు. గర్భాలయంలో గణపతికి ప్రతిరోజు ఉదయం సాయంత్రం సేవలను ఘనంగా నిర్వహిస్తారు.

**సహస్ర అప్ప పూజ**
ఈ ఆలయంలో గణపతికి విశేషంగా జరిగే సహస్ర అప్ప పూజలో భాగంగా నెయ్యి అప్పాలతో ప్రతిరోజు పూజలు జరిపించడం విశేషం అలాగే మూడ అప్పం పేరుతో మరో పూజా కార్యక్రమం కూడా జరుగుతుంది. అందులో భాగంగా స్వామి వారికి ఏ అలంకారం లేకుండా విగ్రహాన్ని అప్పాలతో కప్పేసి పూజాదికాలు నిర్వహిస్తారు. అలాగే ఇక్కడ మాసంలో వచ్చే రెండు చవితి రోజుల్లోనూ, వినాయక చవితి రోజు విశేష పూజలు ఘనంగా నిర్వహిస్తారు

**ఇతర ఉపాలయాలు**
ఆలయ ప్రాంగణంలో దుర్గాదేవి వీరభద్రుడు పాటు గణపతి సోదరులైన అయ్యప్ప సుబ్రహ్మణ్యస్వామి కూడా కొలువుదీరి ఉన్నారు. ఆలయ ప్రాంగణంలో చెక్క మీద రామాయణ మహాభారత ఘట్టాలని తలపించే శిల్పాలు చెక్కి ఉండడం చూడవచ్చు.

**దర్శనఫలం**
మధురంతేశ్వర సిద్ధి వినాయకుని ఒకసారి దర్శించుకుంటే చేపట్టిన పనుల్లో విఘ్నాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే వివాహం ఆలస్యం అవుతున్నా, ఇంటి నిర్మాణంలో జాప్యం జరుగుతున్నా మద్దూరు గణపతిని దర్శించుకుంటే విఘ్నాలు తొలగిపోతాయని నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయాన్ని మనం కూడా దర్శించుకుందాం. విఘ్నాలను తొలగించుకుందాం.


# భావనారాయణుడి గుడి కథ తెలుసా?
## మీరెప్పుడైనా వెళ్లారా?

మనదేశంలో అబ్బుర పరిచే అనేక ఆలయాలు ఉన్నాయి.ఆ ఆలయాలతో ముడిపడి ఉన్న వాస్తవ కథనాలు ఔరా! అనిపిస్తాయి.ఇలాంటి ఆలయాలను దర్శించడం మన పూర్వజన్మ సుకృతంగా భావించవచ్చు.భక్తుని కోసం భగవంతుడు భూమిపైకి వచ్చిన ఉదంతాలు ఎన్నో పురాణాలలో ఉన్నాయి. భగవంతుడు భక్తుని కోసం సాక్ష్యం చెప్పడానికి వచ్చిన ఆలయం ఎక్కడుంది? ఆ ఆలయ విశేషాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**పంచ భావనారాయణస్వామి క్షేత్రాలలో ఒకటి**
ఆంధ్రప్రదేశ్‌లో పంచ భావనారాయణ క్షేత్రాలు ఉన్నాయి. అవి వరుసగా పొన్నూరు, సర్పవరం, బాపట్ల,భావదేవరపల్లి,పట్టసం.వీటిలో పొన్నూరులో భావనారాయణ స్వామి ఆలయం ప్రఖ్యాతి చెందినది. 'పొన్నూరు'లో వెలసిన స్వామి 'సాక్షి' భావనారాయణ స్వామిగా పూజాభిషేకాలు అందుకుంటున్నాడు.

**భావనారాయణ స్వామి ఆలయం ఎక్కడుంది?**
ఆంధ్రప్రదేశ్?లోని గుంటూరు పట్టణానికి 28 కిలోమీటర్ల దూరంలో పొన్నూరు ఉంది. పొన్నూరు అనే పదం 'పొన్, ఊరు' అనే రెండు పదాల కలయిక వల్ల వచ్చింది. 'పొన్' అంటే బంగారం అని 'ఊరు' అంటే గ్రామం అని అర్థం.అందుకే ఈ గ్రామాన్ని బంగారు గ్రామం, స్వర్ణపురి పేర్లతో కూడా పిలుస్తారు. ఇక్కడ భావనారాయణ స్వామి, సాక్షి భావనారాయణ స్వామిగా మారడం వెనుక ఓ ఆసక్తి కరమైన కథనం ఉంది. అదేమిటో తెలుసుకుందాం.

**సంతానం కోసం కాశి దర్శించిన కేశవయ్య**
పూర్వం పొన్నూరులో కేశవశర్మ అనే వ్యక్తి ఉండేవాడు.అతనికి సంతానం లేదు.దీంతో సంతానం కోసం అనేక పుణ్యక్షేత్రాలను సందర్శించేవాడు.ఈ యాత్రల్లో తన కుటుంబ సభ్యులతో పాటు మేనల్లుడైన గోవిందుడిని కూడా వెంటబెట్టుకొని వెళ్లేవాడు.ఈ క్రమంలోనే కేశవయ్య



కాశీని సందర్శించి అక్కడ నారాయణుడి దేవాలయంలో తనకు సంతాన ప్రాప్తి కలిగించాలని వేడుకొన్నాడు.

**గోవిందుని కోరిక**
అదే సమయంలో అక్కడే ఉన్న కేశవశర్మ మేనల్లుడు గోవిందుడు ఈసారి నీకు ఆడపిల్ల ఖచ్చితంగా కలుగుతుంది. అలా జరిగితే తనకు ఇచ్చి వివాహం చేయాల్సిందిగా కోరాడు. ఇందుకు కేశవశర్మ సరేనన్నాడు. ఇలా కొంత కాలం గడిచింది. నారాయణుడి అనుగ్రహంతో కేశవశర్మ దంపతులకు పండంటి ఆడపిల్ల పుట్టింది. ఆమెకు అక్క లక్ష్మి అని పేరుపెట్టాడు. ఆమెకు యుక్త వయసు కూడా వచ్చింది.

**ఇచ్చిన మాట తప్పిన కేశవశర్మ**
గోవిందుడు పుట్టుకతో గూనివాడు. అందుచేత గూనివాడైన గోవిందుడికి తన కుమార్తెను ఇచ్చి వివాహం చేయాడనికి కేశవయ్య నిరాకరించాడు. తనకి ఇచ్చి పెళ్లి చేస్తానని భావనారాయణ స్వామి సాక్షిగా మాట ఇచ్చిన విషయాన్ని గోవిందశర్మ గుర్తుచేస్తాడు. గోవింద శర్మకి పిల్లను ఇవ్వడం ఇష్టం లేని కేశవ శర్మ, తప్పించుకోవడం కోసం భావనారాయణ స్వామి నే సాక్ష్యంగా తీసుకురమ్మని అంటాడు.

**నారాయణుని సాక్ష్యం చెప్పమని వేడుకున్న గోవిందుడు**
దీంతో గోవిందుడు కాశీలోని నారాయణుడిని దేవాలయం వద్దకు వెళ్లి స్వామి ముందు తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకొని బాధపడ్డాడు. "నీ సమక్షంలోనే కేశవయ్య తనకు కూతురును ఇచ్చి వివాహం చేస్తానని చెప్పాడు కదా? ఇప్పుడు నీవే వచ్చి ఈ విషయం చెప్పి తనకు తన మామ కూతురుతో పెళ్లి అయ్యేలా చూడాలి" అని ప్రార్థించాడు.

**సాక్ష్యమిచ్చిన భావనారాయణుడు**
తన భక్తునికి న్యాయం జరిపించడానికి నారాయణుడు అతనితో పాటు పొన్నూరు వచ్చి తన ఆలయంలో జరిగిన విషయం మొత్తం అక్కడి వారికి తెలిపి గోవిందుడి వివాహం జరిపించాడని పురాణ కథనం.ఆనాటి నుంచి ఇక్కడే నారాయణుడు సాక్షి భావనారాయణుడిగా కొలువై ఉండిపోతాడు. అందువల్లనే ఇక్కడి భావనారాయణుడిని 'సాక్షి' భావనారాయణుడిగా భక్తులు పిలుచుకుంటూ ఉంటారు. కొలుచుకుంటూ వుంటారు.

**దర్శనఫలం**
పొన్నూరు భావనారాయణ స్వామిని దర్శించుకోడానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు.వివాహ సంబంధ విషయాల్లో ఇబ్బందులు పడేవారు ఈ స్వామివారిని సందర్శించుకొంటే ఆ సమస్యలు తీరుతాయని భక్తులు నమ్మకం.

**ఇతర ఉపాలయాలు - పూజోత్సవాలు**
నిత్యం భక్తులతో కళకళలాడుతుండే ఈ ఆలయ ప్రాంగణంలో విశాలాక్షీ సమేత విశ్వేశ్వరుడు, చెన్నకేశవ స్వామి, లక్ష్మీ నరసింహుడు, వినాయకుడు, దాసాంజనేయ స్వామి ఆలయాలు కూడా దర్శించుకోవచ్చు.రోజూ స్వామికి త్రికాల సంధ్య పూజలు జరుగుతాయి.ఆదివారాలలో విశేషమైన అభిషేకాలు జరుగుతాయి.ప్రతి ఏడాది వైశాఖ మాసంలో స్వామివారికి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. నంకూడా పొన్నూరు భావనారాయణ స్వామిని దర్శించుకుందాం. నమో నారాయణాయ!

# మహాశివుడి కైలాసం అసలు పేరేంటి? - ఆ పేరెలా వచ్చింది?

మహాశివుడి కైలాసం గురించి అందరికీ తెలుసు పార్వతీ పరమేశ్వరుల నిలయం కైలాస పర్వతమే అని పురాణాలు చెబుతున్నాయి. శివయ్య చరిత్ర గురించి తెలిసిన వారికీ, విఘ్నేశ్వరుని చరిత్ర తెలిసిన వారికి కైలాసం గురించి తెలుసు.గజాననుడి ఉదరం నుంచి బటకు వచ్చిన పరమేశ్వరుడు కైలాసం వచ్చినప్పుడు, బాల గణపతి కైలాసానికి కాపలా ఉండడం అందరికీ తెలిసిందే.ఇంకా, చాలా పురాణాల్లో కూడా ఈ కైలాసం ప్రసక్తి ఉంది. వరాహాది పురాణాలతోపాటు పలు కావ్యాల్లో కూడా ఈ కైలాస పర్వత ప్రస్తావన అగుపిస్తుంది. వాల్మీకి రాసిన రామాయణంలోని కిష్కింధకాండలో కూడా ఉంది. సీత జాడ కోసం చేపట్టిన అన్వేషణలో భాగంగా సుగ్రీవుడు తన వానరసేనను నలు దిక్కులా పంపిస్తాడు.ఈ క్రమంలో ఉత్తరదిశగా వెళ్లాల్సిన సేనకు ఆ ప్రాంతం గురించి వివరిస్తున్న సందర్భంలో కైలాస పర్వతం గురించి కూడా ప్రస్తావించాడు.ఇంకా, మహా భారతంలో పాండవులు చేపట్టిన గంధ



మాదన యాత్ర సమయంలో,ఇంకా పలు సందర్భాల్లో కైలాసం గురించిన ప్రస్తావన ఉంది. మహాభారతంలో కైలాస పర్వతాన్ని "హేమకూటం"అనిసంబోధించారు. మరికొన్ని పురాణాల్లో "గణ పర్వతం",ఇంకొన్ని పురాణాల్లో "రత్నాద్రి" అనే పేరుతోనూ ప్రస్తుతించారు. మహాకవి కాళిదాసు రాసిన ప్రసిద్ధ కావ్యం "మేఘదూతం"లో కైలాస పర్వతం ఖ్యాతిని వివరించాడు. కైలాస పర్వతం వద్ద రాక్షసులు ఘోర తపస్సు చేశారని పురుణాలు చెబుతున్నాయి. త్రేతాయుగంలో రావణాసురుడు,భస్మాసురుడు, కృతయుగంలో మాంధాత వంటి అసురులు పరమేశ్వరు డిని ప్రసన్నం చేసుకునేందుకు కైలాస పర్వత ప్రాంతంలో తపస్సు చేశారట .ద్వాపర యుగంలో మహామహులు కైలాస పర్వతాన్ని సందర్శిం చారట.శ్రీకృష్ణుడితోపాటు అర్జునుడు, వ్యాసమ హర్షి, భీముడు కైలాసం వెళ్లారట.మరి, ఇంతకీ కైలాసానికి ఆ పేరు ఎలా వచ్చింది?

అంటే, వరాహ పురాణంతోపాటు పలు పురాణాలు చాలా చక్కగా వివరించాయి. భూమిపైనా, నీటిలోనూ స్థితమైన దాన్ని "కేలాస" అంటారు. ఈ కేలాస అనే పదానికి "స్ఫటిక" అనే అర్థం కూడా ఉంది. అంటే హిమాలయ పర్వతాల పైన మంచు స్ఫటిక రూపంలో ఉంటుంది కాబట్టి, ఆ ప్రాంతానికి "కేలాస" అన్నారు. కాల క్రమంలో అది "కైలాసం" అనే పేరు స్థిరపడిందని పండితులు ప్రహ్లాద్ వివరించారు.

# చేదుగా ఉండే ఈ ఆహారాలను దూరం పెట్టకండి.. వీటితో ఎన్నో లాభాలు ఉంటాయి..!

ప్రస్తుత తరుణంలో చాలా మంది కేవలం తీపి రుచికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. తీపి పదార్థాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. అందుకనే ఇతర రుచులు ఉండే ఆహారాలను తక్కువ తింటుంటారు. అయితే వాస్తవానికి తీపి పదార్థాలను అతిగా తినడం మంచిది కాదు. ఆయుర్వేదం కూడా రోజూ మనం అన్ని రకాల రుచులు కలిగిన ఆహారాలను తినాలని చెబుతుంటుంది. కనుక అన్ని రుచులను మనం ప్రతి రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొందరు చేదు రుచిని పక్కన పెడుతుంటారు. చేదుగా ఉండే ఆహారాలను కనీసం ముట్టుకోరు. కానీ వీటిని తింటే అనేక ప్రయోజనాలు కలుగు తాయని ఆయుర్వేదం చెబుతోంది. చేదుగా ఉండే ఆహారాలను కూడా తరచూ తినాల్సి ఉంటుంది. ఈ పదార్థాలు మనకు కలిగే పలు వ్యాధులను నయం చేస్తాయి. ప్రస్తుత తరుణ ంలో చాలా మంది కేవలం తీపి రుచికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. తీపి పదార్థాలు అం టే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. అందుకనే ఇతర రుచులు ఉండే ఆహారాలను తక్కువ తింటుంటారు.

**ఉసిరికాయలు..**

ఉసిరికాయలు అంటే చాలా మందికి ఇష్టమే. చాలా మంది నేరుగా వీటిని తింటుంటారు. కొందరు వీటితో పులిహోర, పచ్చడి, పప్పు వంటివి చేస్తుంటారు. అయితే ఉసిరికాయల్లో సహజంగానే పులుపు అధికంగా ఉంటుంది.



కానీ వాస్తవానికి ఇవి కాస్త చేదు రుచిని కూడా కలిగి ఉంటాయి. కనుక ఉసిరికాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. దీని జ్యూస్‌ను కూడా తాగవచ్చు. ఉసిరికాయల్లో విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఉసిరికాయలు యాంటీ ఏజింగ్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకుంటే చర్మ కాంతి పెరుగుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. కలబంద రసం కూడా కాస్త చేదు రుచిని కలిగి ఉంటుంది. కనుక దీన్ని కూడా ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది.

**కలబంద, పసుపు..**

కలబందలో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కలబంద రసాన్ని తాగుతుంటే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

ఇక పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తుంటాం. ఇది కూడా చేదు రుచినే కలిగి ఉంటుంది. పసుపుతో టీ తయారు చేసి తాగవచ్చు. లేదా పాలలో పసుపు కలిపి తాగవచ్చు. పసుపులో యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. పసుపులో ఉండే కర్ క్యుమిన్ అనే సమ్మేళనం రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

**వేపాకులు..**

వేపాకులు చేదుగా ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ వీటిని కూడా తరచూ తినాలి. ముఖ్యంగా రోజూ ఉదయాన్నే పరగడుపునే వేపాకులను తింటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. చర్మం ఆరోగ్యంగా ఉండడంతో పాటు షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. కాకరకాయ కూడా చేదుగా ఉంటుందనే విషయం తెలిసిందే. దీన్ని తీసుకుంటున్నా కూడా షుగర్, కొలెస్ట్రాల్, అధిక బరువును తగ్గించుకోవచ్చు. దీంతో బీపీ కూడా అదుపులోకి వస్తుంది. ఇక చేదుగా ఉండే మరొక పదార్థం మెంతులు. వీటిని రాత్రి పూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. అనేక రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా పలు రకాల చేదు ఆహారాలను తరచూ తింటుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# అనేక వ్యాధులను తగ్గించే కరక్కాయ.. దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

ఆయుర్వేదంలో త్రిఫలాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్న సంగతి తెలిసిందే. త్రిఫలాలు అంటే.. కరక్కాయ, తానికాయ, ఉసిరికాయ లను త్రిఫలాలుగా పిలుస్తారు. ఈ మూడింటినీ సమ పాళ్లల్లో కలిపి తయారు చేసిన త్రిఫల చూర్ణాన్ని ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఆయుర్వేదంలో త్రిఫలాల కు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్న సంగతి తెలిసిందే. త్రిఫలాలు అంటే.. కరక్కాయ, తానికాయ, ఉసిరికాయలను త్రిఫలాలుగా పిలుస్తారు. ఈ మూడింటినీ సమ పాళ్లల్లో కలిపి తయారు చేసిన త్రిఫల చూర్ణాన్ని ఔషధంగా ఉపయోగిస్తుంటారు. అయితే త్రిఫలాల్లో ఒకటైన కరక్కాయను నేరుగా తీసుకోవచ్చు. దీన్ని త్రిఫల చూర్ణంలో భాగం చేయాల్సిన పనిలేదు. కరక్కాయను పొడి చేసి నేరుగా తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పలు రకాల వ్యాధులను తగ్గించేందుకు కరక్కాయ ఎంతగానో పనిచేస్తుంది. కరక్కాయను ఏ విధంగా ఉపయోగిస్తే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**జీర్ణ వ్యవస్థకు..**

కరక్కాయను తినడం వల్ల మన జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కరక్కాయ జీర్ణక్రియను పెంపొందిస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కరక్కాయ సహజసిద్ధమైన డిటాక్సిఫైర్‌లా పనిచేస్తుంది.



శరరీంలోని వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతుంది. దీని వల్ల అనేక రోగాల బారి నుంచి బయట పడవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు. కరక్కాయను తరచూ తీసుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు, క్రిములకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

**వాపులు, నొప్పులు..**

కరక్కాయలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ లేదా గౌట్ ఉన్నవారికి కరక్కాయ ఎంతగానో మేలు చేస్తుంది. ఆయా వ్యాధుల నుంచి బయట పడవచ్చు. కరక్కాయ మన శ్వాసకోశ వ్యవస్థకు కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది దగ్గు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. వాపుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. దీంతో ముక్కు దిబ్బడ కూడా తొలగిపోతుంది. కరక్కాయ మన హృదయ సంబంధ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. దీంతో శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె కండరాలు బలంగా మారుతాయి. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

**లివర్ ఆరోగ్యానికి..**

కరక్కాయ లివర్ ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుంది. లివర్ శుభ్రంగా మారేలా చేస్తుంది. దీన్ని తింటుంటే లివర్‌లోని వ్యర్థాల, టాక్సిన్లు బయటకుపోతాయి. ఫ్రీ ర్యాడికల్స్, టాక్సిన్ల వల్ల లివర్‌కు కలిగే నష్టం నివారించబడుతుంది. అలాగే చర్మాన్ని సంరక్షించే గుణాలు కూడా కరక్కాయలో ఉంటాయి. మొటిమలు, గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలను కరక్కాయ తగ్గిస్తుంది. కరక్కాయలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ఇలా కరక్కాయతో మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని పొడిగా చేసి కూడా ఉపయోగించవచ్చు. లేదా చిన్న ముక్కను నోట్లో వేసుకుని చప్పరిస్తూ రసం మింగవచ్చు. ఇలా కరక్కాయను తీసుకుంటే పైన తెలిపిన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ కొత్త ఏడాదిలో ఈ తప్పులు మాత్రం అస్సలు చేయకండి!

కొత్త ఏడాది వస్తోందంటే చాలు.. మనలో చాలామంది ఏవేవో తీర్మానాలు చేసేస్తూంటాం. జనవరి మొదలు ఇది చేసేద్దాం.. అది చేసేద్దాం అని ఎన్నో కలలు, దృఢ నిర్ణయాలు తీసుకుంటాం. అయితే వాటిల్లో 80 శాతానికిపైగా నిర్ణయాలు మొదటి నెల ముగిసేలోగానే అటకెక్కేస్తాయి. కొత్త ఏడాది వస్తోందంటే చాలు.. మనలో చాలామంది ఏవేవో తీర్మానాలు చేసేస్తూంటాం. జనవరి మొదలు ఇది చేసేద్దాం.. అది చేసేద్దాం అని ఎన్నో కలలు, దృఢ నిర్ణయాలు తీసుకుంటాం. అయితే వాటిల్లో 80 శాతానికిపైగా నిర్ణయాలు మొదటి నెల ముగిసేలోగానే అటకెక్కేస్తాయి. అలాంటి వాటిల్లో డబ్బులు ఆదా చేయాలనేది కూడా ప్రధానంగా ఉంటుంది. కానీ ఖర్చు చేసే విషయంలో మాత్రం వెనక్కి తగ్గం. అలా అదనపు ఆదాయం, ఖర్చుల నియంత్రణలో క్రమశిక్షణ పాటించకపోతే ఇబ్బందులు తప్పవు. అందుకే ఈ నూతన సంవత్సరంలో ఈ పొరపాట్లు అస్సలు చేయకండి.

**ప్లానింగ్‌పై అశ్రద్ధా..**

ప్రతీ ఒక్కరికీ ప్లాన్ తప్పక అవసరం. ఈ ఏడాది ప్రపంచమంతటా ఉద్యోగ కోతలు, మాంద్యం, ద్రవ్యోల్బణమే. ఏ రంగం లో పనిచేస్తున్నా.. వీటి ప్రభావం నుంచి బయట పడే అవకాశం మాత్రం లేదు. అందుకే వచ్చే ఏడాది ఆరంభంలో మనం చేసే కొద్దిపాటి ప్లానింగ్ మనల్ని, మన కుటుంబ సభ్యుల్ని కాస్త నిబ్బరం గా ఉంచుతుంది. చక్కని ఆర్థిక ప్రణాళికతో రాబోయే సమస్యల్ని సులభంగా అధిగమించవచ్చు.

**బీమా కవరేజీ**

ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని దుస్థితిలో ఇప్పుడు మానవ జాతి పడిందంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. ఆరోగ్యంగానే ఉన్నాం.. ఏమవుతుందిలే అన్న దీమా అస్సలు పనికిరాదు. కరోనా దెబ్బకు ఎంతోమంది మంచంపట్టారు. అందుకే ఆరోగ్య బీమాలు తప్పనిసరి. ముఖ్యంగా ఫ్యామిలీ ఫ్లోటర్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని కనీసం పది లక్షలకైనా తీసుకోవాలి. జీవిత బీమా విషయంలో కూడా అజాగ్రత్త వద్దు. మనీబ్యాక్ గురించి వెంపర్లాడకుండా ప్యూర్ టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. మీ ఏడాది జీతానికి పదిరెట్ల కవరేజీ ఉండేలా చూసుకోండి. అంటే మీకు ఏడాదికి రూ.6 లక్షల జీతం ఉంటే.. రూ.60 లక్షలకు పాలసీ తీసుకోండి.

**అత్యవసర నిధి**

గడిచిన 2–3 ఏండ్లుగా ప్రతీ ఒక్కరి ఆదాయంలోనూ ఒడిదుడుకులు సాధారణమైపోయాయి వ్యయ నియంత్రణలో భాగంగా సంస్థలు ఉద్యోగులను తొలగిస్తుండగా, మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితితో వ్యాపారాలు మందగించిన పరిస్థితి. అందుకే 6 నెలలకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. నెలనెలా ఇంత మొత్తం ఖచ్చితంగా ఉండి తీరాల్సిందే అని అనుకునేంత నగదునైనా సరే పక్కన ఉంచుకోండి. దీనివల్ల ఆకస్మిక ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కుతాం.

**ఆర్థిక క్రమశిక్షణ**

ఆర్థిక క్రమశిక్షణ అందరికీ తప్పనిసరి. అదుపు తప్పిన ఖర్చులు పతనానికే దారితీస్తాయి. మితిమీరిన రుణాలు మిమ్మల్ని అప్పుల ఊబి లోకి దింపడమేగాక, మీ రుణ చరిత్రనూ మసకబారుస్తాయి. ముఖ్యంగా క్రెడిట్ స్కోర్ రిస్కులో పడుతుంది. అయితే అప్పుల బాధ, క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్స్, ఈఎంఐ బౌన్సులు లేకపోతే క్రెడిట్ స్కోర్ సురక్షితమే. కానీ ఈ స్కోర్ పడిపోతూ వస్తోందంటే.. మీలో ఆర్థిక క్రమశిక్షణ కట్టు తప్పుతోందని అర్థం. అందుకే కనీసం మన క్రెడిట్ స్కోర్ 800కంటే పైనే ఉండేలా చూసుకోవాలి. ఎంత ఎక్కువగా ఈ స్కోర్ ఉంటే.. అంత ఈజీగా, తక్కువ వడ్డీరేట్లకే మనకు రుణాలు లభిస్తాయని అర్థం.

**ఇంటి కొనుగోలు**

నూతన సంవత్సరంలో సొంతింటి కల సాకారాన్ని కూడా లక్ష్యంగా పెట్టుకోవచ్చు. అదనపు ఆదాయాలపై దృష్టిపెట్టి ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకెళ్లండి. అయితే స్థోమతకు మించి ఇండ్ల కొనుగోళ్లకు దిగడం ప్రమాదకరం. మీ బడ్జెట్‌లో కొనుక్కోవడం ఉత్తమం. ఇక గత ఆరు నెలల్లో ఆర్బీఐ 2.25 శాతం వడ్డీరేట్లను పెంచింది. దీంతో ఇప్పటికే ఇండ్ల రుణాలు తీసుకున్నవారిపై పెను భారమే పడింది. అయితే మీ హౌజింగ్ లోన్ టెన్యూర్ ఎంత పెరిగిందో ఒక్కసారి చెక్ చేసుకోండి. పెరిగిన భారం తగ్గించుకోవడానికి సాధ్యమైనంత వరకు ప్రీ–పేమెంట్స్ చేయండి.

**పెట్టుబడులుజి**

మనం ఖర్చు చేయగా మిగిలిన ఎంతోకొంత మొత్తాలను పెట్టుబడులుగా పెడ్తూంటాం. అయితే రియల్ రేట్ ఆఫ్ రిటర్న్ ఎంత ఉందో ఎప్పుడైనా గమనించారా? ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా ఏడాదికి 8 శాతం వడ్డీ లభిస్తోందని అనుకుందాం. ఇందులో నుంచి ద్రవ్యోల్బణం కింద 6 శాతం తీసేయాల్సి ఉంటుంది. పైన చెప్పిన పరిస్థితుల్లో రియల్ రేట్ ఆఫ్ రిటర్న్ కేవలం 2 శాతం మాత్రమే. అందుకే ఇన్‌ఫ్లేషన్‌ను బీట్‌చేసేలా రిటర్నులు ఉండాలి. ఇందుకోసం మన వయస్సు ఆధారంగా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులను పెట్టడం లాభదాయకం.

# ధ్రువ ప్రాంతాల్లోనే ఓజోన్ పొర ఎందుకు క్షీణిస్తోంది.. కారణమిదే!

ఈ విశ్వం అనంతమైనదని మనకు తెలుసు. కోటానుకోట్ల గ్రహాలు అందులో తేలుతూ ఉంటాయనీ తెలుసు. కానీ ఇప్పటివరకూ వాటిలో.. ఎక్కడా బుద్ధిజీవులు ఉన్నట్టు శాస్త్రవేత్తలు నిరూపి ంచలేకపోయారు. ఇంత ప్రత్యేకత పుడమికే ఎందుకు ఉంది? ఈ విశ్వం అనంతమైనదని మనకు తెలుసు. కోటానుకోట్ల గ్రహాలు అందులో తేలుతూ ఉంటాయనీ తెలుసు. కానీ ఇప్పటివరకూ వాటిలో ఎక్కడా బుద్ధిజీవులు ఉన్నట్టు శాస్త్రవేత్తలు నిరూపించలేకపోయారు. ఇంత ప్రత్యేకత పుడమికే ఎందుకు ఉంది? అన్న ప్రశ్నకు 'రేర్ ఎర్త్ హైపోథిసిస్' అనే సిద్ధాంతం జవాబు చెబుతుంది. జీవం ఏర్పడటానికీ, తెలివితేటలు సంతరించుకోవడానికీ, మనుగడ కొనసాగించడానికీ చాలా సంక్లిష్టమైన వాతావరణం కావాలి. ఏదో ఒక్క పరిస్థితి అనుకూలించినంత మాత్రాన ఇది జరగదు. సూర్యుడి నుంచి భూమి ఉండే దూరం, ఆ భూమి వాలుగా తిరగడం, గురుత్వాకర్షణ శక్తి, ఇక్కడి నేల తీరు, నీటి లభ్యత, వాయువుల శాతం అన్నీ కలిసి అరుదైన జీవులు బతికేందుకు కావాల్సిన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. ఈ పరిస్థితులలో ఓ ముఖ్యమైన వ్యవస్థ– ఓజోన్ పొర. ఈ రక్ష ఛత్రం లేకపోతే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు మనను తాకుతాయి. నిలువునా దహించేస్తాయి. భూమి నిలువెల్లా మండిపోతుంది. సున్నితమైన మనుషుల చర్మాల మీద ఆ ప్రభావం మరింత ప్రతికూలం. ఒక్కమాటలో చెప్పాలంటే వెల్డింగ్ మంట కింద నేరుగా నిలబడినట్టే! తల్లి గర్భంలోని మాయపొరలా మనల్ని సంరక్షిస్తున్న ఆ ఓజోన్ పొరకు మన చేజేతులారా చిల్లులు పెట్టేస్తున్నాం. ఇది కచ్చితంగా మానవాళి స్వయంకృతాపరాధమే! ఓజోన్ అనే మాట మనకు కొత్త కాదు. ఓ నలభై ఏళ్ల నుంచి రకరకాల కథనాలు వింటూనే ఉన్నాం. ఓజోన్ పొర చిల్లుపడిందనీ, దానికి మానవ తప్పిదాలే కారణాలనీ చదువుతున్నాం. కొన్ని పరిశ్రమలు, కొద్ది దేశాలు కారణంగానే ఇలా జరిగిందన్న బలమైన అభిప్రాయం ఏర్పడింది. కానీ, ఇంట్లో మన మానాన మనం టీవీ చూస్తూ, పని సాగిస్తూ, వంట చేస్తూ, పడుకుంటూ బుద్ధిగా, భద్రంగా ఉండే మన చర్యలు నేరుగా ఆ ఓజోన్ పొరకు చిల్లు పెడుతున్నాయంటే నమ్మలేం, ఒప్పుకోం! కానీ ఇది నిజం. సమష్టిగానూ, ప్రత్యక్షంగానూ మనం చేసే చాలా పనులు ఓజోన్ పొరకు విఘాతం కలిగిస్తున్నాయి. ఈ విషయం గురించి మరింత ప్రచారం చేసేందుకే ఏటా సెప్టెంబరు 16న 'ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు.

**సంతృప్తికరమైన గతం!**

1970లలో కొంతమంది శాస్త్రవేత్తల పరిశోధనతో ఈ ప్రయాణం మొదలైంది. అప్పటికే నిత్యజీవితంలో భాగమైపోయిన 'సీఎఫ్‌సీ' అనే వాయువులు నేరుగా వాతావరణంలోకి కలిసిపోయి, ఓజోన్ పొర వరకూ వెళ్తున్నాయనీ అక్కడి ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేస్తున్నాయని వారు కనుగొన్నారు. ఈ విషయాన్ని పరిశోధించిన కొందరికి నోబెల్ బహుమతి దక్కింది. ఈ విషయాన్ని అటు ప్రభుత్వాలు ఇటు పర్యావరణవేత్తలు తీవ్రంగా పరిగణించడంతో ఓజోన్ పొరకు విఘాతం కలిగించే రసాయనాలను నియంత్రించాలనే ఆచరణ మొదలైంది. 1987లో కెనడాలోని మాంట్రియల్ నగరంలో జరిగిన 'ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం' సమావేశంలో కార్యాచరణకు ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే, చాలామందికి ఐక్యరాజ్యసమితి పరిధుల మీదా, ప్రభావం మీదా తీవ్రమైన అపనమ్మకాలు ఉంటాయి. ఈ మాంట్రియల్ ప్రొటోకాల్‌ను అందుకు జవాబుగా భావిస్తుంటారు. కానీ, ఈ విషయంలో అందుకు భిన్నంగా జరగడం విశేషం. ఐరాస సభ్యదేశాలన్నీ ఒక్కతాటి మీదకు రావడమే కాకుండా నాటి ఒప్పందాన్ని చాలా నిబద్ధతతో అమలు చేశాయి. 1980లలో కనిపించిన ఓజోన్ పొర చిల్లు చాలావరకు పూడుకుపోవడమే ఇందుకు నిదర్శనం. 1987 సెప్టెంబర్ 16 నాడు ఈ మాంట్రియల్ ఒప్పందానికి నాంది పలికారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఏటా అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుతున్నారు.

**వెంటాడే శత్రువు సీఎఫ్‌సీ**

రిఫ్రిజిరేటర్లను కనిపెట్టిన కొత్తలో వాటిలో పదార్థాలను చల్లబరిచేందుకు అమోనియా, మీథేన్, సల్ఫర్ డయాక్సైడ్ లాంటి వాయువులను ఉపయోగించేవారు. వీటివల్ల అగ్ని ప్రమాదాలు జరగడం, ఫ్రిజ్‌లో పెట్టిన పదార్థాలు వాసన రావడం లాంటి సమస్యలు ఉండేవి. ఇందుకు విరుగుడుగా క్లోరిన్, ఫ్లోరిన్, కార్బన్ అణువులను కలిపిన సీఎఫ్‌సీలను రూపొందించారు. వీటి తయారీ తేలిక, ప్రమాదాలు తక్కువ. కాబట్టి 1930ల నుంచి విచ్చలవిడిగా వీటి వాడకం మొదలైంది. ఈ సీఎఫ్‌సీకి హైడ్రోజన్ కలిపితే వచ్చే హెచ్‌సీఎఫ్‌సీలు కూడా వినియోగంలోకి వచ్చాయి. ఓ రకంగా వీటి ఆవిష్కరణ సంచలనమే. ఎయిర్ కండిషనర్ లాంటి పరికరాల పనితీరును అవి మార్చేశాయి. సీఎఫ్‌సీ అంటే కేవలం ఒకే పదార్థం కాదు ఇందులో చాలా రకాలుంటాయి. వీటి అణువుల కలయికలో మార్పులు, చేర్పులు చేస్తూ క్లోరోడైఫ్లోరోమీథేన్, క్లోరోఫ్లోరోమీథేన్, బ్రోమోక్లోరోడైఫ్లోరోమీథేన్ ఇలా రకరకాల రసాయనాలను సృష్టించారు. వీటి వాడకం కేవలం ఫ్రిజ్‌లు, ఏసీలకు మాత్రమే పరిమితం కాలేదు. మంటలను ఆర్పేందుకు, ప్యాకింగ్ చేసేందుకు,



యంత్రాలను శుభ్రం చేసేందుకు ఇలా చాలా సందర్భాలలో వినియోగించడం మొదలుపెట్టారు. ఫోమ్ తరహా నిర్మాణం ఏర్పడేందుకు (బ్లోయింగ్ ఏజెంట్), బాటిల్ లోపల ఉన్న ద్రవం వాయువు రూపంలో బయటికి వచ్చేందుకు (ఏరోసోల్) సీఎఫ్‌సీలను విచ్చలవిడిగా వాడేశారు. దీనర్థం మన పరుపుల్లో వాడే ఫోమ్, డియోడరెంట్లకి వాడే స్ప్రే, కుర్చీలకు వాడే ప్లాస్టిక్ అన్నిటిలోనూ సీఎఫ్‌సీ ఉండేదన్నమాట. ఇంత అమాయకంగా కనిపిస్తూ, విశ్వవ్యాప్తం అయిపోయిన సీఎఫ్‌సీలు ఓజోన్‌కు చిల్లుపెడతాయనే ఆవిష్కరణ ప్రపంచానికి ఓ షాక్!

**అనూహ్యమైన నష్టం!**


1980ల నాటికి సీఎఫ్‌సీలతో తయారయ్యే పదార్థాలు కొన్ని లక్షల టన్నులకు చేరుకున్నాయి. ఇవి ఓజోన్ పొరను విచ్ఛిన్నం చేస్తాయనే వాదన ఆశ్చర్యంగా ఉండవచ్చు కానీ జరిగింది అదే. సీఎఫ్‌సీ అణువులు భూమి ఉపరితలాన్ని చేరుకోగానే, సూర్యరశ్మి వల్ల అందులోని క్లోరిన్ అణువు విడిపోతుంది. ఇక ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ అణువుల కలయిక . సీఎఫ్‌సీ నుంచి విడిపో యిన క్లోరిన్ అణువు, లోని ఒక ఆక్సిజన్ కణంతో కలుస్తుంది. దాంతో $O_3$ కాస్తా 02 గా మారిపోయి వాతావరణంలో కలిసిపోతుంది. ఇది ఒకసారి జరిగితే పెద్ద సమస్య కాకపోవచ్చు. మళ్లీ మళ్లీ క్లోరిన్ అణువు విడిపోవడం, అక్కడ ఉన్న ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేయడం ఇలా దాదాపు లక్షసార్లు జరుగుతుందట. అంటే! ఒకే ఒక్క సీఎఫ్‌సీ అణువు వల్ల లక్ష ఓజోన్ అణువులు నాశనం అయిపోతాయి. సీఎఫ్‌సీల కోసం వాడే మరో రసాయనమైన బ్రోమిన్ మరింత ప్రమాదకరమని చెబుతారు. ఇక్కడ మనం గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే ఓజోన్ పొర అని పేరు ఉన్నంత మాత్రాన అది వ్యాపించి ఉన్నంతమేరా దట్టంగా ఓజోన్ అణువులు ఉంటాయని కాదు. అవి ఆ పొరలో తేలుతూ ఉంటాయంతే! ఓ 15 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఆ పొరలోని ఓజోన్ అణువులను కనుక దగ్గరికి నొక్కితే కేవలం మూడు మిల్లీమీటర్ల మందాన మాత్రమే ఆ పొర ఉంటుంది. దీన్నిబట్టి అవి ఎంత అపురూపమో అర్థమవుతుంది.

**నిరంతరం యుద్ధం!**

1970ల నాటికి కానీ సీఎఫ్‌సీల వల్ల జరిగే హాని గురించి లోకానికి తెలియలేదు. అప్పటికే ఆ సాంకేతికతతో వాడే కొన్ని లక్షల ఫ్రిజ్‌లు, ఏసీలు లోకాన్ని ముంచెత్తాయి. పైగా సీఎఫ్‌సీలతో రూపొందించిన పాత వస్తువులను రీసైకిల్ చేసినప్పుడు కూడా కొంత నష్టం జరుగుతుంది. అందుకే ఈ రసాయనాలను పూర్తిగా నిషేధించిన తర్వాత కూడా వాటి ప్రభావం మరో 50 ఏళ్ల వరకూ ఉంటుందని అంచనా. పైగా ఈ సీఎఫ్‌సీ సాంకేతికత మీద ఆధారపడే డ్యూపాంట్ లాంటి కొన్ని సంస్థలు మొదట్లో తమ ఉత్పత్తులు హానికరమనే విషయాన్ని ఒప్పుకోలేదు. కానీ, ఓజోన్ పొర ఎన్నడూ లేనంత దారుణంగా పలచబడిందనే శాస్త్రవేత్తల హెచ్చరికతో ఐరాసలోని సభ్యదేశాలు మాంట్రియల్ ఒప్పందానికి సిద్ధపడక తప్పలేదు. ఆ తర్వాత క్యోటో ప్రొటొకాల్, కిగాలి అమెండ్‌మెంట్ లాంటి మరిన్ని ఒప్పందాలతో సీఎఫ్‌సీ, హెచ్‌సీఎఫ్‌సీ, (hydrochlorofluorocarbons)ల మీద ఉక్కుపాదం మోపాయి. ఇదంతా ఒక్కరోజులో జరిగింది కాదు. అలా సాధ్యమూ కాదు. కొన్ని దశాబ్దాల మేర పరుచుకున్న ప్రయాణమిది. ఇప్పటికీ అనధికారికంగా చైనాలో వీటి వినియోగం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. వైద్యం లాంటి అత్యవసర పరిస్థితుల్లోనూ వీటి వినియోగం ఉంది. కానీ, మునుపటితో పోలిస్తే వాటి ఉనికి దాదాపు 99 శాతం తగ్గిపోయినట్టు గణాంకాలు చెబుతున్నాయి.

**ఓజోన్ పల్చబడితే..**

సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి రక్షించే ఓజోన్ పొర కనుక పల్చబడితే భూమ్మీద ఉన్న సకల జీవరాశుల మీదా కచ్చితమైన, స్పష్టమైన ప్రభావం ఉంటుంది. మనుషులలో ఇది చర్మవ్యాధులు, క్యాన్సర్, శుక్లాలు, కంటిచూపు కోల్పోవడం, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం లాంటి సమస్యలకు దారితీస్తుంది. ఎలాంటి రక్షణా లేని జంతువుల శరీరాల మీద దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. నీటిలో తేలియాడే చిన్న నాచులాంటి పదార్థాలను 'ఫైటోప్లాంక్టన్' అంటారు. చిన్న చేపలు వీటిని తినే బతుకుతాయి. వాటిని తిని పెద్ద చేపలు ఇలా సముద్ర జీవుల ఆహార వలయానికి ఈ ఫైటోప్లాంక్టన్స్ చాలా కీలకం. అతినీలలోహిత కిరణాలు వీటిని నాశనం చేస్తాయి. ఫలితంగా సముద్రంలో జీవరాశి తగ్గిపోతుంది. చెట్ల మీద అతినీలలోహిత కిరణాల ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. ఆకుల పరిమాణం తగ్గిపోవడం, అవి సూర్యరశ్మి నుంచి ఆహారం తయారుచేసుకోలేకపోవడం కనిపిస్తుంది. పూలు, పండ్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. త్వరగా చీడపీడలకు




గురవుతాయి. ఓజోన్ పొర పల్చబడటం వల్ల కలిగే నష్టాల జాబితా చాలా పెద్దదే. ఒక్కమాటలో చెప్పాలంటే మాత్రం అది ప్రాణాంతకం!

**అయినా మనిషి మారలేదు!**

సీఎఫ్‌సీలను నిషేధించేసినంత మాత్రాన, ఓజోన్ పొర క్షేమంగా ఉన్నట్టు కాదు. తెలిసో, తెలియకో, పట్టించుకోకనో మనం చేసే పనులు, వాడే ఉత్పత్తులు నేరుగా ఓజోన్ పొరకు ఎక్కుపెడుతున్నాయి. ఉదాహరణకు క్లోరిన్ వాడకం! నీళ్లలో బ్యాక్టీరియాను చంపడం దగ్గర నుంచీ, కాగితం తయారీ వరకూ చాలా చోట్ల క్లోరిన్ ఉపయోగిస్తారు. నిస్సందేహంగా ఇది పర్యావరణానికి ప్రమాదకరమే. ఇక బ్రోమిన్ పరిస్థితి కూడా ఇంతే! రంగులు, పురుగుమందులు, మందులు లాంటి ఉత్పత్తుల్లో బ్రోమిన్ వాడకం విచ్చలవిడిగా కనిపిస్తుంది. ఇప్పటి ఏసీలలో, ఫ్రిజ్‌లలో సీఎఫ్‌సీలు లేవని సంబరపడిపోవడానికి వీల్లేదు. వాటిని విచ్చలవిడిగా వాడటం వల్ల చాలా కరెంటే ఖర్చవుతుంది. మరి ఆ విద్యుత్తును ఎలా ఉత్పత్తి చేస్తున్నాం? ఇప్పటికీ లోకంలో 80 శాతం విద్యుత్తు బొగ్గు, గ్యాస్ లాంటి పరిమిత వనరుల నుంచే తయారుచేస్తున్నారు. వీటిని విద్యుత్తు కిందకి మార్చే ప్రక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు అంతులేనంతగా వెలువడుతున్నాయి. ఓజోన్ పొరకు చిల్లు పెడుతున్నాయి. డియోడరెంట్ల నుంచి పురుగుమందుల వరకూ' ఏరోసోల్' అనే సాంకేతికత మీదే ఆధారపడుతున్నాం. ఇలా బటన్ నొక్కగానే, అలా ద్రవం బయటకు చిమ్మాలని మన అంచనా. కానీ, ఈ ప్రక్రియ కోసం చాలా హానికారక రసాయనాలను వాడతారని గమనించం. అంతేకాదు. బాటిల్ నుంచి బయటకు వచ్చిన సూక్ష్మమైన 'ఏరోసోల్స్' గాలిలో తేలియాడుతూ ఉంటాయి. సూర్యకాంతిని అడ్డుకోవడం నుంచి దుమ్మును చేర్చుకోవడం వరకూ ఇవి సవాలక్ష సమస్యలకు దారి తీస్తున్నాయి. రోజురోజుకూ మాంసాహారం పట్ల ఆసక్తి పెరిగిపోతున్నది. అప్పుడప్పుడు తినే అలవాటును మించి మాంసాహారాన్ని భుజిస్తున్నారు. కార్బన్ డై ఆక్సైడ్ కంటే ప్రమాదకరమైన నైట్రస్ ఆక్సైడ్, మీథేన్ పెరిగిపోవడానికి ఇది ముఖ్య కారణం. ఓ అంచనా ప్రకారం మనం ఉత్పత్తి చేస్తున్న మొత్తం నైట్రస్ ఆక్సైడ్‌లో 65 శాతం పశువుల పెంపకం నుంచే వెలువడుతున్నది.

**చిన్నచిన్న చర్యలతో చెక్!**

ఇంధన వనరుల్ని అది కరెంటు కావచ్చు, పెట్రోల్ కావచ్చు! ఎంత తక్కువగా వాడితే అంత మంచిది. చాలామంది బ్యాటరీ వాహనాలు వాడుతున్నాం కదా అని సంబరపడుతుంటారు. కానీ దాన్నికూడా విద్యుత్తుతో చార్జ్ చేయాల్సిందే కదా! ప్రభుత్వాలు సహజమైన లేదా తక్కువ రసాయనాలతో పనిచేసే ఉత్పత్తులను ప్రోత్సహించాలి. ఉదాహరణకు అయస్కాంత క్షేత్ర ఆధారంగా రూపొందించే రిఫ్రిజిరేటర్లలలో ఎలాంటి రసాయనం వాడాల్సిన పనీ లేదు. వాటికి విద్యుత్ కూడా చాలా తక్కువ ఖర్చవుతుంది. మన ఇళ్లలో వాసనలు పోయేందుకు, మరకలు వీడేందుకు ఘాటైన కెమికల్స్ వాడే అలవాటు పెరిగిపోయింది. వీటిలో క్లోరిన్ లాంటి పదార్థాలు చాలా ఎక్కువగా, ప్రమాదకర స్థాయిలో ఉండే అవకాశం ఉంది. వాడిపారేసే (సింగిల్ యూసేజ్) ఉత్పత్తుల వాడకం తగ్గించడం వల్ల వృథా తగ్గడమే కాకుండా, ప్లాస్టిక్ లాంటి పదార్థాల స్థాయి తగ్గుతుంది. భూమికి భారం, కష్టం ఉండవు. రంగులైనా, సుగంధ ద్రవ్యాలైనా, ఆహార పదార్థాలైనా% మన నిత్య జీవితంలో వాడే ప్రతి ఉత్పత్తీ వీలైనంత సహజంగా ఉండేట్లు చూసుకుంటే చాలు. మాంట్రియల్ ఒప్పందం పుణ్యమా అనిఐరాసలోని సభ్యదేశాలన్నీ తీసుకున్న చొరవ వల్ల 1990ల నాటికి ఓజోన్ పొర మళ్లీ పుంజుకోవడాన్ని గమనించారు. కానీ ఇంతకు ముందు అనుకున్నట్టు ఓసారి వాతావరణంలోకి చేరిన సీఎఫ్‌సీల ప్రభావం కొన్ని దశాబ్దాల వరకూ ఉంటుంది. అందుకే ఓజోన్ పొర ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడానికి మరో 50 ఏళ్లు పడుతుందని అంచనా! అది సాధ్యమా కాదా అన్నది మన చేతుల్లోనే ఉంది.

**ధ్రువ ప్రాంతాల్లోనే ఎందుకు?**


ఓజోన్ పొర అంటార్కిటిక్ దగ్గర మాత్రమే పల్చబడటం చూసి మొదట్లో ఇది సహజ పరిణామం అని వాదించేవారు. అక్కడ ఉండే ఉష్ణోగ్రతల వల్ల ఓజోన్ పొర కొంత పల్చబడే మాట వాస్తవమే. కానీ అక్కడ స్తబ్ధుగా, అతి శీతలంగా ఉండే వాతావరణంలో క్లోరిన్, బ్రోమిన్ల ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుం దని తేలింది. అంతేకాదు అక్కడి చీకటి వాతావరణంలో సీఎఫ్‌సీ అణువులు నెలల తరబడి పేరుకుని ఉంటాయి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఎప్పుడైతే ఒక్కసారిగా సూర్యరశ్మి వాటిని తాకుతుందో ఓ విస్ఫోటనం లాంటి చర్యకు దారితీస్తుంది. ఫలితంగా ఓజోన్ చిల్లు అక్కడే కనిపిస్తున్నది.

# సచిన్, రోహిత్ కాదు 'అత్యుత్తమ వన్డే క్రికెటర్' కోహ్లీనే




వన్డేల్లో అత్యుత్తమ ఆటగాడు ఎవరు?' అనే చర్చ ఎప్పటినుంచో నడుస్తోంది. సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్ విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ.. 'ఈ నలుగురిలో గ్రేటెస్ట్ ఎవరు?' అని తేల్చడం చాలా కష్టమని, ఎవరి కివారే గొప్పని కొందరు వాదించారు. అయితే.. ఆస్ట్రేలియా దిగ్గజం స్టీవ్ వా మాత్రం తన ఓటు కోహ్లీకే అంటున్నాడు. వన్డే క్రికెట్‌లో ఆల్ టైమ్ గ్రేట్ ఆటగాడు విరాటేనని కుండబద్దలు కొట్టేశాడీ ఆసీస్ మాజీ సారథి. అలాఅనీ అతడు రికార్డులు చూసి ఈ మాట చెప్పడం లేదు. కోహ్లీ ఆటను, ప్రతిభను, స్ఫూర్తినిచ్చే వ్యక్తిత్వాన్ని కలగలిపి ఈ ప్రకటన చేశాడు.ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్న విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటనను ఘనంగా ముగించాడు. వచ్చే వన్డే వరల్డ్ కప్‌తో కెరీర్ ముగించాలనుకుంటున్న విరాట్‌పై స్టీవ్ వా ప్రశంసలు కురిపిం చాడు. గురువారం యాషెస్ ట్రోఫీ ఆవిష్కరణ సమయంలో మీడియాతో మాట్లాడిన ఆసీసీ మాజీ కెప్టెన్ తనకు కోహ్లీ ఆట అంటే ఎంతో ఇష్టమని చెప్పాడు. 'నిలకడగా రాణించడం, పరుగులు సాధించాలనే ఆకలితో ఉండడం వంటి లక్షణాల ద్వారా కోహ్లీ ప్రపంచ క్రికెట్‌లో కొత్త ప్రమాణాలు నెలకొల్పాడు. ఒకతరంలో మాత్రమే కనిపించే క్రికెటర్లలో విరాట్ ఒకడు. అతడు అసాధారణ ప్రతిభావంతుడు. అందుకే అవకాశం దొరికితే కచ్చితంగా కోహ్లీ ఆట చూడండి' అని అభిమానులను కోరాడు స్టీవ్ వా.ప్రపంచానికి విరాట్, రోహిత్ రూపంలో ఇద్దరు గొప్ప వన్డే ప్లేయర్లను భారత్ అందించిందని స్టీవ్ వా అభిప్రాయపడ్డాడు. 'కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఆల్‌టైమ్ గ్రేట్ క్రికెటర్లు. అయితే.. హిట్‌మ్యాన్ కంటే కోహ్లీ ఇంకా గ్రేట్. వన్డే క్రికెట్‌లో అత్యుత్తమ ఆటగాడు అతడు. రోకో ఆట చూడాలని అందరూ ఆశపడుతారు. ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్ ప్రజలు కూడా వీరిద్దరు చెలరేగి ఆడడాన్ని ఆస్వాదిస్తారు. అయితే.. ప్రస్తుతం విరాట్, రోహిత్‌లు అన్ని మ్యాచ్‌లు ఆడడం లేదు' అని స్టీవ్ వా పేర్కొన్నాడు.సచిన్ కంటే ముందేరన్ మెషీన్‌గా అభిమానులకు సుపరిచితమైన కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటనలో రికార్డులు నెలకొల్పాడు. తన సుదీర్ఘ కెరీర్లో తొలిసారి వరుసగా రెండు వన్డేల్లో డకౌట్లతో నిరాశపరిచిన విరాట్.. సిడ్నీలో మాత్రం అలరించాడు. సూపర్ ఫిఫ్టీ బాదిన అతడు 50 ఓవర్ల ఫార్మాట్లో అత్యధిక పరుగులు సాధించిన రెండో క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. సిడ్నీ వన్డేలో 52 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద.. కుమార పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును బద్ధలు కొట్టాడీ స్టార్ క్రికెటర్.

# టీ20 క్రికెట్‌లో మోస్ట్ డేంజరస్ బ్యాటర్లు 30 బంతుల్లోపే సెంచరీలు



టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును సృష్టించిన ప్రపంచంలోని ఐదుగురు ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్స్ ఉన్నారు. ఈ జాబితాలోని టాప్ 3 బ్యాటర్లకు భారతదేశంతో లోతైన సంబంధం ఉంది. ఈ ఐదుగురు ప్రమాదకరమైన బ్యాటర్స్ క్రీజులో బ్యాటింగ్‌కు వచ్చినప్పుడల్లా, ప్రత్యర్థి జట్టు బౌలర్లు తేలిపోతుంటారు. ఈ జాబితాలోని ఒక బ్యాటర్ చాలా డంజరస్ ప్లేయర్ కూడా ఉన్నాడు. అతను కేవలం 27 బంతుల్లోనే సెంచరీతో చెలరేగిపోయాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును సృష్టించిన ప్రపంచంలోని ఆ ఐదుగురు తుఫాన్ బ్యాటర్లను పరిశీలిద్దాం..1. సాహిల్ చౌహాన్ (27 బంతుల్లో సెంచరీ): భారత సంతతికి చెందిన ఎస్టోనియన్ క్రికెటర్ సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. జూన్ 17, 2024న, సైప్రస్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ 27 బంతుల్లో సెంచరీ సాధించాడు. చౌహాన్ 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని స్ట్రైక్ రేట్ 351.21. చౌహాన్ ఇన్నింగ్స్‌లో 18 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. చౌహాన్ హర్యానాలోని మనక్‌పూర్ దేవీలాల్ గ్రామం (పింజోర్) నుంచి వచ్చాడు. ఫిబ్రవరి 19, 1992న జన్మించిన చౌహాన్ క్రికెట్ కెరీర్‌ను కొనసాగించడానికి ఎస్టోనియాకు వెళ్లాడు.2. ఉర్విల్ పటేల్ (28 బంతుల్లో సెంచరీ): 2024-25 సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%వాహీూ%) సీజన్‌లో గుజరాత్ తరపున ఆడుతున్నప్పుడు, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20ఐ మ్యాచ్‌లో భారత 26 ఏళ్ల తుపాన్ బ్యాటర్ ఉర్విల్ పటేల్ 28 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఒక భారతీయ బ్యాటర్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇది. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లోనే సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. 12 సిక్సర్లు, 7 ఫోర్లు బాదాడు. ఉర్విల్ పటేల్ ఒక భారతీయ క్రికెటర్, దూకుడుగా ఉండే కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ కం చురుకైన వికెట్ కీపర్. ఉర్విల్ పటేల్ గుజరాత్ తరపున దేశవాళీ క్రికెట్ ఆడుతాడు. %ఖూా% 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) తరపున 3 మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉర్విల్ పటేల్‌కు లభించింది. ఉర్విల్ పటేల్ అక్టోబర్ 17, 1998న గుజరాత్‌లోని మెహ్సానాలో జన్మించాడు.3. అభిషేక్ శర్మ (28 బంతుల్లో సెంచరీ): ఉర్విల్ పటేల్ తర్వాత, డిసెంబర్ 5, 2024న మేఘాలయతో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 28 బంతుల్లోనే సెంచరీ చేశాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 29 బంతుల్లోనే 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అభిషేక్ శర్మ స్ట్రైక్ రేట్ 365.51గా ఉంది. అభిషేక్ శర్మ వయసు 24 సంవత్సరాలు. ఈ బ్యాటర్ సెప్టెంబర్ 4, 2000న జన్మించాడు. అభిషేక్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 2 సెంచరీలు చేశాడు. అభిషేక్ శర్మ మే 12, 2018న ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరపున ఆడుతూ ఐపీఎల్‌లోకి అడుగుపెట్టాడు. అభిషేక్ శర్మ దేశీయ క్రికెట్‌లో పంజాబ్ తరపున ఆడుతున్నాడు.4. మహ్మద్ ఫహాద్ (29 బంతుల్లో సెంచరీ): జులై 12, 2025న బల్గేరియాతో జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్‌లో బల్గేరియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో టర్కీకి చెందిన తుఫాన్ బ్యాట్స్‌మన్ ముహమ్మద్ ఫహాద్ 29 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. బల్గేరియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో ముహమ్మద్ ఫహాద్ 34 బంతుల్లోనే 120 పరుగులు చేశాడు. ముహమ్మద్ ఫహాద్ ఇన్నింగ్స్‌లో 12 సిక్సర్లు, 10 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో ముహమ్మద్ ఫహాద్ స్ట్రైక్ రేట్ 352.94. టర్కీకి చెందిన ఈ 38 ఏళ్ల తుఫాన్ బ్యాటర్ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 237.07 స్ట్రైక్ రేట్, 52.75 సగటుతో 211 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి5. క్రిస్ గేల్ (30 బంతుల్లో సెంచరీ): 2013 ఏప్రిల్ 23న ఐపీఎల్‌లో పూణే వారియర్స్ ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ దిగ్గజ బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్ 30 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఆ తర్వాత గేల్ 66 బంతుల్లో 175 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ బ్యాట్స్‌మన్ కూడా గేల్ ఐపీఎల్‌లో సాధించిన 175 పరుగుల రికార్డును బద్దలు కొట్టలేకపోయాడు. ఈ ఇన్నింగ్స్‌లో, గేల్ 265.15 స్ట్రైక్ రేట్‌తో 13 ఫోర్లు, 17 సిక్సర్లు బాదాడు.

# గంభీర్ మెసేజ్ అదిరిపోయే సిక్స్ కొట్టిన శివం దూబే



ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టీ20 మ్యాచ్ లో భారత్167 పరుగులు చేసింది. టాస్ ఓడి.. తొలుత బ్యాటింగ్ కు దిగిన భారత్ ఎనిమిది వికెట్లు కోల్పోయి.. 167 పరుగులు చేసింది. భారత్ ఓపెనర్ గిల్ (46) తృటిలో హాఫ్ సెంచరీ ని మిస్ చేసుకున్నాడు. అంతేకాక కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్(20) స్వల్ప స్కోర్ కే వెనుదిరిగి నిరాశపరిచాడు. ఇది ఇలా ఉంటే.. ఈ మ్యాచ్ లో టీమిండియా యంగ్ ప్లేయర్ శివం దూబే కళ్లు చెదిరే సిక్స్ కొట్టాడు. అతడు కొట్టిన సిక్సర్ కు బంతి స్టేడియంపై పడింది. దీనికి సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ అద్భుతమైన బౌండరీ కొట్టే ముందు ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్.. శివం దూబెకు ఓ సందేశం పంపినట్లు తెలుస్తుంది. బెంచ్ మీద ఉన్న సహచరుడు రింకూ సింగ్ ద్వారా గౌతమ్ గంభీర్ మెసేజ్ పంపారు. డ్రింక్ తీసుకుని దూబే వద్దకు వచ్చిన రింకూ సింగ్.. అతనికి ఏదో చెప్పాడు. అనంతరం అక్కడి నుంచి రింకూ సింగ్ వెళ్లిపోయాడు. తర్వాత కాసేపటికే శివం దూబే అద్భుతమైన సిక్సర్ కొట్టాడు.ఆస్ట్రేలియన్ స్పిన్నర్ ఆడమ్ జంపా బౌలింగ్‌లో దూబే ఈ అద్భుతమైన సిక్స్ ను కొట్టాడు. ఆ సమయంలో జంపా బంతిని ఆఫ్ స్టంప్ వెలుపల టాస్-అప్ డెలివరీ ఇచ్చాడు. శివం దూబే తన పూర్తి బలాన్ని ప్రదర్శించి.. ఆ బంతిని కొట్టడంతో ఓవల్ వెలుపలికి వెళ్లింది. అయితే మంచి ఫామ్ లో కనిపించిన శివం దూబే 12వ ఓవర్లో నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. దూబే 18 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్ తో 22 పరుగులు చేశాడు. మొత్తంగా శివం దూబే కొట్టిన బౌండరీ వీడియో సోషల్ మీడియాలో వైరల్

# జీతం ట్రిలియన్ డాలర్లు ఆనందం పట్టలేక రోబోతో కలిసి డ్యాన్స్ చేసిన మస్క్



ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ సంచలనం సృష్టించారు. కార్పొరేట్ చరిత్రలోనే అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా ఆయన రికార్డు క్రియేట్ చేశారు. జీతం కిందమస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో జరిగిన టెస్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మస్క్ ఆనందానికి అవధులు లేవు. ఈ గుడ్‌న్యూస్‌ను తన సంస్థకు చెందిన హ్యూమనాయిడ్ రోబోస్‌తో సెలబ్రేట్ చేసుకున్నారు. రోబోలతో కలిసి ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ మస్క్ సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదించారు. వార్షిక కంపెనీ మీటింగ్‌లో మస్క్ జీతంపై నిర్ణయం తీసుకున్నారు. దీంతో పే ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది. కంపెనీకి చెందిన షేర్‌హోల్డర్లలో 75 శాతం ఓట్లు ఆయనకు అనుకూలంగా వచ్చాయి. ఇప్పటికే ప్రపంచ కుబేరుడైన మస్క్.. ఇప్పుడు తన సంపదను మరింత పెంచుకోనున్నారు. అయితే రాబోయే పదేళ్లలో ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా మార్కెట్ వాల్యూ ఆయన మరింత పెంచాల్సి ఉంటుంది. ఒవకేళ షేర్‌హోల్డర్లు అనుకున్నట్లు మస్క్ తన లక్ష్యాలను సాధిస్తే, అప్పుడు ఆయనకు లక్షల సంఖ్యలో షేర్లు కలిసిరానున్నాయి.మస్క్‌కు ట్రిలియన్ డాలర్ల పే ప్యాకేజీ అందాలంటే ఆయన ముందు కొన్ని టార్గెట్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం టెస్లా మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ల డాలర్లుగా ఉన్నది. అయితే ఆ మార్కెట్ విలువను ఆయన 8.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాల్సి ఉంటుంది. స్వీయ డ్రైవింగ్ చేస్తున్న లక్షల సంఖ్యలో రోబోట్యాక్సీ వాహనాలను ఆయన కమర్షియల్ ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ఒకవేళ అన్నీ అనుకుట్లే సాగితే, ప్రపంచ కుబేరుడు మస్క్ ప్రపంచంలోనే తొట్టతొలి ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఎస్‌జీబీ రిటర్న్స్ అదుర్స్ 2017-18 సిరీస్ మెచ్యూరిటీ తేదీని ప్రకటించిన ఆర్బీఐ



సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)లో పెట్టుబడులు పెట్టిన మదుపరుల పంట పండింది. 2017-18 ఎస్‌జీబీ సిరీస్ మెచ్యూరిటీ తేదీలను ఆర్బీఐ ప్రకటించింది. దీంతో ఇన్వెస్టర్లకు 317 శాతం రాబడులు వస్తున్నాయి. కాగా, గత కొన్నేండ్లుగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గత నెలలో ఆల్‌టైమ్ హై రికార్డులూ నమోదైన సంగతీ విదితమే. ఇదిలావుంటే 2017-18 ఎస్‌జీబీ సిరీస్-6 తుది విమోచన విలువను ఆర్బీఐ విడుదల చేసింది. గురువారమే (నవంబర్ 6) దీని మెచ్యూరిటీ తేదీ. ఈ సిరీస్ తొలి ఇష్యూ 2017 నవంబర్ 6న జరిగినది తెలిసిందే.ఇదీ సంగతి.సావరిన్ గోల్డ్ బాండ్లకు ఫిక్స్‌డ్ వడ్డీరేటు ఉంటుంది. ఏడాదికి ఇది 2.50 శాతం. ఏటా రెండుసార్లు వడ్డీని మదుపరుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. తుది వడ్డీ చెల్లింపులు మాత్రం మెచ్యూరిటీ సమయంలో అసలు మొత్తాలతోనే జరుగుతాయి. కాగా, వ్యక్తిగత మదుపరులు ఈ ఎస్‌జీబీల రిడెంప్షన్‌పై ప్రత్యేకంగా మూలధన లాభాల పన్ను మినహాయింపును పొందగలరు. అయితే కంపెనీలు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్) లేదా ఇతరులకు వర్తించదు.317% రాబడులు ఇలా..సావరిన్ గోల్డ్ బాండ్లను కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్బీఐ జారీ చేస్తుంది. ఎస్‌జీబీ స్కీంలో గోల్డ్ బాండ్లు జారీ అయిన తేదీ దగ్గర్నుంచి 8 ఏండ్లు దాటిన తర్వాత మెచ్యూరిటీ ఉంటుంది. నిజానికి ఐదేండ్ల లాకిన్ పీరియడ్ తర్వాత ఎప్పుడైన ఉపసంహరించుకోవచ్చు. ఇక 2017-18లో వచ్చిన ఈ 6 సిరీస్‌కు సంబంధించి ఫైనల్ రిడెంప్షన్ వాల్యూను ఆర్బీఐ ఒక్కో యూనిట్‌కు రూ.12,066గా నిర్ణయించింది. బాండ్లు జారీ అయినప్పుడు ప్రామాణిక రేటు ప్రకారం గ్రాము విలువ రూ.2,945గానే ఉన్నది. ఆన్‌లైన్‌లో కొన్నవారికి రూ.50 రాయితీ వచ్చింది. దీంతో వారికి రూ.2,895కే లభించింది. ఈ లెక్కన ఇప్పుడు ఈ పెట్టుబడులపై వీరికి దాదాపు 317 శాతం రాబడులు వస్తున్నాయి. ఉదాహరణకు ఆర్బీఐ నిర్ణయించిన రిడెంప్షన్ వాల్యూ రూ.12,066 నుంచి ఈ రూ.2,895ని తీసేస్తే వచ్చే మొత్తం రూ.9,171 (వడ్డీ అదనం). దీన్ని (రూ.9,171) రూ.2,895తో భాగించి ఆ వచ్చే మొత్తాన్ని (రూ.3.1678) 100తో గుణిస్తే 316.78 శాతంగా తేలుతుంది. దీంతో పెట్టిన పెట్టుబడులపై 300 శాతానికిపైగా రాబడులను ఎస్‌జీబీ సిరీస్-6 ఇన్వెస్టర్లు పొందుతున్నారన్నమాట.

# మొబైల్ యూజర్లకు బిగ్ షాక్




సంవత్సరం చివరిలో లేదా కొత్త సంవత్సరం ప్రారంభంలో మీ ఖర్చులు మళ్లీ పెరగవచ్చు. మొబైల్ రీఛార్జ్‌లు మరింత ఖరీదైనవి కావచ్చు. నివేదికల ప్రకారం.. టెలికాం పరిశ్రమ మరోసారి టారిఫ్‌లను పెంచాలని యోచిస్తోంది. ఏ టెలికాం కంపెనీలు రీఛార్జ్‌ల ధరలను పెంచుతాయి? 2024 తర్వాత మొబైల్ టారిఫ్‌లు మరోసారి పెరగనున్నాయి. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్-ఐడియా (%ఎఱ) -% దేశంలోని ఈ మూడు ప్రసిద్ధ, ఎక్కువగా ఉపయోగించే టెలికాం కంపెనీలు తమ మొబైల్ రీఛార్జ్ ధరలను పెంచబోతున్నాయి. ఈ టెలికాం కంపెనీలు రాబోయే ఒకటి లేదా రెండు నెలల్లో రీఛార్జ్ ధరలను పెంచుతాయి . టారిఫ్ దాదాపు 10 శాతం పెరగవచ్చు.దీనిపై అధికారిక ప్రకటన చేయనప్పటికీ రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ ఇప్పటికే వారి అనేక రీఛార్జ్ ప్లాన్‌లలో మార్పులు చేశాయి. కొన్ని ప్లాన్‌ల ధర పెంచబడింది. కొన్ని ప్లాన్‌ల చెల్లుబాటు కాలం తగ్గించారు. ఉదాహరణకు.. జియో 1%+దీ% రోజువారీ బేస్ ప్లాన్ ధర గతంలో రూ.249గా ఉండేది. ఇప్పుడు దానిని రోజుకు 1.5%+దీ%కి మార్చి రూ.299 ఛార్జ్ చేస్తున్నారు. ఎయిర్‌టెల్ బేస్ ప్లాన్ కూడా అదే విధంగా మారింది.5%+% నెట్‌వర్క్ నిర్మాణం, నిర్వహణ ఖర్చును సుంకాల పెంపునకు కారణంగా టెలికాం కంపెనీలు పేర్కొన్నట్లు తెలిసింది. ఫైబర్ విస్తరణ, స్పెక్ట్రం కోసం కూడా ఖర్చులు ఉన్నాయి. అందుకే సుంకం పెరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్య ఈ టారిఫ్ పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. జెపి మోర్గాన్ నివేదిక ప్రకారం.. జియో తన రీఛార్జ్ ప్లాన్‌ల ధరను 15 శాతం వరకు పెంచవచ్చు. ఎయిర్‌టెల్, %ఎఱ% కూడా దీనిని అనుసరిస్తాయని భావిస్తున్నారు.

# చేతికి ఏకంగా రూ.10 లక్షలు




మంచి ఆదాయం సంపాదించడం మాత్రమే సరిపోదు. దీనిని సరిగ్గా పొదుపు చేయాలి. తెలివిగా పెట్టుబడి పెట్టడం కూడా అవసరం. కానీ పెట్టుబడి విషయానికి వస్తే చాలా మంది పొదుపు చేయలేమని అంటారు. అయితే నెలకు కేవలం రూ.100 పెట్టుబడి పెట్టడం పెద్ద విషయం కాదు.మ్యూచువల్ ఫండ్ లో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలిక పెట్టుబడికి గొప్ప ఎంపిక. మీరు నెలకు రూ.100 ఆదా చేసి, ప్రతి నెలా మ్యూచువల్ ఫండ్ క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, మీరు 25 సంవత్సరాలు మీ పెట్టుబడిని కొనసాగిస్తే, మీరు మొత్తం రూ.30,000 పెట్టుబడి పెడతారు. 25 సంవత్సరాల తర్వాత, మీకు మొత్తం రూ.1.89 లక్షలు లభిస్తాయి. ఈ సందర్భంలో మీకు మొత్తం రూ.1.59 లక్షల రాబడి లభిస్తుంది.రూ.10 లక్షల నిధిని ఎలా సృష్టించాలి?మీరు నెలకు రూ.100 చొప్పున %ూఖా% ద్వారా రూ.10 లక్షల వరకు నిధిని నిర్మించాలనుకుంటే, మీరు వరుసగా 47 సంవత్సరాలు పెట్టుబడి పెట్టాలి. మీరు కోరుకుంటే, మీరు టాప్-అప్ %ూఖా% ద్వారా కూడా పెట్టుబడి పెట్టవచ్చు, ఇక్కడ మీరు ప్రతి సంవత్సరం మీ పెట్టుబడి మొత్తాన్ని 10 శాతం పెంచాలి. అలాగే 12 శాతం రాబడిని పొందాల్సిన అవసరం లేదు. దీర్ఘకాలంలో ఇది 20 శాతం వరకు రాబడిని కూడా ఇవ్వగలదు.

# వింటేజ్ స్టైల్లో ప్రభాస్ ?



పాన్ ఇండియా హీరో ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా కోసం రెబల్ స్టార్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు మారుతి రూపొందిస్తున్న ఈ హార్రర్ ఎంటర్టైనర్‌లో ప్రభాస్ వింటేజ్ స్టైల్లో కనిపించనున్నాడని ఇప్పటికే ఊహాగానాలు ఉన్నాయి. ఈ సినిమాను వచ్చే సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయాలని బృందం భావిస్తోంది. అయితే కొంతకాలంగా చిత్రానికి సంబంధించిన అప్డేట్స్ రాకపోవడంతో సినిమా మళ్లీ వాయిదా పడుతుందా అనే వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ మేకర్స్ వాటిని ఖండిస్తూ స్పష్టత ఇచ్చారు. సినిమా ఫస్ట్ కాపీ డిసెంబర్ 25 నాటికి రెడీ అవుతుందని, అలాగే అమెరికాలో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నట్లు తెలిపారు. ఇప్పుడు అయితే వరుసగా అదిరిపోయే అప్డేట్స్ ఇవ్వడానికి టీమ్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.
మొదటగా,రాజాసాబ్ ఫస్ట్ సింగిల్ విడుదల కానుంది. తమన్ ఇప్పటికే ఒక మాస్ అండ్ మెలోడియస్ ట్రాక్‌ను కంపోజ్ చేసినట్టు తెలుస్తోంది. ఈ పాటను ఈ నెల మూడో వారంలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఆ తరువాత ప్రతి పది రోజులకు ఒక్కో సాంగ్ విడుదల చేస్తూ ప్రమోషన్స్ ను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. అలాగే,న్యూ ఇయర్ స్పెషల్ గిఫ్ట్గా సినిమా ట్రైలర్ విడుదల చేయాలనే ఆలోచనలో మారుతి ఉన్నాడట. ఇందుకోసం ప్రత్యేకంగా ఇంపాక్ట్ కలిగించే పవర్‌ఫుల్ ట్రైలర్ కట్ సిద్ధం చేస్తున్నారు. ఈ ట్రైలర్‌తోనే సినిమా పై అంచనాలను మరింత ఉద్ధృతం చేయాలని టీమ్ భావిస్తోంది.క్రిస్మస్ సందర్భంగా అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్, ఆపై జనవరి మొదటి వారంలో తెలుగురాష్ట్రాలలో భారీ స్థాయి ప్రీ రిలీజ్ కార్యక్రమం ప్లాన్ చేస్తుండగా, సినిమా మాత్రం చెప్పినట్టే జనవరి 9న వరల్డ్ వైడ్గా థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధంగా ఉంది.

# ఏకే 64లో లారెన్స్, విజయ్ సేతుపతి?



తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ నటిస్తున్న తాజా యాక్షన్ చిత్రం 'ఏకే 64' గురించి మరో కీలక అప్డేట్ బయటకు వచ్చింది. ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్నఈ పాన్ ఇండియా భారీ ప్రాజెక్ట్ కోసం గణనీయమైన బడ్జెట్‌ను కేటాయించినట్టు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో అజిత్‌తో పాటు మరో ఇద్దరు స్టార్ హీరోలు కూడా కీలక పాత్రల్లో నటించబోతున్నారు.వారు విజయ్ సేతుపతి,రాఘవ లారెన్స్. అయితే వీరిద్దరూ ప్రతినాయకులుగా నటిస్తున్నారా? లేక అజిత్‌కు అండగా నిలిచే శక్తివంతమైన పాత్రల్లో వస్తారా?అన్నది చిత్రయూనిట్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇండస్ట్రీ వర్గాల మాటల ప్రకారం, వీరి రోల్స్ మల్టీ–డైమెన్షనల్‌గా ఉండనున్నాయని,కేవలం ప్రతినాయక పాత్రలుగా మాత్రమే కాకుండా కథలో ప్రధాన మలుపులకు కారణమవుతారని సమాచారం. ఇటీవల 'వాలిమై', 'వీరమా', 'తునివు', 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వంటి సినిమాలతో వరుస హిట్లు అందుకున్న అజిత్ ఈసారి మరింత స్టైలిష్, మాస్, అలాగే ఎమోషన్ కలగలిపిన పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను ఎంచుకున్నారని తెలుస్తోంది. జనవరిలో ఈ సినిమా సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని అజిత్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ సినిమాకి దేశంలోనే అగ్రశ్రేణి టెక్నీషియన్లు, యాక్షన్ మాస్టర్లు, డీఓపీ లు కలిసి పనిచేస్తున్నట్టు సమాచారం.

## ఎస్ఎస్ఎంబీ29లో పృథ్వీరాజ్ భయపెడుతున్న 'కుంభ' ఫస్ట్ లుక్!



ఈ నెల 15న జరగనున్న 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్.. ముందే ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంబినేషన్ ఎస్.ఎస్. రాజమౌళి–సూపర్ స్టార్ మహేశ్ బాబు. వీరిద్దరి కలయికలో రాబోతున్న భారీ చిత్రం 'ఎస్ఎస్ఎంబీ29' (వర్కింగ్ టైటిల్) నుంచి ఓ క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది.ఈ చిత్రంలో పృథ్వీరాజ్ 'కుంభ' అనే పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన లుక్ అత్యంత క్రూరంగా, భయంకరంగా ఉంది. దీన్ని బట్టి చూస్తే, ఈ చిత్రంలో మహేశ్ బాబుకు దీటైన ప్రతినాయకుడిగా పృథ్వీరాజ్ నటించనున్నట్లు స్పష్టమవుతోంది. ఆయన పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఫస్ట్ లుక్‌తోనే రాజమౌళి చెప్పకనే చెప్పారు.ఈ నెల 15న ఈ సినిమాకు సంబంధించి 'గ్లోబ్ ట్రాటర్' పేరుతో ఓ భారీ ఈవెంట్‌ను నిర్వహించడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ ఈవెంట్‌లో సినిమా టైటిల్ లేదా ఇతర వివరాలు వెల్లడిస్తారని అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఆ ఈవెంట్‌కు ముందే ఇలా సడన్‌గా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి రాజమౌళి అందరికీ పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ ఒక్క లుక్‌తో సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపయ్యాయి.

## టాక్సిక్ పై అంచనాలను పెంచేసిన రుక్మిణి

కన్నడ రాక్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీ భారీ స్థాయిలో రూపొందుతున్న విషయం తెలిసిందే. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 19న రిలీజ్ కానుందని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ రీసెంట్ గా ఈ సినిమా వాయిదా పడుతుందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించాయి. వాయిదా వార్తలపై క్లారిటీ ఇచ్చిన టాక్సిక్ టీమ్ అయితే ఈ వార్తలను ఖండిస్తూ తమ సినిమా కచ్చితంగా మార్చి 19నే రిలీజ్ కానుందని మేకర్స్ చెప్పడంతో టాక్సిక్ రిలీజ్ విషయంలో అందరికీ క్లారిటీ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. టాక్సిక్ కోసం రుక్మిణి ఇప్పటికే పలు షెడ్యూల్స్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు. మునుపెన్నడూ ఇండియన్ సినిమాలో చూడని రీతిలో.. టాక్సిక్ లో రుక్మిణి వసంత్ నటిస్తున్న విషయాన్ని చిత్ర యూనిట్ ఇంకా అధికారికంగా వెల్లడించనప్పటికీ రీసెంట్ గా ఈ విషయమై రుక్మిణి ఓ హింట్ ఇచ్చారు. తాజాగా ఇన్‌స్టాలో ఫ్యాన్స్ తో ఇంటరాక్ట్ అయిన రుక్మిణి టాక్సిక్ మూవీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను షేర్ చేసుకోవడంతో పాటూ ఆ సినిమాను తెగ పొగిడేశారు. ఇప్పటివరకు కన్నడ, ఇండియన్ సినిమాలో చూడని విధంగా టాక్సిక్ రూపొందుతుందని, గీతూ ఈ మూవీని చాలా పకడ్బందీగా తెరకెక్కిస్తున్నారని చెప్పుకొచ్చారు. సినిమాలో నటించే ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు సహజంగానే సగటు చిత్రంపై అంచనాలు పెరుగుతాయి. అందులోనూ రుక్మిణి లాంటి టాలెంటెడ్ నటి ఈ విషయాన్ని చెప్పడంతో టాక్సిక్ లో ఆడియన్స్ ను అంతగా ఎట్రాక్ట్ చేసే విషయమేంటో చూడ్డానికి ఆడియన్స్ చాలా ఎగ్జైటింగ్ గా ఉన్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో నయనతార, హుమా ఖురేసి, తారా సుతారియా కీలకపాత్రల్లో నటిస్తుండగా, కెవిఎన్ ప్రొడక్షన్స్ టాక్సిక్ ను భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది.




## 'పెద్ది' నుంచి 'చికిరి' సాంగ్ వచ్చేసింది.. హుక్ స్టెప్పులతో ఫ్యాన్స్‌కు రామ్ చరణ్ అదిరిపోయే ట్రీట్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ అందింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'చికిరి చికిరి' పాట పూర్తి వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. కేవలం లిరికల్ వీడియో కాకుండా నేరుగా పూర్తి వీడియో సాంగ్‌ను విడుదల చేయడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ పాటలో రామ్ చరణ్ వేసిన హుక్ స్టెప్స్ సింప్లీ సూపర్బ్ అనే చెప్పాలి.ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో రామ్ చరణ్ 'పెద్ది' అనే పాత్రలో కనిపించనుండగా, ఆయన సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా విడుదలైన పాటలో, తన ప్రేయసి 'చికిరి'ని ఊహించుకుంటూ 'పెద్ది' కొండ అంచున నిలబడి నృత్యం చేసే సన్నివేశాలను అద్భుతంగా చిత్రీకరించారు. "ఆ చంద్రుల్లో ముక్క జారిందే దీనక్క... నా ఒళ్లంతా ఆడిందే తైతక్కా" అంటూ సాగే సాహిత్యం మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. సాధారణ ఫ్యాంటు, షర్టు ధరించి మెడలో కర్చీఫ్ కట్టుకుని చరణ్ వేసిన సిగ్నేచర్ స్టెప్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం పాటకు ప్రాణం పోసింది. మోహిత్ చౌహాన్ గాత్రం ఆకట్టుకుంది. "కాటుక అక్కర్లేని కళ్లు... అలంకరణ అక్కర్లేని అరుదైన నా చికిరి" వంటి పంక్తులు సాహిత్యం విలువలను చాటిచెబుతున్నాయి.'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు.

## మగ బిడ్డకు జన్మనిచ్చిన కత్రినా- విక్కీ



బాలీవుడ్ జంటలు రీసెంట్ గా తల్లిదండ్రులుగా మారుతున్నారు. ఇటీవల పరిణీతి చోప్రా మగబిడ్డకు జన్మనివ్వగా ఇప్పుడు మరో స్టార్ హీరోయిన్ గుడ్ న్యూస్ చెప్పారు. బాలీవుడ్ సెలబ్రిటీ విక్కీ కౌశల్, కత్రినా కైఫ్ ఈ ఉదయం మగబిడ్డకు జన్మనిచ్చారు. సోషల్ మీడియాలో ఈ వార్తను అధికారికంగా ప్రకటించారు. బాబు పుట్టిన విషయాన్ని వెల్లడిస్తూ, తమ జీవితాల్లోకి కొత్త వెలుగు వచ్చిందని, మా జీవితాల్లోకి వచ్చిన ఈ చిన్న మిరాకల్ కు మీ ఆశీస్సులు కావాలని పోస్ట్ చేస్తూ తమ సంతోషాన్ని వెల్లడించారు. సెప్టెంబర్ లో ప్రెగ్నెన్సీ అనౌన్స్‌మెంట్ ఈ వార్త తెలుసుకున్న అభిమానులు, సెలబ్రిటీలు విక్కీ, కత్రినాకు విషెస్ విషెస్ చెప్తూ పోస్టులు చేస్తుండగా, ఈ ఇయర్ సెప్టెంబర్ లో కత్రినా, విక్కీ తమ మొదటిబిడ్డను ఆశిస్తున్నట్టు ప్రకటించారు. కత్రినా ప్రెగ్నెంట్ అనే వార్త ఎంతోమంది అభిమానులకు సంతోషాన్నివ్వగా, కత్రినా బేబీ బంప్ ఫోటోలను కూడా పోస్ట్ చేసి తన సంతోషాన్ని పంచుకున్నారు.


Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com